జి.వి.రెడ్డి అండ్ కం
గోపాలపురం
బొల్లి వగైరా దద్రుచర్మవ్యాధులకు ★ ప్రత్యేక చికిత్స ★
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు
లభించును
కేటలాగు-సలహాలకు నేడే వ్రాయండి

ఆంధ్రపత్రిక

చిరంజీవి : గాంధీనగరం, విజయవాడ-3. Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 213

విజయవాడ, ఆదివారం 7-11-1965 THE ANDHRA PATRIKA MORNING * * 10 పుటలు : 13 పైసలు

బావిలాల & కంపెనీ
రిటన్ బజారు, మద్రాసు

# ఆక్రమిత కాశ్మీర్‌ను పాకిస్తాన్ ఖాళీ చేయడం ఒక్కటే రాజకీయ సమస్య

## స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ: అసంబద్ధమైన అంశాలు చర్చించకుండా తీర్మానం ఆమోదంపట్ల సంతృప్తి

ఐక్యరాజ్య సమితి, నవంబరు 5 :

పాకిస్తాన్ తానుఅక్రమంగాఆక్రమించుకున్న భారత్‌కు చెందిన కాశ్మీర్‌లోని అయిదింట రెండు వంతులు భూభాగాన్ని ఖాళీ చేయడిమన్నది మాత్రమే కాశ్మీర్ పైరాజకీయసమస్య అని భద్రతా మండలికి భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు స్పష్టం చేశారని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

మండలి సమావేశం పూర్తయి స్వదేశానికి బయలుదేరడానికి ముందు నేటి మధ్యాహ్నం పత్రికా విలేఖరులు గోష్ఠిలో శ్రీ స్వరణ్‌సింగ్ కొన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

అయిదు రాజ్యాల తీర్మానాన్ని మండలి ఆమోదించిన అనంతరం శ్రీ స్వరణ్‌సింగ్ ఒక ప్రకటన చేస్తూ, యుద్ధవిరమణ సుస్థిరమై సాయుధ దళాల ఉపసంహరణ జరిగి ఉభయ దేశాల మధ్య చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడితే కాశ్మీర్‌లో అయిదింట రెండు వంతులు పాకిస్తాన్ ఆక్రమించుకున్న సమస్యపై దానితో చర్చించడానికి భారత్ సిద్ధపడుతుందని తెలియజేశారు.

పాకిస్తాన్ వాంఛించినట్టు అప్రస్తుతమైన విషయాలపై భద్రతామండలి చర్చించకుండా, యుద్ధవిరమణ స్థిరీకరణ సేనల ఉపసంహరణ జరగాలన్న అభిప్రాయానికి కట్టుబడి ఉన్నందుకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

యుద్ధ విరమణ స్థిరీకరణలోను, సేనల ఉపసంహరణలోను ఐక్యరాజ్య సమితితోనూ సహకరించడానికి భారత ప్రభుత్వం ఆయన హామీ ఇచ్చారు. సంఘర్షణకు మూల కారణమైన పాక్ సాయుధ దుండగుల ఉపసంహరణ కూడా దీనిలో చేర్చితే, సేనల ఉపసంహరణ పథకాలు ఆచరణసాధ్యం కావని, భారత్‌కు ఆమోదయోగ్యం కావని స్పష్టం చేశారు.

వేలాది దుండగులను యుద్ధవిరమణ రేఖ దాటి పంపడం ద్వారా కాశ్మీర్‌పై పాకిస్తాన్ రెండుసార్లు దాడిజరిపిన విషయాన్ని గురించి ఆయన పేర్కొంటూ పాకిస్తాన్ జరిపిన ఈ దురాక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించేందుకై మండలి ఆ ఛన్నుడు సెప్టెంబర్‌లో మండలి సమావేశాలు ఏర్పాటు చేసిన విషయాన్ని గురించి, యుద్ధవిరమణకు చేసిన కృషిని గురించి ప్రస్తావించారు. పోరును విరమింపజేయాలనే ఉద్దేశంతో ఈ మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయబడిన దని ఇది ప్రశంసనీయమైన లక్ష్యమని దానిని మనం విశ్వసిస్తున్నామని ఆయన అన్నారు.

అయితే ప్రస్తుతం జరుగుతున్న మండలి

(మిగతా 4 వ పేజీలో)

## భారత్‌కు భుట్టో క్షమాపణ

ఐక్యరాజ్యసమితి, నవంబరు 6—గడచిన నెలలో తాను భద్రతా మండలిలో ప్రసంగించిన సమయంలో "భారతీయ దురాక్రమణలు" అని భారత ప్రతినిధి వర్గాన్ని వుద్దేశించి అన్నమాటలకు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జి. ఎ. భుట్టో నిన్న మొక్కుబడిగా హృదయపూర్వకంగా కాకుండా క్షమాపణ తెలుపుకున్నాడని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

శ్రీ భుట్టో నిన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ భారత ప్రతినిధి వర్గం తన మాటలను "బాధ" పడినట్టు తనకు తెలియవచ్చిందని, ఇందుకు "విచారిస్తున్నానని" అన్నారు.

అయితే అప్పటి పరిస్థితిలో తన వాగ్ధాటిని తాను బాధ్యుడనుకానని ఆయన అంటూ, మండలి సమావేశానికి వ్యతిరేకించడం ద్వారా మండలి తాను సూచించిన అంశాలపై చర్చించేటట్టు చేయాలని యత్నించడం ద్వారాను, మండలి సమావేశాలలో వాదోపవాదాలు జరపడం ద్వారాను భారత ప్రతినిధివర్గం చేసిన "కవ్వింపు చర్యల" కారణంగా తన వ్యాఖ్యానాలు సమంజసమైనవేనని ఆయన అన్నారు.

## ఆహార విధానానికి ప్రతిపక్షాల మద్దతు

### రేషనింగ్, లెవీలకు స్వతంత్రపార్టీ వ్యతిరేకత

న్యూఢిల్లీ, నవంబరు 6 :

పెద్ద పట్టణాలలో రేషనింగ్ ద్వారా ఆహార ధాన్యాల పంపిణీ, దేశంలో ఆహారధాన్యాల సేకరణ కార్యక్రమాలను, నేడిక్కడి జరిగిన అత్యవసర ఆహారప్రణాళికపై జరిగిన చర్చలో పార్లమెంటులోని ఎలుపురు ప్రతిపక్ష నాయకులు సమర్థించినట్లు తెలుస్తున్నది.

అత్యవసర ఆహార ప్రణాళికను నేడు జరిగిన అఖిల పక్ష సమావేశములో చర్చించారు. పెద్ద పట్టణాలలో రేషనింగ్ ద్వారా ఆహారధాన్యాల పంపిణీ, విస్తృతంగా ఆహారధాన్యాల సేకరణ ఈ ప్రణాళికలో ముఖ్యాంశాలు.

పార్లమెంటులో అన్ని పక్షాల నాయకుల సమావేశాన్ని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఏర్పాటుచేశారు.

ప్రస్తుతం ఉన్న, ముందు అభ్యసయ్యే ఆహారధాన్యాలను నిల్వచేయడం, సరిస్థితి అయినంగా చేయుటకు లాభాన్నదు ప్రయోగించే సంఘ విద్రోహులను నిరోధించడం, వినియోగదారులకు సరసమైన ధరలతోపాటు ఉత్పత్తిదారులకు ఫలితానికి తగిన ధర లభించేటట్లు చూడడానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఈ సందర్భంలో రేషనింగ్‌ద్వారా పంపిణీ అదుపుచేయడం, గుత్త సేకరణను విస్తృతం చేయడం తప్పనిసరి అని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

దిగుమతులు అనిశ్చితమని, కాపుడు రాష్ట్రాలు, ఆహారధాన్యాల పంపిణీకిగాను, ఆంతరంగికంగానే సేకరించుకోవడముపై ఆధారపడాలని అప్పుడే రాష్ట్రాలను కోరినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు.

గత ఎడాది కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ భాగాలలోంచి 30 లక్షల టన్నులకు పైగా బియ్యం సేకరించామని, ఇది గొప్ప విషయమని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ ఎన్. జి. రంగా రేషనింగ్, ప్రభుత్వము నిర్బంధ సేకరణను ప్రతిఘటించారు. నిర్బంధ సేకరణ వల్ల ఉత్పత్తి చేసేందుకు ప్రత్యవాయం ఏర్పడినగలదని ఆయన అన్నారు.

[illegible], నవంబరు 6: సైగాన్‌కు 56 మైళ్ల దూరంలో ఎర్రనది డెల్టా ప్రాంతం మధ్యలో గల చోదిత్రాన్ స్థావరంపై అమెరికా విమానాలు నిన్నతొలిసారిగా బాంబులు వేశాయి.



గోరా ఉద్యమ సందర్భంగా పూవులకు బదులుగా వచ్చిమిరప, బెండమొదలైన కూరగాయలను తలలో ధరించి సభకు హాజరైన బాలికలు ఎదమవైపు గోరు చిక్కుడు కాయల, దొండకాయల మాలతో ప్రసంగిస్తున్న శ్రీ గోపరాజు రామచంద్రరావు

## రష్యాతో కొత్త వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 6: సోవియట్ యూనియన్‌తో దశేళ్ల పాటు అమలులో ఉండే కొత్త వాణిజ్య ఒప్పందం పై భారత దేశం వచ్చేనెల ప్రారంభంలో సంతకంచేస్తుంది.

ఈ ఒప్పందంపై భారత వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా, సోవియట్ విదేశ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ పాటోలిచెవ్ సంతకాలు చేస్తారు. సోవియట్ మంత్రి వచ్చే నెల 5 వ తేదీన యిక్కడికి వస్తారు.

## కాంగ్రెస్ మహాసభలు

### జనవరిలో వారణాశిలో జరిగే అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 6: కాంగ్రెస్ మహాసభలు వచ్చే సంవత్సరం జనవరి రెండవ వారంలో [illegible] జరగవచ్చు.

[illegible] ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్న యిక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కోరారు. ఈ సూచనకు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది.

## భారత్‌కు అమెరికా ఆర్థిక సహాయం

### పునరుద్ధరణపై ఉన్నత స్థాయి చర్చలు: డీన్ రస్క్ వెల్లడి

వాషింగ్టన్, నవంబర్ 6:

భారత్, పాకిస్తాన్‌లకు ఆర్థిక సహాయాన్ని పునరుద్ధరించే విషయం,అత్యున్నత స్థాయిలో అమెరికా చర్చించగలదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

అమెరికా ఆర్థిక సహాయం ఎందుకు చేస్తున్నదో, ఆ లక్ష్యం నెరవేరటానికి సహాయం విని యోగపడుతుందో లేదో తెలుసుకొనటమే ముఖ్యమైన విషయమని ఆయన చెప్పారు.

కొత్త సహాయం విషయంలో, అమెరికా చేయే ముందు, ఉభయ దేశాలతోను, అమెరికా కాంగ్రెసుతోను క్షుణ్ణంగా ఈ విషయం చర్చించవలసి వున్నదని శ్రీ రస్క్ అన్నారు.

భారత పాకిస్తాన్ మధ్య చెలరేగిన పోరు వలన, ఆ తర్వాత జరిగిన పోరు విరమణవలన ఉపఖండంలోని పరిస్థితి ఉద్రిక్తంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

అపార సదర్థాల పరిధిని కొనసాగించాలని అమెరికా ప్రయత్నిస్తున్నదని, ఆర్థిక సహాయం విషయంలో ఉభయ దేశాలకు ఇది పరిధిలో ఇచ్చిన హామీలను అమెరికా నెరవేరుస్తు

### రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 6 : ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌లను కలుసుకున్నారు.

రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 6 వ తేదీ ఉదయం పూల మొక్కలు బదులుగా కూరగాయలు పెంచండి అనే నినాదం శ్రీ గోరా ప్రారంభించిన ఉద్యమానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సుబ్బారెడ్డి మెడలో గోరా చిక్కుడుకాయల దండ వేశారు. దొండకాయల తోరణాలతో వేదికలంకరించారు.

## ఆహారం కొరత నివారణకు మార్గాలు

### కూరగాయల ఉత్పత్తి ఉద్యమాన్ని ప్రారంభిస్తూ మంత్రి ఎ. సి. వివరణ

విజయవాడ నవంబరు 6: ఒక్క కూరగాయల పెంపకం వల్లనే ఆహార కొరత తీరుతుందని చెప్పము. అలాగే ఒక్క ధాన్యం మీదగాని గోధుమ మీద గాని ఆధారపడి ఆహార కొరత తీర్చుకోలేం. ధాన్యాలు అధికంగా ఉత్పత్తి చేయటంతోపాటు పప్పుల వాడుక లగ్గింది కూరలు, పండ్లు, పాలు, చేపలు, గ్రుడ్లు ఎక్కువగా వాడుట, దీనికితోడు వారానికి ఒక పూట ఉపవాసం చేయటం, యిప్పటి ఆహార కొరత తీర్చగలదని నా నమ్మకం. ఎంత అధికంగా ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసినా, వాడుక లగ్గిందనా బాధా పడుతుంటే అదుపులో పెట్టకపోతే ఆహార కొరత తీరదు. అని తూర్పు గోదావరి జిల్లా తంగిరాల రాఘవయ్యపాలెంలో 'కాయకూరల దినోత్సవ' సభలో ప్రసంగిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటించారు. ఈ సభకు స్వస్థలైన, స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ సర్వనాథ్ రామబ్రహ్మం అధ్యక్షత వహించారు.

శ్రీ గోపాల కృష్ణయ్య స్వాగతం పలుకగా "ఈ ఉద్యమానికి మన దేశంలో మన ముఖ్యమంత్రి శ్రీ కాయ సుబ్రహ్మణ్యంరెడ్డి గారు నడుం బిగించి ప్రారంభిస్తూం

(మిగిలా 4 వ పేజీలో)

నవంబర్ 20 విడుదల
శ్రీ సరస్వతీ మూవీస్ & శ్రీ వేంకటేశ్వర ఫిలిమ్స్ వారి
శ్రీ సింహాచల క్షేత్ర మహిమ
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: బి.వి.ప్రసాద్
సంగీతం: టి.వి.రాజు
డిస్ట్రిబ్యూటర్స్:
ఆంధ్ర: గౌతమీ పిక్చర్స్
నైజాం: శ్రీనివాసన్ ఆర్ట్ పిక్చర్స్
సీడెడ్: శ్రీ జయలక్ష్మి పిక్చర్స్
మైసూర్: శ్రీ జగద్గురు పిక్చర్స్
B.R.P.

కాల్గేట్ పర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ తో
మీ శిరోజముల
నిజసౌందర్యమును చూపించండి
లక్షలాది కుటుంబములలోని సభ్యులు స్నానము చేసే ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మాడుకు మరియు శిరోజములకు సక్రమంగా మర్దన చేయుచున్నారు. మన శిరోజాలు ఒత్తుగా, పొడుగుగా, నిగనిగలాడుతూ ఉండుటలో రహస్యం ఈ మర్దనేనని వారు కనుగొన్నారు. దీని ప్రత్యేకమైన పరిమళము మీకు మనోరంజకమగా వుంటుంది...కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్ శిరోజాలను పెంపొందించే విధము ఆహ్లాదకరంగా వుంటుంది!
దీని ఆహ్లాదకరమైన పరిమళము మీ కుటుంబములో అందరికి చక్కగా నచ్చుతుంది.
COLGATE HAIR OIL
ఎకానమీ సైజుకు కాని డబ్బు ఆదా చేసుకోండి
కాల్గేట్
పర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్
ఇప్పుడు
కాల్గేట్ పర్‌ఫ్యూమ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్
మీరు మనోరంజకమైన పరిమళములలో-రోజ్, లవెండర్, జాస్మిన్ ఎంపికచేసికోండి.
మీ శిరోజాలు సొగసుగాను పరిమళభరితంగాను ఉండును.
ECHO-G.G.TEL

# * అక్టోబరు సామ్యవాద మహావిప్లవం *

## 48-వ వార్షికోత్సవం

# అక్టోబర్ మహావిప్లవం: భారతదేశం

**1917** అక్టోబరు [illegible] పూర్వం [illegible] వాత్మ [illegible] గురించిన తెలియదని తరచు [illegible] టుంటారు. అది నిజం కాదనడంలో సందేహం యేమీలేదు. భారతదేశంలోని జాతీయ విముక్తి, ప్రజాస్వామ్య ధోరణులు అభ్యుదయకర భారతీయులో, ఇతర దేశాలలోని విముక్తి ఉద్యమాలపట్ల ఆసక్తిని 19 వ శతాబ్దం లోనే రేకెత్తించింది. అంతేగాక, పెట్టుబడిదారీ ఇంగ్లాండుయొక్క వలస పెత్తందారీ దోపిడీ, భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం ప్రారంభం కావడం కొందరు భారతీయ మేధావులు, ప్రజానాయకుల విమర్శకు గురయ్యాయి. వారు బూర్జువా వ్యవస్థను—"ఆధునిక నాగరికతను"—విమర్శించారు. 19 వ శతాబ్దంలో చివరిలో, 20 వ శతాబ్దం ఆరంభంలో బంకిమ్‌చంద్ర చటర్జీ, స్వామివివేకానంద, బాలగంగాధర్‌తిలక్, బిపిన్‌చంద్రపాల్, రవీంద్రనాథ్ టాగోర్, మహాత్మాగాంధి, ఇంకా ఇతరులు యిలాంటి విమర్శలను చేశారు. వలస ప్రజలవిముక్తిని కాటిన పాశ్చాత్య దేశాల సోషలిస్టు ఉద్యమం పట్ల సానుభూతిని వారు ప్రజల్లో కల్పించారు.

### సోషలిస్టు భావాలపట్ల సానుభూతి:

1870 లోనే బంకించంద్ర చటర్జీ సోషలిస్టు భావాలను ప్రస్తుతిస్తూ "సామ్య" అనే తన పత్రికలో వ్రాశారు. ఆయన "ఇంటర్నేషనల్"ను గురించి ప్రస్తావించి, ప్రపంచమంతటా సోషలిస్టు వ్యవస్థ స్థాపింపబడేరోజు వస్తుందని వ్రాశారు. 1890 ప్రత్యేక అభ్యుదయాన్ని కలిగించిన బొంబాయి వచ్చిన పేబియన్ సొసైటీ సభ్యుడొకడు సోషలిజంను గురించి ఉపన్యాసం యిచ్చాడు. అతని ఉపన్యాసాలు భారతీయుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించడమేగాక, బ్రిటిష్‌వారికి అగ్రహాన్ని కూడా కలుగజేశాయి. 18 వ శతాబ్దం 9 వ దశాబ్దంలో మహాకవి రవీంద్రనాథ్ టాగోర్ [illegible] భావాలను గురించి వ్రాశారు. [illegible] ప్రచారిస్తున్న "సోషలిజం" అన్న [illegible] అదే ఆనాడో, లేక సమీప భవిష్యత్తులోనే ప్రజల్లోకి వచ్చునని వ్రాశారు.

### రష్యాపట్ల భారతదేశం ఆసక్తి:

ఆరోజుల్లో, అనగా 19 వ శతాబ్దం చివరిలో ప్రపంచ విప్లవోద్యమ కేంద్రం రష్యాకు మారసాగింది. అక్కడి ప్రజలు జారిస్టు నిరంకుశపాలనకు వ్యతిరేకంగా తిరుగుబడసాగారు. లెనిన్ మహాశయుని నాయకత్వంలో శ్రామికవర్గ పార్టీ, సోషలిస్టు విప్లవం తన అంతిమఆశయంగా ప్రకటించిన ఒక పార్టీ అక్కడ రూపొందసాగింది. కాని రష్యాలో విప్లవపోరాటంపట్ల ఆసక్తి చాలా ముందే ప్రారంభమయింది. 1870—1880 లో భారతదేశాన్ని సందర్శించిన ప్రముఖ రష్యన్ విద్యాధ్యయనవేత్త ఐ. పి. మినయేవ్ రచనల్లో యీ విషయం వెల్లడింపబడింది. 1890 లోనే, ప్రఖ్యాతి గాంచిన రష్యన్ విప్లవకారుడు పయోటర్ క్రాపాట్కిన్‌కు ప్యారిస్‌లో కలుసుకొన్న స్వామి వివేకానంద భవిష్యత్ రష్యన్ విప్లవం గురించి జోస్యం చెప్పారు. శూద్రుల (శ్రమజీవుల) ఆధిపత్యం వచ్చే రోజు వస్తుంది", అని ఆయన వ్రాశారు. అంతేకాదు. "నన్ను శక్తిని ఆరంభించే తర్వాతి విప్లవం" మొట్టమొదటగా రష్యాలోనే వస్తుందని ఆయన అన్నట్టు శిష్యులు చెబుతున్నారు.

1905—1907 ప్రథమ రష్యన్ విప్లవాన్ని భారతదేశంలో ఉత్సాహంతో హర్షించారు. రష్యాలోని విప్లవపోరాటంగురించి పుత్రికాలు రహస్యంగా బెంగాల్, మద్రాసు, ఢిల్లీలలో పంచిపెట్టబడ్డాయి. విభిన్న సాంఘిక రాజకీయ భావాలుగల జాతీయ నాయకులు దాదాభాయ్ నౌరోజి, మదాన్ బి. రా. కామా మహాత్మాగాంధిలాంటివారు 1905 లో రష్యాలోని సంఘటనలగురించి తమ వైఖరిని వ్యక్తం చేశారు. వారేగాక, ఇతర జాతీయవాదులు కూడా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత దేశంలో కొనసాగుతున్న విముక్తి పోరాటానికి యీ సంఘటనలు ముఖ్యమైన ఆదర్శంగా నిలిచాయని మహాత్మాగాంధి, మదాన్ కామా తమ తమ రచనల్లో, ఆ ఆదర్శాన్ని అనుసరించవలసినదిగా భారతీయులకు పిలుపునిచ్చారు.

### మహాత్మాగాంధి వ్యాఖ్యానం:

ఆరోజుల్లో, దక్షిణ ఆఫ్రికాలో ఉంటున్న మహాత్మాగాంధి "ఇండియన్ ఒపీనియన్" అనే తన పత్రికలో యిలా వ్రాశారు. "ప్రస్తుతం రష్యాలో చెలరేగుతున్న ఉద్యమి మనకు మంచి గుణపాఠం.....రష్యన్ కార్మికులు, సమస్త ఇతర ఉద్యోగులు సర్వవ్యాపిత సమ్మెను ప్రకటించి పని పూర్తిగా ఆపివేశారు. విద్యుత్తులు చూపే ప్రజలలో పని చేయించడం అసాధ్యం. కాబట్టి జారుప్రభువు యేమీ చేయలేకపోయాడు.....నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఎవరు కూడా యీ పద్ధతిని అనుసరించవచ్చు."

1907 లో స్టుట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మికుల్ట్ మహాసభలో భారతదేశంలోని బ్రిటిష్‌పాలనను బట్టి యులు చేసిన, మదాన్ కామా, ఫ్రెంచీయులు తిరుగుబడి "రష్యాలోని మా బ్రదర్స్"లో ఆదర్శాన్ని అనుసరించే రోజు వస్తుందనీ, వారికి "మేము మా సోదర అభినందనలను" తెలియజేస్తున్నామని అన్నారు.

కాని, రష్యాలోని జాతీయవిముక్తి పోరాటంగురించి, ముఖ్యంగా ఆ పోరాటంయొక్క సాంఘికస్వభావాన్ని గురించి భారతీయనాయకులకు సమగ్రంగా తెలిసిఉండలేదన్న మాట వాస్తవం. సోషలిస్టు భావాల విషయం గూడా యింతే. వాటిపట్ల సానుభూతి ఉన్నప్పటికీ, వాటిని గురించి భారతదేశంలో చాలా కొద్దిమందికే తెలిసిఉండేది. అవి కొంచెం వరకు సమగ్రంగానే ఉండేవి. భారత జాతీయ నాయకులు బూర్జువా వ్యవస్థను గురించేసిన విమర్శలు అస్పష్టంగా, నీతులు బోధించే ధోరణిలో ఉంటుండేవి. అవి చెడును ఖండిస్తూ ఉండేవేగాని, చెడుకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించడానికి శాస్త్రీయమార్గాలను సూచించేవికావు. "అవి మానవతా దృక్పథంతో, శాస్త్రీయమైన వాటికంటే, పూర్వత్మకమైనవిగా ఉండుండేవని" జవహర్‌లాల్ నెహ్రూ వాటినిగురించి వ్రాశారు.

అయినప్పటికీ, వలసపీడనకు వ్యతిరేకంగా కొనసాగిన పోరాటంనుండి ఉద్భవించిన పెట్టుబడిదారీ వ్యతిరేకభావాలు, 20 వ శతాబ్దారంభంతో భారతదేశంలో విస్తరింపసాగాయి.

### విప్లవంపట్ల హర్షం:

ఇటువంటి పరిస్థితుల్లో, భారతదేశంలోని జాతీయవిముక్తి, ప్రజాస్వామ్య ఉద్యమం రష్యాలోని సోషలిస్టు విప్లవ వార్తను ఎందువల్ల హర్షించిందో అర్థం చేసుకోవచ్చు. 1917 లో జరిగిన భారతజాతీయ కాంగ్రెస్ [illegible] శ్రీ [illegible] సోషలిస్టు భావాలు: [illegible] భారతీయ నాయకులు [illegible] ఆసియాఖండంలో రష్యాను ఓడించి యేర్పడటంతో భారతదేశంలో పూర్వం ఉంటున్న పరిస్థితి మారిపోతోందని ఆవేదన అన్నారు. రష్యాలోని విప్లవం, యూరపులోనూ, అమెరికాలోనూ, అంతటా అది హర్షింపబడుతున్న ధోరణి భారత ప్రజలైన, భారతదేశంలో గ్రేట్ బ్రిటన్ పరిస్థితిపైన ప్రభావం కలుగజేసిందని ఆనాటి బ్రిటిషుప్రభుత్వంలోని భారత దేశానికి సంబంధించిన మంత్రి ఆస్టిన్ చెంబర్లిన్ ఒప్పుకొన్నారు. దాన్ని నిరంకుశ కూటమిగా యేర్పడటం భారతీయులకు చాలా ప్రాముఖ్యంగల విషయం. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తాము జరుపుతున్న పోరాటం విజయం సాధించగలుతుందనడానికి అది ఒక సూచనగా జాతీయవాదులు భావించారు. నేడు అధికారంలో అంధుత్రెపోయిన్న పాలకులు, సుంప్రదాయ రష్యన్ విప్లవం కనువిప్పు కాగలదని ఆశించవచ్చునంటూ "నంపద్ అభ్యుదయ" (1917 సం. 13) వ్రాసింది.

సోవియట్ ప్రభుత్వం, జాతులకుగల స్వయంనిర్ణయాధికారం గురించి చేసిన శాసనం భారతదేశంలో జాతీయ స్వాతంత్ర్య పోరాట వీరులకు ఉత్సాహాన్ని కలుగజేసింది.

### నవశకంగురించి టాగోర్:

భారతదేశంలోని అభ్యుదయవాదులు అక్టోబరు విప్లవంయొక్క సాంఘిక ప్రాముఖ్యాన్ని అవగాహన చేసుకొని, మానవజాతికి, దాని ప్రాముఖ్యం గురించి అంచనా వేయసాగారు. 1918 జూలైమాసంలో "మోడరన్ రివ్యూ" లో రవీంద్రనాథ్ టాగోర్ యిలా వ్రాశారు. "ఒక జాతిగా అదిఅపజయం పొందడం జరుగవచ్చు. అది, నిజమైన ఆదర్శాల పతాకను చేబూని అపజయం పొందినా, దాని విజయం అంతరించిపోలేదు. కాని అలా జరుగడం, మేగుచుక్కవలె, నవీన సూర్యోదయాన్ని ప్రారంభించడానికే. టాగోర్ తన విశిష్ట ధోరణిలో రష్యా విప్లవాన్నిగురించి ప్రస్తావిస్తూ, భారతదేశంకూడా మానవజాతితో సత్యం పక్షపుకు ప్రభాతభేరిలో చేరాలన్నారు. లెనిన్‌విజయం కార్బువా పరిపాలన, అంతమూ, సామాన్యప్రజల విజయమేగాని మరేమీ కాదని "బాంబే క్రానికల్" 1918 జనవరి 11 వ తేదీన వ్రాసింది. అనేకమంది భారతీయ నాయకులు, మేధావులు యిలాంటి భావాలనే వెల్లడించారు. 1919 బిపిన్ చంద్రపాల్ "ప్రపంచపరిస్థితి—మనం" అన్న గ్రంథంలో యిలా వ్రాశారు: "ప్రపంచమంతటా ఒక మౌలిక శక్తి—ధనవంతులు మరియు సర్వాలు ఎనబడేవారి దోపిడీ, పీడ లేకుండా స్వతంత్రంగా ఆనందంగా జీవించాలనే ప్రజల శక్తి—బయలు దేరింది. బోల్షివిజం అంటే అర్థం యిదే." సాంఘికన్యాయం అనేది భారతీయులలక్షంతో యెల్లప్పుడూ ఉన్నది గనుక బోల్షివిజం అంటే భయపడకూడదని బాలగంగాధర్ తిలక్ వ్రాశారు. 1921 లో లాలా లజపత్ రాయ్ "భారతదేశం రాజకీయ భవిష్యత్తు" అన్న తన గ్రంథంలో బోల్షివిజం సత్యమూ, వాస్తవమూ అయిన భావన అనీ, ఒక భావనను నాశనంచేయడం ఎవ్వరికీ సాధ్యం కాదనీ వ్రాశారు. సోవియట్ ప్రజల పరాక్రమాన్నీ, లెనిన్ గొప్పతనాన్నీ హర్షిస్తూ, మహాత్మాగాంధి 1928 డిసెంబరు 15 వ తేదీన "యంగ్ ఇండియా" లో ఇలా వ్రాశారు.....బోల్షివిజం ఆదర్శంకనుక, దాని కోసం తమసర్వస్వాన్నీ ధారబోసిన అసంఖ్యాకమైన స్త్రీ పురుషుల పవిత్ర బలిదానం ఉన్నది. లెనిన్ మహాశయునిలాంటి వారి త్యాగంతో పవిత్రమైన అలాంటి ఆదర్శం వ్యర్థం కాజాలదు."

[illegible] పరిపాలన [illegible] విధానాన్ని ఖండించడమూ, అక్టోబరు విప్లవం నట్లు భారతీయులకు సానుభూతిని కల్పించడానికి చాలా దోహదం చేసింది. అక్టోబరు విప్లవం [illegible] జాతీయ విముక్తి, పెటుబడిదారీ, వ్యతివ్యతిరేక భావాలు పెంపొందడానికి సహాయపడింది. అక్టోబరు విప్లవం భారతదేశానికి శాస్త్రీయసోషలిజం భావాలను తెచ్చిపెట్టింది. 19 వ శతాబ్దం 20 వ దశకంలో అవి విస్తరింపసాగాయి. ఈ సమయంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమయింది. కార్మిక వర్గపోరాటాలు పెంపొందసాగాయి. మొట్టమొదటి రైతు సంఘాలు స్థాపింపబడ్డాయి. మొత్తం జాతీయ విముక్తి ఉద్యమం ఒక కొత్త స్థాయిని అందుకోసాగింది.

సోవియట్‌దేశంలో అక్టోబరు విప్లవం విజయవంతం కావడం, అది ఘన విజయాలను సాధించడం భారతదేశంలో మార్క్సు, లెనిన్ భావాలపట్ల ఆసక్తిని కల్పించాయి. సోషలిజం సాంఘికఅభివృద్ధిలో వాస్తవాలైన ఆధారపడిన ఒక సూత్రంగా, వారి ఆశ అవసరంగా అవగాహన చేసుకొనబడసాగింది.

అనేక రాజకీయ, తాత్విక సమస్యలపైన మార్క్సిజం—లెనినిజం భావాలకు భిన్నమైన దృక్పథాలను కలిగి వుంటూ వచ్చిన అభ్యుదయ పర జాతీయ నాయకులు క్రమంగా సోషలిజం దృక్పథానికి రాసాగారు, అందువల్లనే, అక్టోబరు మహావిప్లవ ప్రభావకారణంగా మార్క్సు—లెనిన్ భావాలను అధ్యయనం చేయడం కారణంగానే 19 వ శతాబ్దం 3 వ

(3 వ పేజీ చూడండి)

## ఇ ఎన్. కొమరోవ్



లెనిన్ గ్రాడ్‌లోని ఫిన్‌లాండ్ స్టేషనువద్ద లెనిన్ స్మారకచిహ్నం.

## సోవియట్ దేశంలో ఉన్నత విద్య

సోవియట్‌దేశంలో నేడు 6 కోట్ల 90 లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. అంటే జనాభాలో ప్రతి ముగ్గురికీ ఒక్కరు చొప్పున విద్యాభ్యాసం చేస్తున్నారు. 1964 అఖరుకి 1 కోటి 62 లక్షలమంది ఉన్నతవిద్యనూ, ప్రత్యేక సెకండరీ విద్యను అభ్యసించినవారున్నారు.

ఈ సంవత్సరం సోవియట్ దేశంలో ఉన్నత విద్యాసంస్థలలో చేరినవారి సంఖ్య 8 లక్షల 26 వేల.

ఉన్నత విద్యాసంస్థలలో తర్ఫీదు పొందే ప్రతి ఒక్క నిపుణునికి ప్రభుత్వం [illegible] 850 [illegible] అవుతుంది. వీరిలో అధికసంఖ్యాకులకు పెండ్లు, చాలామందికి ఉచిత హాస్టల్ సౌకర్యాలు ఇవ్వబడుతున్నాయి.

ఈ సంవత్సరం సోవియట్ దేశంలో, విద్యకోసం, ప్రజారోగ్యంకోసం, సాంస్కృతిక వైజ్ఞానిక కార్యక్రమాలకోసం, వ్యాయామ క్రీడల కోసం, మొత్తం 2300 కోట్ల రూబుల్సుకు పైగా వెచ్చించబడుతున్నాయి. దాదాపు 55 లక్షలమంది విద్యార్థులకు స్టయిపెండులుగాని ఉచిత హాస్టలుసౌకర్యాలుగాని అభిస్తున్నాయి.

సోవియట్ ప్రభుత్వం యువజనులకు ఉచిత విద్యాసౌకర్యాలను కలుగజేస్తుంది. వారితో చాలామందికి నెలకు 20 మొదలు 60 రూబుల్సువరకూ స్టయిపెండుల నిస్తుంది. ఆనర్స్ తరగతులలోవుండే విద్యార్థులకు 25 శాతం ఎక్కువ వస్తుంది.

ప్రజ్ఞావంతులైన విద్యార్థులకు నెలకు 80 రూబుల్సుకూడా స్టయిపెండులు [illegible]

1964—65 విద్యాసంవత్సరంలో 4,472 ఉన్నత విద్యా సంస్థలలోనూ సెకండరీ విద్యా సంస్థలలోనూ దాదాపు 70 లక్షల మంది విద్యార్థులున్నారు.

## మానవుని ప్రయత్నమంతా సౌఖ్యంకోసమే

సోవియట్ ప్రజలు తమ విప్లవం 48 వ వార్షికోత్సవానికి సన్నాహాలు చేసుకొంటున్నారు. సంప్రదాయానుసారంగా వివిధ దేశాల కార్మికప్రతినిధులు ఆనాడు మాస్కోకు వస్తారు. మహాపురుషుడైన లెనిన్ మ్యూజియంవద్ద రెడ్‌స్క్వేర్‌లో ఉండటానికి చాలామంది కోరుకుంటారు. ఎందుచేతనంటే, ఆరోజు ఒక్క సోవియట్ ప్రజలేగాక యూపత్ ప్రపంచానికే పండుగ రోజు. మానవజాతి చరిత్రలోనే అది ఒక పర్వదినం. 48 సంవత్సరాలక్రితం, అరోరా, భూగోళంమీద ఒక సోషలిస్టురాజ్యం వెలసింది. మానవజాతి కది ఒక దక్షణదుర్గంగా వెలసింది. కాని, ప్రతికూలమైన పెట్టుబడిదారీ ప్రపంచంచే అది చుట్టుముటబడి ఉంది.

సంఘటనల మంచిచెడ్డలు వాటి ఫలితాలనుబట్టి నిర్ణయించబడతాయని లోకోక్తి. సోషలిస్టు విప్లవం, సోవియట్ ప్రజలకు యిచ్చిన దేమిటి?

1917 సంవత్సరం విప్లవంయొక్క అత్యంత ముఖ్యమైన ఫలితాలు అందరికీ బాగా తెలిసినవే. వాటిని క్లుప్తంగా చెబుతాను. జారుచక్రవర్తుల పరిపాలనక్రింద ఉన్న రష్యా, యూరప్ ఖండంలోని దేశాలన్నిటిలోకి ఆర్థికంగా చాలా బలహీనమైన దేశంగానూ, ఎంతో వెనుకబడిన దేశంగానూ వుండేది. ఈనాడు సోవియట్ యూనియన్ ఒక బ్రహ్మాండమైన శక్తిగల దేశంగా వుంది. అత్యంత ఆధునికమైన సరిక్రమాలు ఆదేశంలో ఉన్నాయి. చాలాకాలంనుంచి పారిశ్రామిక ఉత్పత్తిలో యూరప్‌లో ప్రథమ స్థానాన్ని ఆక్రమించుతోంది. సైనికంగా ప్రపంచంలోనున్న రెండు బలమైన రాజ్యాలలోనూ ఒకటై ఉంది.

అయితే సామాన్యమానవు డొక ప్రశ్న వేయవచ్చు. అదేమిటంటే, సోవియట్ యూనియన్‌లో శ్రామికప్రజల జీవితం మెరుగైందా? వారి జీవితంలో వచ్చిన మార్పు లేమిటి? యువకులు, వృద్ధులు, పురుషులు, స్త్రీలు, బాలబాలికలు ఎలా జీవిస్తున్నారు.

ఇది న్యాయమైన ప్రశ్నలే. వాటికి సమాధానాలు తెలిస్తే, సామాన్యప్రజలకు సోషలిజం ఖర్చేదేమిటో తెలుస్తుంది. విప్లవానంతరం, సోవియట్ యూనియన్, అందులోని నగరాలు, గ్రామాలు, గుర్తుపట్టలేనంతగా మారిపోయాయి. ప్రజలు సుఖిక్షంగానూ సౌఖ్యంగానూ జీవిస్తున్నారు. కాని, సోవియట్ [illegible] ప్రత్యక్షంచి విదేశీ యువకులు, ఇది ఎంతవరకు నిజమో తెలుసుకొనగోరుతారు. ఆ వివరాలను తెలిపే అంకెలను కొన్నింటిని యీ దిగువ ఇస్తాను.

### ఆశ్చర్యకరమైన మార్పులు:

విప్లవానికి పూర్వం రష్యన్ జనాభాలో సగానికి పైగానే నిరక్షరాస్యులుగా వుండేవారు. ఈనాడు దేశంలోని ప్రజలందరూ చదవనూ వ్రాయనూ నేర్చుకున్నారు. 1915 లో రష్యాలోని సామాన్యం అస్పష్టిలోనూ కలసి 1 కోటి 58 లక్షల 8 వేల మంది బాలబాలకులు విద్య నభ్యసించేవారు. 1965 లో వారిసంఖ్య 6 కోట్ల 83 లక్షల 5 వేలు. ఉన్నత విద్యాసంస్థలలో పనిచేసే మార్పులు ఇంకా ఆశ్చర్యకరంగా ఉన్నాయి. విప్లవానికి పూర్వం రష్యాలోని ఉన్నత విద్యాసంస్థలలోని విద్యార్థుల సంఖ్య 1 లక్షా 27 వేలు. ఈనాడది 36 లక్షల 8 వేలు. అంతేకాదు. సోవియట్ యూనియన్‌లో విద్యాబోధన ఉచితం.

విద్యలాగనే సోవియట్ దేశంలో ప్రజలందరికీ వైద్యచికిత్స ఉచితం. విప్లవానికి పూర్వం దేశంలోనున్న డాక్టర్ల సంఖ్య 28 వేలు మాత్రమే. ఈనాడు సోవియట్ యూనియన్‌లో 5 లక్షల 23 వేల మంది డాక్టర్లున్నారు. (జనాభా కూడా 15 కోట్ల 90 లక్షలనుంచి 22 కోట్ల 90 లక్షలకు పెరిగింది.)

సోవియట్ ప్రజాజీవితాభివృద్ధిని తెలిపే మరొక్క అంకెయూ ఇస్తాను. గత ఏడాదుతెల్కారులోనూ సగటున 1 కోటి మంది ప్రజలు కొనుగోలులోకి ప్రవేశిస్తున్నారు. ఈ గ్రహాలు కొత్తవి, ఉత్తమమైనవి మాత్రమేగాక, ఎక్కువ విశాలమైనవి, చాలా చౌకలయినవి కూడా అయి ఉన్నాయి. పరిశ్రమలోనూ, లోపీసులోనూ పనిచేసేవారి ఆదాయాలు, సమష్టి వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసేవారి ఆదాయాలు నిరంతరం పెరుగుతున్నాయి.

అత్యంత స్పష్టమైన "ఫలితాన్ని" చూద్దాం. సోవియట్ యూనియన్‌లో మనుటు అయుర్దాయం నేడు 70 సంవత్సరాలు. విప్లవానికి పూర్వం అది 32 సంవత్సరాలు మాత్రమే.

క్లుప్తంగా ఇలా చెప్పవచ్చు. 1917 నవంబరు విప్లవఫలితంగా సోవియట్ ప్రజలు మరింత ధనవంతులయ్యారు. వారి జీవన ప్రమాణం చాలా పెరిగింది. వారు మరింత ధనవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.

### ధనవంతుడవడమంటే పెట్టుబడిదారు అవడం కాదు

పశ్చిమదేశాలలోని బూర్జువా పత్రికలు ఇప్పుడొక్కవి తరచుగా ఇలా రాస్తున్నాయి: సోవియట్ యూనియన్ ధనవంతం అవుతోంది. కనుక అది పెట్టుబడిదారీ—

(3 వ పేజీ చూడండి)

## బోరిస్ లిచాంతిసోవ్

[నాస్తిక వార్తాసంస్థ వ్యాఖ్యాత]

ఉజ్బెక్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌లోని తాష్‌కెంట్ ప్రాంతంలోవున్న కిరోవ్ సమష్టి వ్యవసాయక్షేత్రంలో మెకానిక్ డ్రైవర్ తుర్యునోయి అఖునోవా పత్తిని ఏరుతున్నది.

# 48 సంవత్సరాల సోవియట్ పరిపాలన

రోదసిలోకి మొట్టమొదటిసారిగా ఆడుగుపెట్టిన ప్రథమ సోషలిస్టు దేశ ప్రజలు కొంతకాలం క్రితంవరకూ బాగా అభివృద్ధి చెందిన సామ్రాజ్యవాద దేశాలకంటే చాలా వెనుకబడి ఉంటుండేదని అంటే చాలా వింతగా కనబడవచ్చును. 1917 అక్టోబరునుండి యిప్పటికి 48 సంవత్సరాలు గడిచాయి. ఒక దేశచరిత్రలో యిది చాలా స్వల్పకాలమే. 1917 వరకు, అనగా సోషలిస్టు విప్లవం జరిగేవరకు ప్రపంచ పారిశ్రామికోత్పత్తిలో రష్యా పారిశ్రామికోత్పత్తి 4 శాతం మాత్రమే ఉంటుండేది. ఆనాడు దాని ఆర్థికరంగంయొక్క సాంకేతికస్థాయి అమెరికారంగంయొక్క సాంకేతికస్థాయికంటే పదంతలు తక్కువగా ఉంటుండేది.

సోవియట్ దేశం తన 48 సంవత్సరాల అస్తిత్వంలో 20 సంవత్సరకాలాన్ని విదేశీ సామ్రాజ్యవాద జోక్యాన్ని యెదిరించడంలో, ద్వితీయ ప్రపంచసంగ్రామంతో, జాతీయ ఆర్థిక రంగాన్ని పునర్వ్యవస్థీకరించుకోవడంలో గడపవలసి వచ్చిందన్న విషయాన్ని యీ సందర్భంలో గమనించవలసి ఉంటుంది. ఆనగా చరిత్ర సోవియట్ దేశాన్ని తన సృజనాత్మక కృషికి యెంత కాలాన్ని యిచ్చిందన్నమాట? రెండున్నర దశాబ్దాలకు కొద్దిగా ఎక్కువ మాత్రమే. కాని ఆ కొద్దికాలమే సోవియట్ దేశానికి ఘనవిజయాలు సాధించడానికి సరిపోయింది. విప్లవానికి పూర్వపు స్థితితో పోలిస్తే సోవియట్ దేశంయొక్క పారిశ్రామికోత్పత్తి యీనాడు 50 రెట్లకు ఎక్కువగా ఉన్నది. కజక్‌స్తాన్, కిర్గిజియా, ఆర్మీనియాలాంటి రిపబ్లిక్‌లలో ఆర్థికాభివృద్ధి రేటు శతకంటే కూడా ఎక్కువగా ఉన్నది.

కొన్నివిషయాల్లో విప్లవానికి పూర్వపు రష్యా (ప్రథమ ప్రపంచ సంగ్రామంముందు ఉత్పత్తితో నేటి సోవియట్‌దేశపు ఉత్పత్తితో పోల్చిచూద్దాము:

| | 1913 | 1964 |
|---|---|---|
| విద్యుచ్ఛక్తి (మిలియన్ కిలోవాట్ గంటలు) | 2 | 459 |
| బొగ్గు (మిలియన్ టన్నులు) | 29 | 554 |
| నూనె ( " " ) | 10.3 | 223.6 |
| ఉక్కు ( " " ) | 4.3 | 85.0 |
| సిమెంటు ( " " ) | 1.8 | 64.9 |

నిత్య జీవితానికి అవసరమయ్యే వస్తువులఉత్పత్తి యీ విధంగా వున్నది:

| | 1913 | 1964 |
|---|---|---|
| నూలు గుడ్డలు (మిలియన్ మీటర్లు) | 2,672 | 6,974 |
| తోలు పాదరక్షలు (మిలియన్ జతలు) | 60 | 474 |
| సైకిళ్లు (వేలు) | 11.2 | 3,623 |
| సంచదారు (వేల టన్నులు) | 1,363 | 8,209 |
| తాళ తైలాలు (వేల టన్నులు) | 471 | 2,240 |

సోషలిస్టు విప్లవానంతరం అనేక నిత్య వినియోగ వస్తువుల ఉత్పత్తి కొత్తగా ప్రారంభమయింది. విమానాలు, మోటారు కార్లు, ట్రాక్టర్ల ఉత్పత్తి, సింథటిక్ వస్తువుల ఉత్పత్తి, ఇంకా అనేక వస్తువుల ఉత్పత్తి సోవియట్ పరిపాలనా కాలంలోనే ప్రారంభమయింది.

### గణనీయమైన విజయాలు

గ్రామాల రూపురేఖలే పూర్తిగా మారిపోయాయి. చిందర వందరగావున్న చిన్న రైతు కమతాలస్థానంలో అత్యాధునిక యంత్రాలతో కూడిన సహకార వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు వెలిచాయి. వ్యవసాయంలోవుండేవారి సంఖ్య దాదాపు సగానికి తగ్గిపోయినా, 1913 తో పోల్చినట్లయితే 1964 లో వ్యవసాయోత్పత్తి 204 రెట్లు హెచ్చింది.

సోవియట్ పరిపాలనాకాలంలో వాస్తవ వేతనాలు వాస్తవార్థపు స్థాయిలో పోల్చినట్లయితే కార్మికులవిషయంలో దాదాపు ఆరు రెట్లు, సహకారవ్యవసాయ క్షేత్ర రైతుల విషయంలో ఏడురెట్లు పెరిగాయి. ఈనాడు సోవియట్ ప్రజలు పూర్వంకంటే మంచి ఆహారాన్ని తింటున్నారు. మంచి గుడ్డలను కడుతున్నారు. వారి సాంస్కృతికావసరాలు బాగా పెరవేటుతున్నాయి.

సోవియట్‌దేశంలో 1964—65 విద్యాసంవత్సరంలో 68 మిలియన్లమంది ప్రజలు, అనగా జనాభాలో ప్రతి ముగ్గురిలో ఒకరు విద్యాభ్యాసం చేశారు. ఇది విప్లవానికి పూర్వపు

(3 వ పేజీ చూడండి)

## సోవియట్ భూమి అవతరణ (1917 నవంబరు 7)

ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు దేశమైన సోవియట్ యూనియన్ 1917 నవంబరు 7 వ తేదీన అవతరించింది. అప్పుడు రష్యా తీవ్రమైన సంక్షోభంలోవుంది. ప్రజా భీష్టానికి వ్యతిరేకంగా దేశం, మొదటి ప్రపంచ యుద్ధంలో చేరింది. యుద్ధరంగంలో సంభవించిన వోటములు, తీవ్రమైన నష్టాలు, ఆకలి, ప్రజలలో అసంతృప్తిని కలుగజేస్తున్నాయి.

కెరెన్‌స్కీ నాయకత్వాన ఏర్పడిన ప్రభుత్వం (దీనినే తాత్కాలిక ప్రభుత్వం అని అంటారు) ప్రజాసీకపు కోర్కెలను తీర్చలేకపోయింది. వాటిని తీర్చాలనే అభిప్రాయం కూడా ఆ ప్రభుత్వానికిలేదు. యుద్ధాన్ని కొనసాగించాలని, ప్రజా విప్లవం రాకుండా సర్వవిధాలా నిరోధించాలనికోరే సామ్రాజ్యవాద వర్గాల ప్రయోజనాలనే ఆ ప్రభుత్వం తీర్చేది. కాని రష్యాలో ప్రజా విప్లవోద్యమానికి నాయకత్వం వహించే శక్తి ఒకటి ఉద్భవించింది. అదే బోల్షివిక్‌ల కమ్యూనిస్టుపార్టీ. 1903 లో వ్లాడిమిర్ పార్టీ. 1903 లో వ్లాడిమిర్ లెనిన్ దాన్ని స్థాపించారు. 1917 నవంబరు నాటికి ఆ పార్టీ, కార్మికవర్గపు సుసంఘటిత ప్రథమశ్రేణిగా తయారైంది. అప్పటికి రెండు విప్లవాలలో (1905 విప్లవం, 1957 ఫిబ్రవరి విప్లవం) కాకలు తీరింది. ప్రజలలో దాని పలుకుబడి ఎక్కువ అయింది.

శాంతికోసం దేశమంతటా కొనసాగుతూన్న ప్రజా ఉద్యమాన్నీ, సాంఘిక మార్పులకోసం కార్మికవర్గం సాగిస్తూన్న పోరాటాన్నీ, భూమికోసం రైతాంగం జరుపుతూన్న పోరాటాన్నీ వలస దోపిడికి, పీడనకు వ్యతిరేకంగా రష్యన్ ప్రజలు సాగిస్తూన్న పోరాటాన్ని కలిపి ఒక మహోద్యమంగా మలచివేయడంతోనూ అందరి లక్ష్యమూ అయిన బూర్జువా ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పే [illegible] ఆ విప్లవోద్యమాన్ని నడపడంతోనూ, [illegible] పార్టీ నిజమయిన పాత్రపోషించింది.

[illegible] 7 నవంబరు 7 వ తేదీ ముందు లెనిన్ నాయకత్వాన పెట్రోగ్రాడ్ [illegible] లెనిన్‌గ్రాడ్)లో సాయుధ తిరుగుబాటు ప్రారంభమైంది. 7 వ తేదీ ఉదయానికల్లా, రష్యన్ రాజధాని అయిన పెట్రోగ్రాడ్ నగరం ప్రజల కైవసం అయింది.

1917 నవంబరు 7 వ తేదీ సాయంత్రం స్మోల్నీలో, కార్మికుల సోవియట్ల సైనికుల, సోవియట్ల రాలూకు ప్రతినిధుల రెండవ అఖిల రష్యన్ మహాసభ జరిగింది. కార్మిక, కర్షక ప్రభుత్వానికి అధికారాన్ని హస్తగతం చేస్తున్నట్లు ఆ మహాసభ ప్రకటించింది. శాంతిని గురించి, భూమి సమస్యను గురించి లెనిన్ వివరించిన తరువాత వాటిపై ఆ మహాసభ రెండు శాసనాలను ప్రకటించింది.

శాంతిని గురించి చేసిన శాసనంలో సోవియట్ ప్రభుత్వం, సామ్రాజ్య విస్తరణ విధానాన్ని అనుసరించి అంతకుముందు జరిగి ఒడంబడికలన్నీ రద్దు అయినట్లు ప్రకటించి న్యాయమైన, ప్రజాస్వామిక సూత్రాలపై సార్వజనీనమైన శాంతిని నెలకొల్పే వెంటనే సంప్రదింపులు ప్రారంభిస్తామనీ, యుద్ధంలో పా

# ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం నవంబరు 7, 1965



పిరమిడ్ ఆకారంలో కొత్త సితార్ కొత్తరకం కర్రతోచేసిన సితార్. ఎర్రచేవదారుకర్రతో తయారయిన వీణ. పలకలు అమర్చి తయారుచేసిన తంబూరా.

## హైదరాబాద్ నగరంలో సంగీత వాద్యనిర్మాణ కేంద్రం ఆవశ్యకత

"దేశంలో ఇలాటి సంస్థ ఇదొక్కటే. ఇలాటి సంస్థలు ఆయా ప్రాంతాలలో వుండడం వల్ల స్థానిక శిల్పులకు చాల ప్రోత్సాహకరంగా ఉంటుంది. కనుక కేంద్ర ప్రభుత్వం ఇలాటి సంస్థలను ప్రతి రాష్ట్రంలోను నెలకొల్పడం అవసరం" అన్నారు చెన్నపురి కీల్పాకులోని సంగీత వాద్యాలయం డైరెక్టర్ శ్రీ బాల కృష్ణమిశ్ర.

శ్రీ మిశ్ర సంగీత వాద్యాలయంలోని వివిధ వాద్యాల నిర్మాణాన్ని గురించి, వాటి చరిత్రను గురించి చెబుతూ, వాటిని చూపుతున్నకొద్దీ ఏ గంధర్వలోకంలోనో విహరించినట్టే లోపింది.

ఈ సంగీత వాద్యాలయం న్యాయ, సాంఘిక భద్రతా మంత్రిత్వ శాఖ తాలూకు ఆశల భారత చేతి పనుల బోర్డు వారి యాజమాన్యాన నెలకొల్పబడింది. ఈ బోర్డుకు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అధ్యక్షురాలు. మేలిరకం సంగీత వాద్యాలను, తదితర వస్తువులను తయారుచేసి అందచందాలు ధరలను సరఫరా చేయడం ఈ విద్యాలయం ప్రధాన లక్ష్యం.

శ్రీ బాలకృష్ణమిశ్ర ఆంగ్ల సాహిత్యంలో ఎం. ఎ. పరీక్షలో ప్రథమంగా ఉత్తీర్ణులై

సంగీత వాద్యాలయం డైరెక్టర్ శ్రీ బాలకృష్ణమిశ్ర.

అయారు. సంగీతవాద్య, సంగీత ప్రవీణ పరీక్షలలోను ఉత్తీర్ణులు. శ్రీ మిశ్ర పెక్కేళ్ల అగ్రా విశ్వ విద్యాలయంలో ఆంగ్లశాఖ ప్రాధ్యాపకులుగా పని చేశారు. కాని, ఆయనకు సమాజంగావున్న సంగీత విద్యాసక్తి వల్ల ఆ పదవి వదలి తర్వాత కాన్పూరులోని గాంధీ సంగీత మహా విద్యాలయం ప్రిన్సిపాలుగా వున్నారు. మరికొన్ని విద్యాలయాలలోను పని చేశారు. శ్రీ మిశ్రా యాజమాన్యంలో ఈ సంగీత వాద్యాలయం నూతన పరిశోధనలకు మహోత్సాహంతో ఆరుబుతున్నది.

ఈ వాద్యాలయంలో నాలుగు ప్రధాన శాఖలున్నాయి :

(1) పాత, కొత్త వాద్యాల సంకలనం. వాద్యాలయమే ఒక సంగ్రహాలయంగా కనిపించింది.

(2) వాద్య నిర్మాణంలో శిక్షణ. ఇది సంవత్సరం కోర్సు. శిక్షణ పొందగోరేవారికి విద్యార్థివేతనం కూడ ఇస్తున్నారు. పాతవాటి మరమ్మత్తు కూడ జరుపబడుతుంది ఇక్కడ.

(3) వాద్య పరిశోధన.

(4) వాద్యాల విక్రయం.

ఈ నాలుగు విభాగాలలోను వాద్య పరిశోధన విభాగం కృషి అపూర్వమైనదీ, ఆదర్శప్రదమైనదీ. కొత్త వీణలు, కొత్త వయోలిన్లు, కొత్త తంబురాలు, కొత్త సితార్లు తయారుచేస్తున్నారు, వాద్యాలకారంలో మార్పులు కలిగించి ధ్వని భేదం ఉండనివిధంగా ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు : కొత్తరకం తంబురా, కొత్తరకం వీణ. తంబురా తుంబకంను (కుండను—ధ్వని పేటికను) కర్ర పెట్టు తొలివేయాలి. ఒక చోటినుంచి మరొక చోటికి తీసుకెళ్లడం యాతన. త్రికోణాకారంలో, పిరమిడ్ రూపంలో కూడిగా మూడు పలకలు ఒకపరచి కుండను తయారుచేసి, పరిశోధన జరిపారు. ఈ ధ్వని పేటికలో వాయు పరిమాణంబట్టి ధ్వని పెచ్చు తగ్గులు వీర్పడుతాయి. ఈ వాయు పరిమాణం లెక్కకు నిల్చే పిరమిడ్ ఆకారపు ధ్వని పేటికలో సాటి వాయుపరిమాణం ఉండేట్టు చేశారు. రెండు రకాల తంబురాలను, తులనాత్మక దృష్టితో పరిశోధన జరిపి లోపాలు తెలుసుకొనడానికి నేనల్ ఫిజికల్ లేబరేటరీకు పంపారు. వారు పరిశోధన జరిపి తేడా ఏమీ లేనట్టు తేల్చారు.

"ఈ పద్ధతిలో తంబూరా జరుపు తగ్గిపోతుంది. తీసుకుని వెళ్లడానికి సులువు. ఎట్టుదూ పట్టుకొనే కూడా తక్కువలేదు. మామూలుగా నేలమీద నిలబెట్టవచ్చు. చౌక. పంచరూపాయలకు పంచి తంబూరా వస్తుంది" అన్నారు మిశ్ర.

"ఈ పిరమిడ్ ఆకారం అందరూ ఉందా?" అని ప్రశ్నించాను. "సౌందర్యమనేది మన దృష్టినిబట్టి ఉంటుంది. మనకు బహుకాలంగా ఆ రూపం అలవాటయింది. దానిని మారిస్తే కొంత ఎబ్బెట్టుగా ఉంటుందనేది నిజమే. కాని, నిర్మాణవ్యయం, తక్కిన సౌలభ్య సౌకర్యాలు, దేశంలో అభివృద్ధి అవుతున్న సంగీత ప్రియత్వానికి తగినట్టు వాద్యాలను చౌకగాను, సవర్యంగాను సరఫరా చేయడం మొదలయిన విషయాలను మనం గుర్తుంచుకోవాలి" అన్నారు శ్రీ మిశ్ర.

వీణ విషయంలోను పరిశోధనలు జరిపారు. వీణను పనస కర్రతో తయారు చేస్తారు. దాని తుంబకం — స్వరపేటిక — తయారు కావడానికి కర్రమొద్దును తొలిచి సిద్ధపరచేయాలి. దీనికి కాలం, ధనం, ఎంతో వ్యయమవుతుంది. కనుక దీనిని సులువుగా ఎర్రచేవదారుజాతి (రెడ్‌సీడార్)పలకలలోను శతరకర్రలతోను తయారుచేశారు. ఎంతోలేకికగా అయింది. ధ్వని పేటిక రూపం మారలేదుగాని, లేకిక అయింది. ధ్వనిలో లేదా ఏమీలేదు. వైజ్ఞానికులూ పరిశోధించారు.

వీణదండంకింద సౌర్రకాయ పెట్టడం వీణను కదలకుండా నిలపడానికే పూర్వం వుద్దేశించారు. దాని స్వరూపం మార్చడానికి, అవసరమైతే, దానిని తీసివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ సౌర్రకాయకన్న అందంగావుండే మరొక స్వరూపాన్ని గురించి ఆలోచిస్తున్నారు. ఆ సౌర్రకాయను కూడా కేవలం అనరాగా ఉంచేక, రంధ్రంచేసి అతికించి స్వరపేటికగా ఉపయోగపడేట్టు చేస్తున్నారు. దీనివల్ల వీణ ధ్వనికి మరింత గాంభీర్య గౌరవాలు ఏర్పడుతాయని శ్రీ మిశ్ర అన్నారు.

సితారును కూడా పిరమిడ్ ఆకారంలోను, ఎర్రచేవదారుజాతికర్రతోను తయారు చేశారు.

"ఇంతబాధ ఎందుకు? అమర్చ సంగీత వాద్యాల ప్రదర్శనంలో ఎలెక్ట్రిక్ స్టిడ్‌తో శ్రుతి సరిచేసే తంబూరాను చూచాను. అలాటి వాటిని అభివృద్ధి చేస్తే సమస్య తీరిపోదా?" అని ప్రశ్నించాను.

"మెకానికల్‌గా ఎన్నో చేయవచ్చు. హస్తకళగాని నుయ్యిత్తం, సౌకుమార్యం దానిలో వస్తుందా? ఆ మెకానికల్ శ్రుతితో హెచ్చుతగ్గులు చేయడం త్వరగా సాధ్యంకాదు. విద్యుచ్ఛక్తి ప్రసరాన్నిబట్టి దాని వేగ మాంద్యాలు ప్రవర్తిస్తే వికార స్వరాలు, అపశ్రుతులూ ఏర్పడుతాయి. ఇంతకూ, హస్తకళను, వాద్య నిర్మాణ కళను ప్రోత్సహించడం ఈ సరికం లక్ష్యం." అన్నారు శ్రీ మిశ్ర. ఈ సమాధానం కళాభిజ్ఞులే సహేతుకంగానే వుంది.

"పయోనీర్‌లోను కొత్త పరిశోధనలు

(II వ పేజీ చూడుడు)

## మూత్ర పిండాలలో రాళ్లు: అందుకు చికిత్స

మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులు ముఖ్యంగా రెండు రకాలుగా విభజించవచ్చు. పుట్టుకతో వచ్చినవి, మధ్యలో వచ్చినవి. వీటిలో రెండవ రకానికి చెందినవే తరచుగా సంభవిస్తూ ఉంటాయి. తీవ్రమైన అంటువ్యాధులు (టాన్సిల్స్, ఇన్ఫ్లుయెంజా జ్వరం, పుప్పిపళ్ళు మొదలైనవి) సీసపు విషమూ, పాదరస విషమూ, శరీరంలో ప్రవేశించడం మొదలైనవాటి ఫలితంగానే వ్యాధులు వస్తాయి. ఈవిధంగా సంభవించే మూత్రపిండవ్యాధులలో అత్యంత ముఖ్యమైనవి, మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం, మూత్రపిండాల వాపు, మూత్ర పిండసిస్తికపు వాపు, గర్భిణి సమయంలో స్త్రీల మూత్రపిండాల వాపు.

మూత్రపిండాలలో ఏర్పడే రాళ్లు కొన్ని గోధుమరంగులోనూ, కొన్ని పల్లగానూ, కొన్ని బూడిదరంగు గలవిగాను ఉంటాయి. ఏయే లక్షణాలతో అవి ఏర్పడుతయో దానిని బట్టి వాటి రంగులు ఉంటాయి. ఒక్కొక్కటి రాళ్లు నిల్లగా ఉంటాయి. ఫాస్ఫేటు రాళ్లు బూడిదవర్ణంగా ఉంటాయి. యురేటిక్ రాళ్లు గోధుమవర్ణంగా వుంటాయి.. సరైన కంట్రోలు విధానం పరిగా పనిచేయక పోవడం, హార్మోన్లు సరిగా పనిచేయకపోవడం, మూలంగా శరీరవ్యాపార క్రమం కుంటుపడడం, ఎల్లప్పుడూ ఒకేమాదిరి ఆహారం తీసుకోడం అనేవి, మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడానికి ముఖ్య కారణాలు. మాంసం ఎక్కువగా తినడం మూలంగా యురేటిక్‌రాళ్లు ఏర్పడవచ్చు. పాలు, కూరగాయలు అతిగా తినడంవల్లమూలంగా ఫాస్ఫేటు రాళ్లు ఏర్పడవచ్చు. మూత్రపిండాల వస్తికలో చీము, తెమడ పేరుకునే పైలిటిస్ అనే వ్యాధి కూడా మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడానికి దారితీస్తుంది. అవస్తికలో పేరుకునే చీము, తెమడల చుట్టూ లవణాలు నిల్వ అవుతాయి. వాటి మూలంగా రాళ్లు ఏర్పడుతాయి. పిత్తకడుపులో శాలనాళపు శస్త్రవ్యాధి ఎక్కువగా ఉన్నప్పుడు, మూత్రపిండాల వాపు, మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం, మూత్రపిండాల వాపు, మూత్ర పిండసిస్తికపు వాపు, గర్భిణి సమయంలో స్త్రీల మూత్రపిండాల వాపు.

మూత్రపిండాలలో ఏర్పడే రాళ్లు కొన్ని గోధుమరంగులోనూ, కొన్ని పల్లగానూ, కొన్ని బూడిదరంగు గలవిగాను ఉంటాయి. ఏయే లక్షణాలతో అవి ఏర్పడుతయో దానిని బట్టి వాటి రంగులు ఉంటాయి. ఒక్కొక్కటి రాళ్లు నిల్లగా ఉంటాయి. ఫాస్ఫేటు రాళ్లు బూడిదవర్ణంగా ఉంటాయి. యురేటిక్ రాళ్లు గోధుమవర్ణంగా వుంటాయి.. సరైన కంట్రోలు విధానం సరిగా పనిచేయక పోవడం, హార్మోన్లు సరిగా పనిచేయకపోవడం, మూలంగా శరీరవ్యాపార క్రమం కుంటుపడడం, ఎల్లప్పుడూ ఒకేమాదిరి ఆహారం తీసుకోడం అనేవి, మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడానికి ముఖ్య కారణాలు. మాంసం ఎక్కువగా తినడం మూలంగా యురేటిక్‌రాళ్లు ఏర్పడవచ్చు. పాలు, కూరగాయలు అతిగా తినడంవల్లమూలంగా ఫాస్ఫేటు రాళ్లు ఏర్పడవచ్చు. మూత్రపిండాల వస్తికలో చీము, తెమడ పేరుకునే పైలిటిస్ అనే వ్యాధి కూడా మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడానికి దారితీస్తుంది. అవస్తికలో పేరుకునే చీము, తెమడల చుట్టూ లవణాలు నిల్వ అవుతాయి. వాటి మూలంగా రాళ్లు ఏర్పడుతాయి. పిత్తకడుపులో శాలనాళపు శస్త్రవ్యాధి ఎక్కువగా ఉన్నప్పుడు, తక్కిన యుపజనులలో ఎంత తక్కువగా ఉన్నా, వైద్యునికి మూపించి చికిత్స పొందాలి. ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలి. మూత్రపిండాల వ్యాధి వచ్చినవారు మాంసం తినడం మానివేయాలని వైద్యులు, ద్రవ పదార్థాలు తగ్గించాలని చాలా మంది అభిప్రాయం. కాని అదేమీ అవసరంలేదు ప్రతి రోగికీ కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగివుంటాయి. ఆచార్య బి. ప్రెత్రోవిస్కీ, బెనిసోయిన్ మూత్రపిండాలకి ఉధ్రువ మరకోక మంచి దానిని శరీరానికి అమర్చారు. కాని, మూత్రపిండ వ్యాధుల చికిత్సతో పరిపూర్ణమైన ఆహారము, ఆహార నియమాలను పాటించడము, ప్రధానాంశాలుగానే ఉన్నాయి. మూత్రపిండాల వ్యాధి ఉన్న రోగికి యిచ్చే ఆహారము పాటించవలసిన నియమాలు వివరణలతో మార్చువేస్తూ ఉండవలసి వస్తుంది. గనుక, ఆ రోగులు నిరంతరం వైద్యుల పరిశీలన క్రింద ఉండాలి. వ్యాధి అంత తీవ్రదశలో లేకపోయినా కూడా రోగులు ఆ నియమాలను పాటించాలి. అధిక శ్రమ, జలుబు, ఆ వ్యాధిని ఎక్కువ చేయవచ్చు. మూత్రపిండాల వ్యాధి గురి అయిన రోగులు అంటువ్యాధుల విషయం జాగ్రత్త వహించాలి. టాన్సిల్స్ ఇన్ఫ్లుయెంజా జ్వరాల వచ్చినప్పుడు, అది ఎంత తక్కువగా ఉన్నా, వైద్యునికి చూపించి చికిత్స పొందాలి. ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలి. మూత్రపిండాల వ్యాధి వచ్చినవారు మాంసం తినడం మానివేయాలని వైద్యులు, ద్రవ పదార్థాలు తగ్గించాలని చాలా మంది అభిప్రాయం. కాని అదేమీ అవసరంలేదు ప్రతి రోగికీ కొన్ని ప్రత్యేక లక్షణాలు

శ్రీ జి. గ్లేజర్

కూడా మంచి ఫలితాలు కలుగుతున్నాయి. ఆచార్య బి. ప్రెత్రోవిస్కీ, బెనిసోయిన్ మూత్రపిండాలకి ఉధ్రువ మరకోక మంచి దానిని శరీరానికి అమర్చారు. కాని, మూత్రపిండ వ్యాధుల చికిత్సతో పరిపూర్ణమైన ఆహారము, ఆహార నియమాలను పాటించడము, ప్రధానాంశాలుగానే ఉన్నాయి. మూత్రపిండాల వ్యాధి ఉన్న రోగికి యిచ్చే ఆహారము పాటించవలసిన నియమాలు వివరణలతో మార్చువేస్తూ ఉండవలసి వస్తుంది. గనుక, ఆ రోగులు నిరంతరం వైద్యుల పరిశీలన క్రింద ఉండాలి. వ్యాధి అంత తీవ్రదశలో లేకపోయినా కూడా రోగులు ఆ నియమాలను పాటించాలి. అధిక శ్రమ, జలుబు, ఆ వ్యాధిని ఎక్కువ చేయవచ్చు. మూత్రపిండాల వ్యాధి గురి అయిన రోగులు అంటువ్యాధుల విషయం జాగ్రత్త వహించాలి. టాన్సిల్స్ ఇన్ఫ్లుయెంజా జ్వరాల వచ్చినప్పుడు, అది ఎంత తక్కువగా ఉన్నా, వైద్యునికి చూపించి చికిత్స పొందాలి. ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలి. మూత్రపిండాల వ్యాధి వచ్చినవారు మాంసం తినడం మానివేయాలని వైద్యులు, ద్రవ పదార్థాలు తగ్గించాలని చాలా మంది అభిప్రాయం. కాని అదేమీ అవసరంలేదు ప్రతి రోగికీ కొన్ని ప్రత్యేక లక్షణాలు

(III వ పేజీ చూడుడు)

## రష్యా సరిహద్దులు - చైనా

అర్వదేశం 1 వ సింకియాంగ్ ఉఇఘుర్ స్వయం పాలిత ప్రాంతం స్థానికుల సంబంధించిన పదవ వార్షికోత్సవం జరిగింది. ఈ ఉత్సవం ఇంకా వస్తుందనగానే చైనా పత్రికలు ఆ రాష్ట్రం, ఆ రాష్ట్రం సంగతులను గురించి వ్యాసాలు మొదలైనవి వ్రాయడం, ప్రకటించడం మొదలు పెట్టాయి.

ఈ సింకియాంగ్—ఉఇఘుర్ ప్రాంతం లేక రాష్ట్రం ఒకవైపున రష్యాను, ఇంకో వైపున ఘాల్‌ను, మరో దిక్కున మంగోలియాను తాకుతూ ఈ మూడు రాజ్యాల సరిహద్దులతోను తన సరిహద్దులను కల్పుకుంటూ వున్నది. దీని వైశాల్యం 7 లక్షల చదరపు మైళ్ళు. అంతా దాదాపు ఎడారి. ఈ యెడారిని బాగు చేశామని, ఉసరక్కోత్రాలను పంట భూముల క్రింద మార్చామని చైనావారు అంటున్నారు. ఇప్పుడు ప్రాచీన యీ వ్యాసాలలో యీ విషయం ప్రముఖంగా పేర్కొనబడింది. అదే విధంగా ఆ ప్రాంతంలో పశుపోషణ అభివృద్ధి చెందించబడుతున్నదని, అల్పసంఖ్యాకులకు పరిపాలనా బాధ్యతలు అప్పగించబడుతున్నవని, లఘుపరిశ్రమలు అభివృద్ధి చెందించబడుతున్నవని కూడా చైనా పత్రికలు ప్రకటించడం యీ వ్యాసాలు చెబుతున్నాయి.

ఈ అన్నింటి కంటే ముఖ్యంగా ఈ పత్రికలు చెబుతున్న విషయం ఇది: షంఘాయ్ మొదలైన చైనా చైనాలోని యితర ప్రాంతాల నుంచి యువజనులెక్కువగా యీ ప్రాంతానికి వచ్చారు. సరిహద్దులలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఒక్కడ వారు ఈ రకమైన అభివృద్ధికి అంతకూ, 'కమ్యూన్' లలో సహా, యీ యువజనం సాటిత్యం వహించి పనిచేస్తున్నారని కూడా యీ వ్యాసాల వలన తెలుస్తున్నది.

ఇటీవల చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్‌లై విదేశాంగమంత్రి శ్రీ చెన్‌యీలు ఆ ప్రాంతంలో పర్యటించారు. వీరిరో శ్రీ చెన్‌యీ షాంఘైకు మనిషి. కొంతకాలం ఆ నగరానికి మేయరుగా కూడా పని చేశారు. ఇప్పుడు యీ సింకియాంగ్ సరిహద్దులలో నివాసానికి వచ్చినవారు కూడా చాలామంది షాంఘై ప్రాంతాలనుంచే వచ్చి వున్నారు.

"చైనా యూత్ న్యూస్" అనే పత్రికలో యీ యువజనుల సంగతి కొంత వివరించబడింది. ఈ యువజనులలో ఒక యువతి వుంది. ఆమె తల్లిదండ్రులు హాంకాంగ్‌లో నివసిస్తున్నారు. ఆమె శ్రీ చౌఎన్ లేఖ మాట్లాడుతూ "యీ సరిహద్దు ప్రాంతాలకు మా జీవితాలను ధారపోస్తాము" అన్నది. ఆమె యీ వైఖరే, తక్కిన యువజనులది అందరిది అయితే, గొడ్డును మేపుకొనడమే వృత్తిగా పెట్టుకొని పాత పద్ధతులలో జీవితాన్ని వెళ్లబోస్తున్న స్థానిక ముస్లిం జనాభా మీద వారి ప్రాంతం మీద చైనా ఒకరకమైన విజయాన్ని సాధించిందని చెప్పవలసి వుంటుంది.

1962 దాకా యీ సింకియాంగ్ ప్రాంతంలో "హన్‌చైనీయు" జాతి జనం నూటికి పదిమంది కూడా లేరు. మిగిలిన వారిలో ఉఇఘుర్‌లు, కాజక్కులు, కాల్మాక్‌లు, మంగోలియన్‌లు, ఉజ్‌బెక్కులు. అది వరకు ఆ ప్రాంతానికి వెళ్లిన కొందరు యువజనులు నిరుద్యోగులుగా వచ్చారు. ఆ ప్రాంతం సమాధ భూయిష్ఠమైనదని, అక్కడ నివసించే జనం ఘోరవృత్తి కలవారని, అక్కడ జీవన పరిస్థితులు బాగుండవని ఒకరకమైన అభిప్రాయం షాంఘైలో వ్యాపించి వుంది. ఆ అభిప్రాయాన్ని తొలగిదీయడానికి గాను అక్కడకు ముందు వెళ్లినవారు షాంఘైకి ఇట్లా వచ్చారు.

సింకియాంగ్ రాజధాని ఉరుంచి. దానికి శ్రీశాన్యంగా కరామీ ప్రాంతం వుంది. అది నూనెగనుల ప్రాంతం. ఇప్పుడు నూనె దొరికే ప్రాంతం సోవియట్ సరిహద్దుల దాకా వ్యాపించి వుంది. ఈ గనులలో అల్పసంఖ్యాకులకు చైనా ఉద్యోగాలు ఇస్తున్నది.

పెట్రోలియం పరిశ్రమకు చైనా పెద్ద ప్రాధాన్యం ఇస్తున్నది. ఈ పరిశ్రమకు అనుబంధంగా పెట్రోకెమికల్ పరిశ్రమలను పెంచుతున్నది.

చైనాలో మొత్తం 200 కోట్ల టన్నుల నూనెను ఇచ్చే గనులు వుంటాయి అంటారు.

చైనా నూనె గనులలోంచి రష్యా 1960లో తన సాంకేతికులను ఉపసంహరించింది. అప్పుడు రష్యాను చైనా గట్టిగా విమర్శించింది గాని, ఇటీవల అటువంటి విమర్శ అంతగా విన్పించడం లేదు.

తన మొదటి అణ్వస్త్రాన్ని చైనా సింకియాంగ్‌లోనే పరీక్ష చేసింది. ఇక్కడ నివసించే వారికి యుద్ధాలంటే ఉత్సాహం లేదంటారు.

పూర్వకాలంలో కూడా యీ ప్రాంతానికి పెద్ద ప్రసిద్ధి వుండేది. మధ్యఆసియా నుంచి భారత్‌దేశానికి వ్యాపార మార్గాలు యీ ప్రాంతం మీదుగా వుండేవి. ఆ తర్వాత బౌద్ధం ఈ ప్రాంతంలో ప్రవేశించింది. బౌద్ధానికి కేంద్రం అయింది. 13 వ శతాబ్దంలో ఉఇఘుర్ పట్టణాన్ని పట్టుకున్నాడు మార్కోపోలో యీ పట్టణాన్ని గురించి వ్రాశాడు.

ఈ ప్రాంతానికి దక్షిణంగా కారకోరం పర్వతాలు వున్నాయి. ఈ పర్వతాలు పర్వతమాలయాలు, హిమాలయాలు పర్వతశ్రేణులు నుంచి వేరు చేస్తున్నాయి.

సింకియాంగ్‌లో రాంగ్ పైడన్ ప్రాంతం వుంది. ఆ ప్రాంతం భోటాన్ ప్రదానమైనది. భోటాన్‌కు, టిబెట్‌కు మధ్య సరిహద్దుగా దూరం 350 మైళ్ళు.

ఇప్పుడు సింకియాంగ్ వ్యవహారంలో

(II వ పేజీ చూడుడు)



నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ కాలువమీద ఆల్‌సాగర్‌గేట్లు. నీటిపట్టం ఎక్కువ కాగానే ఈ గేట్లు వాటంతట అవే కిందకు వాలుతాయి.

## ఆంధ్రపత్రిక

### 1914 లో

[ఏప్రిల్ 10వ తేదీ సంచికనుండి]

### ద్వితీయాంధ్ర మహాసభ

న్యాయపతి సుబ్బారావు పంతులు గారి అధ్యక్షోపన్యాసంలో భాగాలు

క్రొదనిన నది సంవత్సరములలో తెలుగు పత్రికల ప్రచార మెక్కువయ్యెను. కృష్ణా పత్రిక, దేశమాత, దేశాభిమాని, ఆంధ్ర పత్రిక మొదలుగాగల పత్రికలు ఆంధ్ర దేశమునకు మహోపకారమును చేయుచున్నవి.

మన దేశీయుడయిన శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుగారు తమ కార్యక్షేత్రమును బొంబాయినుండి మద్రాసునకు మార్చి అత్యంతోత్సాహముతో తమ యాంధ్రపత్రికను దినపత్రికగా ప్రకటించుట మిక్కిలి శ్లాఘనీయమైనది. ఆయనకు మన మెల్లరము విజయముగ గోరుచు సర్వ విధముల తోడ్పడి ప్రతి గ్రామమునను చందాదారులు చేరునట్లుగా ప్రోత్సాహము చేయవలయును.

* * *

బందరులో స్థాపింపబడిన ఆంధ్ర జాతీయ కళాశాలలో ప్రజల కువయోగించు విధముగా దేశభాషలో విద్యలు కరపబడుచున్నందువలనన్ ప్రజలచేతను ప్రోత్సాహపరుపబడుచున్నది. ఆంధ్ర జాతీయ కళాశాలాధ్యక్షులగు కోపల్లి హనుమంతరావుగారును, వారి సహకారులను విశేష స్వార్థ త్యాగమును చూసి కృషిచేయుచున్నందులకు వందనపాత్రులు. ఈ దేశీయ విద్యాలయ మింకను ప్రారంభ దశయందే యున్నది. ఈ విద్యాలయముతో చేరి విద్య నభ్యసించువారి ప్రజా విశేషములను, శక్తులను అనుసరించి ప్రవృత్తిశాస్త్రము చిత్రలేఖనము, శిల్పము, లత్కళాశాస్త్రము, మతము మొదలగునవి దేశభాషలో కరపబడుచు ఈ విద్యాలయ మెస్సెటిక్షైనను విశ్వ విద్యాలయమునా మారునట్లు మన పట్టకమైన సాయమును చేయుట అవశ్యకర్తవ్యము. ప్రస్తుతస్థితి నాలోచించగా పాఠశాలకు పోదగిన బాలురు నూటికి 66 గురు విద్యాగంధములేక అజ్ఞానమున నున్నారు. ఎలిమెంటరీ స్కూళ్లలో నూటికి 50 మంది అయినను ఇని స్థాయి స్థాయిలనుంచి మొదటి తరగతి గోడికి నెళ్లుటలేదు. ఈ ప్రకారమునానే మొదటి తరగతినుండి రెండవ తరగతికి, రెండవ తరగతినుండి మూడవ తరగతికి వెళ్లు వారి సంఖ్య క్రమముగా తగ్గిపోవుచున్నది. సంగతి బహుజాగ్రత్తగా విచారింపవలెను. ఇట్టి స్థితి తటస్థించకుండునటుల్లు ఖండాంతరములలో శాసనములు యేర్పరచియున్నారు. మన గవర్నమెంటువారు అట్టి శాసనము మనదేశమునందు ఏర్పరచుటకు భయపడుచున్నారు. కనుక ప్రస్తుతము యీ భారమంతయు మనయందే పడియున్నది. అల్పి తండ్రులు బాలురకు విద్య గరపు జవాబుదారీ వహించునట్లు ప్రోత్సాహము చేయు బాధ్యత మనయందున్నది.

* * *

ఈ స్త్రీ విద్య విషయమై ఒక ముఖ్యాంశము మనము గమనింపవలసియున్నది. మిషనరీ సంఘమువారు ఇట్టి పాఠశాలలు స్థాపించి అభివృద్ధి పరచుటకు చాల శ్రద్ధ తీసుకొనుచున్నారు. అమ బాలికలకు ఇట్లు పాఠశాలలు స్థాపించు విషయమై ఎంతమాత్రము ఒసులు శ్రద్ధ తీసుకొనుచుండలేదు. తెలుగు దేశంలో వాలుగన తరగతి, మొదలు ఏడవ తరగతివరకు గల 59 పాఠశాలలలో 28 మిషనరీలవి. 27 గవర్నమెంటు వారివి. ఒకటి లోకల్ బోర్డుది. ఒకటి మునిసిపాలిటీది. 2 ప్రైవేటు సంఘములవి. మన వరకగా అంతలో 186 బాలికా పాఠశాలలో 98 మిషను. వారివి మరియు 4 వ తరగతి వరకు విద్య నేర్పు 462 ఎలిమెంటరీ పాఠశాలలో 260 మిషనువారివి.

* * *

70 నేల చతురపు మైళ్ళ విస్తీర్ణమంటు నివసించియున్న 2 కోట్ల జన సమూహము నకు ఒక విశ్వ విద్యాలయమును కోరుట అంత అతిశయమైనదికాదు. 6 భాషలు మాటలాడు 6 కోట్ల ప్రజలయొక్క విద్యాభివృద్ధి ఒక్క మద్రాసు విశ్వ విద్యాలయము వల్ల అనుకూలముగ కొనసాగదు. ముందు ఏర్పడు విశ్వ విద్యాలయములు భాషా విస్తీర్ణములు బట్టి ఏర్పాటగునని తోచుచున్నది.

* * *

విశ్వవిద్యాలయములు దేశ భాషల ద్వారా విద్యార్థులకు జ్ఞానము ప్రసాదింపవలసినదని చెప్ప నవసరములేదు. త్వరలోనే ఇట్టి విశ్వ విద్యాలయములు మన ఆంధ్రదేశమునకు లభించుదని నమ్ముచు అట్టి విశ్వ విద్యాలయములయొక్క పట్టభద్రులు ఇతర విశ్వ విద్యాలయములం ఈ కంటె ఉన్నతములుగ నుండనని తలంచుచున్నాను.

* * *

### జాబులు

ఆంధ్రపత్రిక-దినపత్రిక

ఆయ్యా,

ఈనెలారంభమునుండి వెడలుచున్న దిన పత్రికా కాలమును జూచి పరమానందమొందుచున్నాము. ఆంధ్ర దేశస్థుల కిట్టి ఆంధ్రోన్నతి మీ పత్రికా మూలముననే గదా ప్రసరించుటకు గలిగెను! ఆయనకు మీరాడు సంపాదకులకు పూర్వమే ప్రత్యేకాంధ్ర రాష్ట్రము దొక్క ముఖ్యావశ్యకమును గురించి ముచ్చటించుచు నదే వ్యాసములు ఆంధ్రపత్రిక ప్రకటించిన విధముగా అక్కడ పత్రిక విక్రయమగుచు నున్నదా? అక్కడ ప్రత్యేకించి ఆంధ్రులకు ప్రస్తావించి ఆమోదించుటకును, తుదకు గత పార్లమెంటు బావట్లలో ఆంధ్ర మహాసభా లూనుగా వ్యక్తమగుటకును వారమునందినములో రెండుమూడు పూర్వము కంటె మిక్కుటమగు యుత్సాహముతో బెజవాడలో జరుగబోవుటకును సాధ్యమయినది. ఈ మొదలగు వివిధ కారణములచే ఆంధ్ర పత్రికా మూలముననే ఆంధ్రులందఱ చరిత్రమం దొక నవీన యుగము ప్రారంభమయినది. నేను ఆంధ్రదేశము అంతయు ఆంధ్రపత్రికయందు విస్పష్టముగ ప్రతిఫలించుచుండుటచేతనే ఈపత్రికాధిరాజము "ఆంధ్రపత్రిక" యన్న సార్థక నామమును వహించింది. "ప్రజలకు విద్యావిభవర్ధిని గావించుటయే మా ముఖ్య అభిప్రాయము" అని తమ ఉద్దేశమును ప్రథమ సంచికలందు వ్యక్తపరచియున్నారు. తమ సంకల్ప మెంతవరకు నెరవేరినదో ప్రజలందు ని కీ ని కరతలామలకమగుచుండుటయే నిదుట వేరుగ దెలుప నవసరములేదు. ప్రస్తుత స్థితిగతుల ననుసరించి దినపత్రికలు సత్వరపుట దుర్భరమయ్యా శక్తి సామర్థ్యములను సరకుగానక తమ విధాయక కృత్యములను గావించుటకు ప్రధాన కర్తవ్యమని నేడు దినపత్రికలు నడుపుచుండుటయే తమరట్టి సత్యసంకల్పమును తోడనే ప్రచురించుచున్నారనుటకు సాక్షి. తమ యీ సంకల్పమును పూర్ణముగా నెరవేర్చి కృతార్థుల జేయుగాకతయని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాడను.

—రామానంద

* * *

## దేశీయ తంతీవార్తలు

### ప్లేగు రిపోర్టు

సింలా, ఏప్రిల్ 9:—హిందూదేశము ఏప్రిల్ 4 వ తేదితో సంతమయిందని, వారమందు 15,732 మందికి ప్లేగు రోగము తగిలి, 13,456 మంది చనిపోయారి. సంయుక్త రాష్ట్రములలో 5,369 మంది, పంజాబులో 3,102, బొంబాయిలో 718, బీహార్ రాష్ట్రములలో 3,651, వెస్టుబెంగాల్ 44, బంగాలులో 36, బర్మాలో 26 సరిహద్దు పరగణాలలో 23 గురునుచనిపోయినారు.

### పచ్చియప్ప పాఠశాల ఆంధ్ర భాషాభిరంజనీ సమాజము

1911 సంవత్సరము—ఆగస్టునెల 19 తేదినాడు స్థాపితమైన ఏ సమాజము యొక్క రజతోత్సవ సంవత్సరోత్సవము, 1914 సం ఏప్రిలునెల 8 వ తేదినాడు, మానినీయులు బి. యస్. శర్మ బి. ఏ. బి. ఎల్. గారి యాధ్యక్షతను జరిగెనను.



జెమిని-5 అంతరిక్షనౌక గడచిన ఆగస్టులో 160 మొదలు 280 కిలోమీటర్ల

## గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామసం. కార్తీక శు॥ త్రయోదశి 1965 నం. నవంబరు 7 ఆదివారం అది॥ త్రయోదశి: ఉ. 8—57; శేషం: ప. 3—9; వర్జ్యం లేదు.

1965 నం. నవంబరు 8 సోమవారం పాడ్యమి॥ చతుర్దశి: ఉ. 9—30; అర్ధరా: సా. 4—9; వర్జ్యం: ప. 11—59 మొదలు 1—9 వరకు; రా. 1—54: మొదలు 3—32 వరకు.

# ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకుటికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామసం. కార్తీక శు॥ త్రయోదశి
ఆదివారం

## యుద్ధ విరమణ: భద్రతా మండలి

—:o:—

ఒక మూల పాకిస్తాన్ తిరిగి "దుండగీండ్రను కాశ్మీర్‌లోనికి ఉరికించాలని అక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో సర్వసన్నాహాలు" చేస్తూ వుండగా ఆ సన్నాహాలను గురించి, ఇంకా ఇతరమైన ఉల్లంఘనలు, దాడుల గురించి ఎత్తులు వేస్తూ ఉండగా ఐక్యరాజ్యసమితిలో భద్రతామండలి ఇటు భారత్‌ను అటు పాకిస్తాన్‌ను కూడా తమ సాయుధులను సైనిక చర్యలు ఆపవలసిందిగా ఆదేశింపవలసిందని, యుద్ధ విరమణ ఏర్పాట్లు అమలులో సమితితో సర్వ విధాలుగా సహకరించవలసిందని కోరుతూ తీర్మానించింది. ఈ తీర్మానం ఇంతవరకు బాగానే ఉన్నదిగాని యుద్ధ విరమణ అనంతరం నుంచి పాకిస్తాన్ సాగిస్తూ వస్తున్న, సాగించడానికి ప్రయత్నిస్తున్న ఉల్లంఘనలను గమనించకపోవడంలో అర్థం కనిపించడం లేదు. సెప్టెంబర్ 23 న కుదిరిన యుద్ధ విరమణ ఏర్పాట్లు ఇంతవరకు సరిగ్గా అమలులోకి రాలేదంటే అందుకు పాకిస్తాన్ ఈ యుద్ధ విరమణ ప్రాంతం పొడుగునా సాగిస్తూ వస్తున్న ఉల్లంఘనలు, కొన్ని దోల్లచేస్తున్న ఆక్రమణ యత్నాలు కారణం అని వేరుగా చెప్పవలసిన పనిలేదు. ఈ విషయాన్ని ఒక విధంగా సమితి కార్యదర్శి కూడా గుర్తించారు. గాని అందుకు తగిన విధంగా దర్యాలు తీసుకోలేదు. ఇక్కడ మండలి ఏమి, మండలిసభ్యులలోకొందరు దేమను అనుసరిస్తున్న "సమబుద్ధి" విధానం ప్రతిబంధకం అవుతున్నది.

రెండు రాజ్యాల మధ్య తగాదా అంటూ వచ్చినప్పుడు దానిని తీర్చవలసిన బాధ్యత భద్రతా మండలియందు ఉన్నమాట నిజమే; ముఖ్యంగా ఆ రెండు రాజ్యాలు సమితిలో సభ్యత్వం కలిగి ఉన్నప్పుడు మండలియొక్క ఈ బాధ్యత మరీ గురుతరం. ఇప్పటి మండలి, మండలి సభ్యులు కూడా యదార్థ పరిస్థితులను గమనించి ఏ విధంగా వ్యవహరిస్తే ఈ తగాదా తీరిపోతుందో ఆలోచించవలసి ఉంది. అటువంటి ఆలోచనకు, కార్యవిధానానికి యుద్ధ విరమణ అనంతరం నెల రోజులుపైగా పట్టింది. ఇది జటిల సమస్యలను పరిష్కారం చేసే పద్ధతి అసి వ్యవహరించరు.

అందుకే ప్రధాన మంత్రి (శ్రీ శాస్త్రి), లోక సభలో మాట్లాడుతూ యుద్ధ విరమణను పాకిస్తాన్ ఉల్లంఘిస్తున్నంతకాలం బారతి దేశానికి ఎదురు దెబ్బ లేయడం కన్నా వేరు మార్గాంతరం లేదని వివేదం ఇయ్యవలసి వచ్చింది ఇప్పుడైనా మండలి ఆలస్యం లేకుండా యుద్ధ విరమణ ప్రాంతం వద్ద రోజురోజుకు తీవ్రం అవుతున్న పరిస్థితులను అర్థం చేసుకొని వ్యవహరించవలసిన అవసరం కనిపిస్తున్నది. ఇప్పుడు మండలి లంగీకరించిన తీర్మానంలో ఈ అదుర్దా, అందుకు తగిన చర్యలు కొన్ని పద్ధతులు గర్భితం అయి ఉన్నాయి. ముఖ్యంగా నాయుధుల ఉపసంహారాన్ని గురించి ఈ తీర్మానంలో కొత్త ఆలోచన ప్రవేశపెట్టబడింది. సమితి కార్యదర్శి అధికారం, నిర్వహించవలసిన భూమిక మొదలైనవి తిన్గింపబడినాయి.

భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలతో ఈ సాయుధుల ఉపసంహారం విషయం సమితి ప్రతినిధి ఒకరు చర్చిస్తారు. ఆయనతో కలిసి ఈ ఉభయ దేశాల ప్రభుత్వాలు ఈ సాయుధుల ఉపసంహారాన్ని గురించిన సవివరాన్ని తయారు చెయ్యవలసి ఉంటుంది అయితే ఆ ప్రతినిధి ఎవ్వరో మాత్రం తీర్మానంలో లేదు

ఈ తీర్మానంలో మరికొన్ని విశేషాలు కూడా వున్నాయి. ఇందులో రాజకీయ సమస్యల ప్రస్తావ్తి లేదు నెదర్లాండ్స్ ప్రతినిధి, అమెరికా ప్రతినిధి, ఇంకా మరికొందరు ఆ రాజకీయ సమస్యనుగురించి మాట్లాడినా. ఈ తీర్మానానికి సంబంధించినంత వరకువారిదైఖరులుఒకే విధంగా లేవు జోర్డాన్ దైఖరి ఒక విధంగాను, అమెరికా దైఖరి మరో విధంగాను ఉంది ఏమైనా మొత్తంమీద భారత, పాకిస్తాన్ తగాదా వ్యవహారంలో ముందు సంగతులు ముందు, తర్వాత సంగతులు తర్వాత అన్న ప్రధానసూత్రాన్ని ఈ తీర్మానం ద్వారా మండలి ఇప్పుడు గుర్తించింది. వేరు వేరు సమస్యలను కలగా పులగం చేసి వ్యవహారాన్ని నడిపించవలసిందని మొంచే కాని సాధ్యం కూలం కాదని గ్రహించింది అంతేగాక సమితి కార్యదర్శి పూర్వపు తీర్మానాలను వ్యాఖ్యానించడంలో వాడిన "సైన్యాలు" అన్న మాటే ఈ తీర్మానం గణ ఇవ్వలేదు. "సాయుధులు" అన్న మాటనే ఉపయోగించబడింది. ఈ తీర్మానం సందర్భంలో ఇంకో విషయాన్ని కూడా గుర్తించవలసి ఉంది.

ఇటీవల భారత్ పాకిస్తాన్ వివాదంపై మండలి లంగీకరించిన తీర్మానాలన్నీ ఏకగ్రీవంగా ఆమోదింపబడుతూ వచ్చాయి ముఖ్యంగా అగ్రరాజ్యాలమధ్య ఈ ఏకవాక్యత చెల్లుతూ వచ్చింది. ఇప్పుడు ఈ తీర్మానం సందర్భంలో ఆ ఏకగ్రీవత స్థితి తప్పిపోయింది ఇది ఇంకో విశేషం

ఇప్పుడు మండలి ఆమోదించిన ఈ తీర్మానంలో భారత దేశం పేర్కొంటూ వచ్చిన అంశాలు అనేకం చేర్చబడినాయి అందుకు భారత దేశం సంతృప్తిని చెందవచ్చు. అయితే పాకిస్తాన్ విదేశాంగ మంత్రి కూడా ఈ తీర్మానము తమకు అనుకూలంగా ఉన్నదంటున్నారు. ఇది ఒక మంచి విషయం. కాని ఇప్పుడు ముఖ్య విషయం ఈ తీర్మానాన్ని పాటించడం మొదలైన అంశాలు కాదు పాకిస్తాన్ ఉల్లంఘనలను, మరోదాడికి పాకిస్తాన్ చేస్తున్న సన్నాహాలను పరిశీలించి వాటి నివారణకు తగు దర్యలు అవలంబించడం ఇది తీవ్ర విషయం. సరిగ్గా వ్యవహరించక పోతే సమితిని భంగపరచే విషయం. అందుకే భారత ప్రధాని శ్రీ శాస్త్రి,పాకిస్తాన్ ఈ సన్నాహాలను గూర్చి పరిశీలన జరిపించవలసిందని సమితి కార్యదర్శిని కోరారు. అలాగా సమితిని అర్థించారు ప్రపంచంలో శాంతి సంరక్షణ బాధ్యతను కిలిగిన సమితి, సమితి ప్రధాన సంస్థ భద్రతామండలి ఈ విన్నపాన్ని ఆలకించి వ్యవహరించడం అవసరం. ఈ పని చేయని నాడు మండలి ఎన్ని తీర్మానాలు చేసినా అవి వాస్తవ స్థితిని గుర్తించనివై వృథా అయిపోతాయి.

## స్వరణ్‌సింగ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సమావేశాలు మొదట మండలి తలపెట్టి లక్ష్యానికి విరుద్ధంగా పాకిస్తాన్ కార్యాచరణ జరుగుతున్నదని ఆయన చెప్పారు.

"యుద్ధవిరమణను స్థిరీకరించి సేనల ఉపసంహరణ సమస్యపై చర్చలు ప్రారంభించడానికి కృషి చేయడం మండలి వెంటనే చేపట్టవలసిన బాధ్యత. ప్రయోజనం లేని రాజకీయ సమస్యపై చర్చకు మండలి ఆటంకపరచకుండా భారత్ వైఖరిని సమర్థించింది. నేను మండలి అధ్యక్షుడు, సభ్యులలో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ వారికి మన వైఖరిని వివరిస్తూ వచ్చాను. మండలి ఒత్తిడి తగలనంబట్టి, మండలి సభ్యులు మన వైఖరిని ప్రశంసించారనే నేను భావిస్తున్నాను.

శ్రీ సింగ్ ఇంకా ఇలా అన్నారు: "మొదటి నుంచీ కూడా పాకిస్తాన్ నాయకులు కాల్పుల విరమణ, సేనల ఉపసంహరణకు—18 సంవత్సరాల క్రితం జమ్మూ—కాశ్మీర్‌పై మొదటిసారి పాకిస్తాన్ దాడి చేయడం ద్వారా కల్పించిన రాజకీయ పరిష్కారానికి ముడిపెడుతున్నది.

ఈ రాష్ట్రాన్ని బలప్రయోగంద్వారా వశం కోవాలన్న తన యత్నాలు సమ్మయిన స్పష్టికే పాకిస్తాన్ తన ఉద్దేశాలు మార్చుకోలేదు. దురాక్రమణద్వారా తన లక్ష్యం నెరవేర్చుకోవడంలో పాకిస్తాన్ విఫలమైనప్పటికీ దురాక్రమణనుంచి ప్రపంచ ప్రజల దృష్టిని రాజకీయ సమస్య వైపు మరలించాలని యత్నిస్తున్నది. ఈ కారణంతోనే పాకిస్తాన్ మండలి సమావేశాన్ని కోరి కాశ్మీర్‌లో అంతరంగిక పరిస్థితిని ఘోరంగా చిత్రించాలని యత్నించింది.

"ఆగస్టు 5 వ తేదీ తర్వాత జరిగిన సంఘటనల వల్ల కాశ్మీర్‌లో ఏమి జరిగినా ఆ చర్యలన్ని పాక్ సాయుధ దుండగుల పనేనని విదితమైనది."

పాకిస్తాన్ ఈ దుండగుల చర్యలకు లనిది బాధ్యత కాదని తప్పుకోవాలని యత్నిస్తున్నది. వాస్తవానికి యుద్ధ విరమణ వారికి వర్తించదని పేర్కొంటూ, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న న్యాయసమ్మతమైన చర్యలపై తప్పుడు ఆరోపణలు చేయడం ద్వారా భద్రతా మండలిని తప్పుత్రోవ పట్టించాలని యత్నిస్తున్నది.

"కాశ్మీర్ రాష్ట్రంలో ఆంతరంగిక పరిస్థితికి సంబంధించినంతవరకు, భారత్‌లోని ఇతర రాష్ట్రాలలో వలెనే, అక్కడ కూడా ఎడాపెడా వోటింగ్ ప్రాతిపదికపై ఎన్నికైన ప్రభుత్వం కలదు.

"భద్రతామండలి వ్యవహారాలను భారత్ సార్వభౌమాధిపత్యంవైపు మరలించి కొట్టవచ్చినట్టు కనబడేటట్లు పాక్ ధురాక్రమణ నుంచిదృష్టిని మరల్చాలన్నది పాకిస్తాన్ ఉద్దేశం అయినందువల్ల మండలి చర్యలను భారత్ జవిహ్న క్రించడం కంటే గత్యంతరం లేకపోయింది.

"ఇటీవల జరిగిన భద్రతామండలి చర్చలలో భారత్ పాల్గొనకపోయినా అనంగల్పైన సమస్యలపై మండలి చర్చించినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తున్నది.

"1965 అక్టోబర్ 25 న పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేసిన ప్రకటన చాల పరుషంగాను, అనాగరికంగాను ఉన్నది. వివిధ దేశాలనుంచి భద్రతామండలి, దక్యరాజ్య సమితి అశించే క్రమశిక్షణ, గౌరవభావానికి విరుద్ధంగా ఉన్నది. అదే రీతిలో సమాధానం చెప్పే ఉద్దేశం నాకు లేదు. అయితే ఇటువంటి సందర్భంలోనే పాకిస్తాన్ నాయకులు సమస్యలలో ఉన్న వాస్తవమైన ఉద్దేశాలేమిటో వెల్లడవుతాయి. ఈ పాక్ నాయకులు కోరేది కాశ్మీరీల శ్రేయస్సు కాదు సైనిక బలాధిక్యతను సంపాదించాలన్న ఆశలు, నెరవేర్చుకోవాలనుకు యత్నించడం"

## భుట్టో ప్రకటన

యుద్ధ విరమణ అమలు, సేనల ఉపసంహరణకై భద్రతా మండలి ఆమోదించిన తీర్మానంపై పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో వ్యాఖ్యానిస్తూ, తాము పూర్తిగా సంతృప్తి చెందామని, కాశ్మీర్ సమస్యకు న్యాయబద్ధమైన శాంతియుతమైన పరిష్కారం సాధించే విషయంలో మండలి ప్రగతి సాధించిందన్న సంతృప్తితో తాను స్వదేశం వెడుతున్నానని అన్నారు.




## నగరవీధులకు నామకరణం

హైదరాబాదునగరం నిజాంవాబు పరిపాలించిన రోజులలోనూ, ఈనాడూ పోల్చిచూస్తే ఎటువంటి మార్పులు వచ్చిందీ పాఠులకు తెలిసినదే., ఈ రోజులలో విస్తీర్ణం లోనూ, జనసంఖ్య, రోడ్లు, ఇళ్లు, పరిశ్రమలు, పాఠశాలల సంఖ్య చాలా పరిమితంగా ఉండేది. కానీ, నేడు రోజుకు వేల సంఖ్యలో జనం జంట నగరాలకు వస్తున్నారు. తదనుగుణంగా, అనేకంగా భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, పరిశ్రమలు వెలుస్తున్నాయి. అలాగే విస్తీర్ణం పెరిగి, నగరం మహా వేగంగా పెద్దదై పోతున్నది. ఏమాత్రం స్థలం కనిపించినా కొని, నివాసగృహాలు కట్టుకుంటున్నారు అసంఖ్యాక జనం. అటువంటి పరిస్థితిలో, అవసరమయిన సౌకర్యాలు కనీసంగానైనా పాఠులకు లభించకపోవడం అత్యంత శోచనీయం.

ప్రస్తుతం నగరంలో ఏ విషయాన్ని పరిశీలించినా ఎంత అధ్వాన్నంగా ఉన్నదో నగరాభివృద్ధి పట్ల ఆసక్తి ఉన్న ప్రతివారికీగోచరిస్తుంది. నగరాన్ని తీర్చిదిద్దడానికి అన్ని అధికారాలు ఉన్న హైదరాబాదు నగర పురపాలక సంఘం మాత్రం 'ఘడియ తీరుబాటు లేదు—దమ్మిడీ ఆదాయంలేదు' అన్నట్టు కనిపిస్తూ ఉంటుం దెప్పుడూ !

నగరంలో వీధులపేర్లూ, ఇళ్ల నంబర్లు ప్రస్తుత విధానం ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో అందరికీ తెలుసు. సుమారుగా పది సంవత్సరాల నుంచి ప్రజలు ఏ వీధి, ఏ నంబరు భవనం ఎక్కడ ఉంటాయో అర్థంకాక చెప్పరాని బాధల ననుభవిస్తున్నారు. ఎక్కడినుంచి వెడితే ఏ ఒడ్డు చేరుతారో ఎవరూ చెప్పలేరు.

ఇక, తంతి తపాలా శాఖవారి బాధలు వర్ణనాతీతం. వారి దైనందిన కార్యక్రమాలకు ఈ సమస్య ఒక పెద్ద ప్రతిబంధకంగా తయారయిన మాట కూడా వాస్తవమే. ఈ శాఖ అధికారులు సుమారు ఆరేడు వందల తపాలాలనుంచే పురపాలక సంఘంతో ఈ సమస్య పరిష్కరించవలసిందిగా మొరపెట్టుకుంటున్నారు. కానీ 'చెవిటివానిముందు శంఖారవం' విధంగా ఫలితం ఏమీ కనుపించలేదు. కార్పొరేషన్ సమావేశాలలో కూడా ఇటీవల వరకు దీనిని గురించే ఉలుకు పలుకు లేక పోవడం విచారకరం. అసలు కార్పొరేషన్ సమావేశాలలో ఏ విషయాన్నయినా చర్చకు తీసుకోవడమే కష్టం. ఒకవేళ అలా జరిగినా సమైక్య అంగీకారానికి రావడం మరింత కష్టం. ఒక్కొక్క సభ్యుడికి ఒక్కొక్క అభిప్రాయం. ఎవరి దారి వారిది ! ఫలితమేమిటంటే ఒక్కొక్క సమస్యను సంవత్సరాలపాటు చర్చిస్తూ ఉంటారు లూ నగర పాలకులు. పుష్కరాని కొక నిర్ణయం తీసుకొనే కార్పొరేషన్ ఎట్టకేలకు ఇటీవలే పురవీధులకు పేర్లు పెట్టాలని నిర్ణయించింది. అయితే కేవలం వీధిపేరు తెలిపే బోర్డు మాత్రం వీధి మొగదలలో నిలబెడతారట. కొందరు వ్రస్తి ఎలుకను పట్టినట్లు ఇన్ని సంవత్సరాలకు తీసుకొనవలసిన చర్య ఇదేనా ? అసలు ఏ వీధి ఎక్కడ మొదలై ఎక్కడ అంత మవుతుందో కార్పొరేషన్ అధికారులకయినా కనీసం తెలుసునా ? లేక, వారికి తెలుసు గనుక సామాన్య ప్రజలకు కూడా అర్థమవుతుందని వారు భావిస్తున్నారా ? ప్రస్తుత సమస్యా పరిష్కారానికి ఈ చర్య ఇసుమంతయినా తోడ్పడనున్నది నిస్సందేహం. అందువల్ల ముందుగా ప్రస్తుతం ఉన్న ఇళ్ల నంబర్ల విధానంతోనే మార్పు అవసరం. మిగిలినవన్నీ దీనికి అనుబంధ సమస్యలే గాని మరేమీ కాదు. నంబర్లలో ఉండే అడ్డ గీతలు, నిలువుగీతలు, వీటికి తోడు మరికొన్ని విచిత్రమయిన పంథాలు ఏర్పడి అంతా గజిబిజిగా తయారయి, ప్రతి ఒక్కరికీ విసుగు పుట్టిస్తున్నది. చాంతాడంత ఉండే ఈ నంబర్లను తగ్గించి, వాటి మధ్యన ఉండే గీతలు తొలగించి చిన్నచిన్న పంథాలు వరుస క్రమములో ఇంటింటికీ కేటాయిస్తే పరిస్థితి మెరుగవుతుంది..

వీధిపేరు, ఆ వీధి మొదటి చివరి ఇంటి నంబర్లను పేర్కొనే బోర్డులను వీధి మొగదలలో పెట్టాలి. ఇదే అభిప్రాయాన్ని తంతి తపాలాశాఖ అధికారి ఒకరు కూడా వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న అయోమయ పరిస్థితి మద్రాసు, బొంబాయి, కలకత్తా వంటి పెద్ద పట్టణాలలో లేదు. అక్కడ ప్రజలకు బోధపడేవిధంగా ఉండే వీధిపేర్లు, ఇళ్ల నంబర్లు సూదిరిగా ఇక్కడ కూడా అవసరమనీ ఆయన చెప్పారు. కార్పొరేషన్ చేపట్టిన ప్రస్తుత ఏర్పాటు తమ శాఖకు ఏవిధంగాను ప్రయోజనకరం కాదనీ, వీధి ఏ ఇంటితో ప్రారంభమై ఎక్కడ ముగుస్తుందో ఎప్పటికప్పుడు బోర్డులపై పేర్కొనడం అవసరమని ఆయన వాక్కి చెప్పారు. అయితే, అసలు సమస్యను కార్పొరేషన్ ఇన్ని సంవత్సరాల కయినా గుర్తించింది గనుక క్రమేణా పరిస్థితి మెరుగు కాగలదని ఆశిస్తున్నా మన్నారాయన.

ఈ సమస్యలను కూలంకషంగా చర్చించుకొని, విస్తృత ప్రణాళిక నొకదానిని రూపొందిస్తే, పరిష్కారాన్ని సాధించవచ్చు కాని, ఎక్కడిదక్కడ ఉండే ఇల్లలుక్కుంటే ఏమీ లాభంలేదు. పాత బస్తీ, సుల్తాన్ బజారు, ఉస్మాన్‌గంజ, సికింద్రాబాదులో అనేక ప్రాంతాలలో—వ ఖ్యంగా—ప్రజలను హింస పెడుతున్నది ఈ వీధుల పేర్లు, ఇళ్ల నంబర్లు సమస్య. సకాలంలో జాబులు అందక పాఠులు, అందిందలికి రదీలా బట్రాలులు సరిమత సవుతున్నారని కార్పొరేషన్ ఇంకా గ్రహించలేదా ? ఏమయినాసికి ఉత్తరాలు, టెలిగ్రాములు అందడంలేదని తపాలాశాఖ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుల సంఖ్య అయినా ఏలోజు కారోజు తెలుసుకుంటూ ఉంటే కాల్పొరేషన్‌కు కనుమిన్ను కాగలదేమో! ఏమయినా ప్రస్తుతం ప్రారంభించిన పనితో సమస్య పూర్తిగా పరిష్కారం కాదని చెప్పనవ్వు.

వీధులకు నామకరణం నామమాత్రంగా లేకుండా, సలుగురికీ తెలిసేవిధంగా చేస్తారని, ఆశిద్దాం.

-సుందరం]

## యుద్ధవిరమణ, ఉపసంహారణ మండలి తక్షణ కర్తవ్యం

### భద్రతా మండలి చర్చలలో రష్యాస్పష్టీకరణ : తీర్మానం భారత్‌కు అనుకూలం

ఐక్యరాజ్యసమితి నవంబర్ 6: భారత్‌పాక్ సమస్యపై భద్రతా మండలిలో ఐదు దేశాలవారు ప్రవేశపెట్టిన తీర్మానం వోటింగ్‌లో తాము పాల్గొనక పోవటానికి గల కారణాలను వివరిస్తూ "యుద్ధ విరమణ, ఆగస్టు 5 నాటి స్థానాలకు సేనల ఉపసంహరణ పూర్తిగా అమలు జరిగేలా కట్టు దిట్టాలు చేయటమే ప్రస్తుతం భద్రతా మండలి కర్తవ్యం" అని సోవియెట్ ప్రతినిధి ఫెడరింకో వివరించారు.

"భారత్, పాక్ ప్రజల శ్రేయస్సు, ఆ రెండు రాజ్యాల మధ్య శాంతిసాధన దృష్ట్యా తాము పైన పేర్కొన్న వైఖరినే పాటిస్తామని." ఆయన వివరించారు.

సెప్టెంబర్ 20 నాటి తీర్మానం అమలుకై సిద్ధంగా నియామకం, తత్సంబంధమైన ఖర్చులకు నిధుల సేకరణం అనే విషయంతో సమితి కార్యదర్శి గైకొన్న చర్యలు సమితి ప్రణాళికకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన వివరించాలు.

తీర్మానం రూపొందించే దశలో కూడా, దానిలో రాజకీయ చర్యల ప్రస్తావన చేర్చాలని సూచించారు, రష్యాలు తీవ్రంగా ప్రతిఘటించాయి.

సెప్టెంబర్ 20 నాటి తీర్మానాన్ని పునరుద్ఘాటించటాన్ని తాము అంగీకరిస్తాము కాని అందలి అంశాల క్రమాన్ని తారుమారు చేయటానికి సహకరించబోమని అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ స్పష్టంగా చెప్పివేశారు. పూర్వపు తీర్మానాన్ని పునరుదాటిస్తున్నట్లు, ప్రస్తుత తీర్మానం పేర్కొన్నప్పటికీ, అందులో మొదటి పేరాలోని అంశాల అమలుకు సహకరించవలసిందిగా భారత్—పాకిస్తాన్‌లకు విజ్ఞప్తి చేయటం గమనార్హం.

సేనల ఉపసంహరణ, రాజకీయ సమస్య రెండింటిని ఒకసారిగా పరిష్కారించేందుకై యత్నించమందుకు తీర్మానంపై తాము వోటు చేయటం లేదని జోర్డాన్ ప్రకటించింది.

తీర్మానానికి అనుకూలంగా వోటు చేస్తున్నా కొన్ని అంశాలపై తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు ఫ్రాన్స్ తెలిపింది.

అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ తీర్మానం ఉభయ పక్షాలకు న్యాయంకూర్చేదీ ఉన్నదని సమర్థించారు.

అమెరికా, నెదర్లాండ్స్ ప్రతినిధుల ధోరణి భారత ప్రతినిధి వర్గానికి నిరుత్సాహం కలిగించింది.బయటలోజం క్రితం పత్రికా ప్రతినిధులు గోష్ఠిలో చెప్పిన విషయాలేవీ గోల్డ్‌బర్గ్ పేర్కొనలేదు. ఆ గోష్ఠి భారత పత్రికలు, ప్రధాని శ్రీ శాస్త్రి సైతం ప్రశంసించటం జరిగింది. అయితే భద్రతా మండలి చర్చలలో మాత్రం పాక్ అనుకూల ధోరణినే కొనసాగించాలని అమెరికా నిర్ణయించు కొన్నట్లు కనిపిస్తున్నది.

మొత్తంమీద తీర్మానంలోభారత్‌కి వ్యతిరేకమైనవిషయాలేవీలేవు. అంతేకాక భారత్‌తో (పాకిస్తాన్‌తో కూడా) సంప్రతించి, ప్రతినిధిగా సేనల ఉపసంహరణ చర్చలో పాల్గొనే వ్యక్తిని నియమించాలని తీర్మానం కోరటం హర్షదాయకం. సమితి కార్యదర్శి పాలపాటునకు ఈ తీర్మానం సరిదిద్దుతున్నది.

బ్రెజిల్ పూర్వంవలె తటస్థ దేశం కాదు. ప్రస్తుతం అమెరికా పలుకుబడిలోని సేనా సేల పాలనలో ఉండటం, భారత్‌కు వ్యతిరేకమైన సోవ్యుగర్‌లో వన్నిహితంగా ఉండటం వల్ల ఆ దేశానికి చెందిన వ్యక్తిని సమితి ప్రతినిధిగా ఉథాంట్ నూచిస్తున్నప్పటికీ భారత్ అంగీకరించనవసరంలేదు.

## కూరగాయల ఉద్యమం

(1 వ పేజీ తరువాయి)

చేశారు'. అన్నారు. "వారి గృహనిర్మాణంలో పూల మొక్కలకు బదులు కూరగాయలు వేయించారు. అన్నారు." వారి పరిసరాలలో కూడా అభివృద్ధిలను విడనాడి బంగారు బాటన్ను తీసుకున్నందుకు ఆ దంపతుల నిర్ణయాన్ని ప్రశంసించారు.

శ్రీ సుబ్బారెడ్డి తమ ప్రసంగంలో పట్టణ ప్రజలు ముఖ్యంగా ఈ ఉద్యమాన్ని నిర్వహించాలి అన్నారు. తమ గృహాలలో ఉన్న ఖాళీ స్థలం అంతా సద్వినియోగం చేయాలన్నారు. అయితే పూల మొక్కలన్నీ పీకివేసి కాయకూరలు పండించాలన్న తీవ్రవాదాన్ని తాము అంగీకరించమన్నారు. కేవలం ఆహారంకోసమే మనం జీవించటంలేదు. అహార మున్నంతవరాతన మనం సంతృప్తి పడము అన్నారు. సౌందర్యం కూడ సుఖ జీవనానికి అవసరమే అన్నారు.

ఆహార ధాన్యాల పంపిణీ విషయం ప్రస్తావించి శ్రీ సుబ్బారెడ్డి లూ గోజు కాకపోతే మరో రోజు ఆహార ధాన్యాల పంపిణీజూపాత్తు జాతీయం చేయటం తప్పదు. అని ప్రకటించారు. లేక పోతే ఆహార కొరత తీర్చలేం అన్నారు. అందుకు మిల్లర్లు వ్యాపారస్తులు ఇప్పటినుండి తయారు కావాలి అన్నారు. తరువాత మిల్లర్లని నిరాధారంగా చేశారు అనుకోని లాభం లేదన్నారు. ఆహార ఉత్పత్తి, జనాభా తగ్గింపు లూ రెండు అతి ప్రధాన అంశాలు అన్నారు. ఒకరు చేసే వృత్తిని బట్టి వారికి ఆహారం లభించాలి అన్నారు. అన్నం అరగనివారు అన్నం తగ్గించి ఆరోగ్యం పెంపొందించుకొని ఆకలి ఎక్కువగా ఉన్న కాయకష్టం చేసేవారికి లభించేయాలి. అని సూచించారు. ప్రజలు ప్రభుత్వం ఒకటే. ప్రజలు సహకరించండి ప్రభుత్వం ఏమీ చేయలేదు. నబ్బటి తీసుకొని ప్రయోజనాలు ఖర్చులకు వాడుకుంటున్నారు. ఈ విధంగా ప్రజలు తమ ప్రభుత్వాన్ని మోసం చేస్తూంటే దేశానికి ఏమి లాభం అని ప్రశ్నించారు. మేలురకంవిత్తనాల సప్లయ్ విషయం ప్రస్తావించి ప్రభుత్వం విత్తనాలఉత్పత్తి చేయటం లేదు. రైతులనుండి కొని అమ్ముతున్నది. బాగా లేదంటున్నారు. అందుకనే ప్రభుత్వం 100 యకరాలకు మించి ఉన్న ప్రభుత్వ స్థలాలన్ని "ఫారం" లుగా రూపొందించాలని సంకల్పించిందని ప్రకటించారు.

## పాలకర్తికి ఏడాది శిక్ష

ఒంగోలు, నవంబర్ 6: నీరు రకపు పాలు కల్తీ చేసి పోలీసులను చర్యకు పురికొల్పారు అని వ్యాపారి లక్షిమీ నారాయణ మున్సిపల్ చైర్మన్ శ్రీ వై. సి. కుటుంబరావుగారు ఒక సంవత్సరం శిక్ష, లక్ష్య పది రూపాయల జరిమానా విధించారు. అపీల్ స్పెషల్ జడ్జి శ్రీ కె. రాధాకృష్ణ మూర్తి ఇటీవలే సంఘం తరపున దేవి దాఖలు చేశారు. శ్రీ ఎల్. రామలింగయ్యగారు ప్రాసిక్యూటర్‌తరపున కోర్టులో పనిచేశారు. (స్వ.వి.)

## ఆరణాపండు 20 రూపాయలు

### రక్షణ నిధికి పేదల పాటలో పలికిన ధర

ఒంగోలు, నవంబరు 6—సి. వి. ఆర్. హైస్కూలులో రక్షణ నిధి వసూలు సందర్భంలో ఒక ఆరణా పండు వేలంపాటలో 20 రూపాయల ధర పలికింది. స్కూలు విద్యార్థులు మరి 515 రూపాయలు రక్షణ నిధికి ఇచ్చారు. నిధి సేకరణలో పేదల పాటకు పెట్టబడినదిగాను పేర్కొనుచుండి విద్యార్థులు తమ పాకెట్ మనీలు ఇచ్చారు. ఈ సభలో పాల్గొన్న వారందరూ స్కూలు విద్యార్థులే. (స్వ.వి.)

## యుద్ధవిరమణ, ఉపసంహారణ మండలి తక్షణ కర్తవ్యం

### భద్రతా మండలి చర్చలలో రష్యాస్పష్టీకరణ : తీర్మానం భారత్‌కు అనుకూలం

ఐక్యరాజ్యసమితి నవంబర్ 6: భారత్‌పాక్ సమస్యపై భద్రతా మండలిలో ఐదు దేశాలవారు ప్రవేశపెట్టిన తీర్మానం వోటింగ్‌లో తాము పాల్గొనక పోవటానికి గల కారణాలను వివరిస్తూ "యుద్ధ విరమణ, ఆగస్టు 5 నాటి స్థానాలకు సేనల ఉపసంహరణ పూర్తిగా అమలు జరిగేలా కట్టు దిట్టాలు చేయటమే ప్రస్తుతం భద్రతా మండలి కర్తవ్యం" అని సోవియెట్ ప్రతినిధి ఫెడరింకో వివరించారు.

"భారత్, పాక్ ప్రజల శ్రేయస్సు, ఆ రెండు రాజ్యాల మధ్య శాంతిసాధన దృష్ట్యా తాము పైన పేర్కొన్న వైఖరినే పాటిస్తామని." ఆయన వివరించారు.

సెప్టెంబర్ 20 నాటి తీర్మానం అమలుకై సిద్ధంగా నియామకం, తత్సంబంధమైన ఖర్చులకు నిధుల సేకరణం అనే విషయంతో సమితి కార్యదర్శి గైకొన్న చర్యలు సమితి ప్రణాళికకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన వివరించాలు.

తీర్మానం రూపొందించే దశలో కూడా, దానిలో రాజకీయ చర్యల ప్రస్తావన చేర్చాలని సూచించారు, రష్యాలు తీవ్రంగా ప్రతిఘటించాయి.

సెప్టెంబర్ 20 నాటి తీర్మానాన్ని పునరుద్ఘాటించటాన్ని తాము అంగీకరిస్తాము కాని అందలి అంశాల క్రమాన్ని తారుమారు చేయటానికి సహకరించబోమని అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ స్పష్టంగా చెప్పివేశారు. పూర్వపు తీర్మానాన్ని పునరుదాటిస్తున్నట్లు, ప్రస్తుత తీర్మానం పేర్కొన్నప్పటికీ, అందులో మొదటి పేరాలోని అంశాల అమలుకు సహకరించవలసిందిగా భారత్—పాకిస్తాన్‌లకు విజ్ఞప్తి చేయటం గమనార్హం.

సేనల ఉపసంహరణ, రాజకీయ సమస్య రెండింటిని ఒకసారిగా పరిష్కారించేందుకై యత్నించమందుకు తీర్మానంపై తాము వోటు చేయటం లేదని జోర్డాన్ ప్రకటించింది.

తీర్మానానికి అనుకూలంగా వోటు చేస్తున్నా కొన్ని అంశాలపై తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు ఫ్రాన్స్ తెలిపింది.

అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ తీర్మానం ఉభయ పక్షాలకు న్యాయంకూర్చేదీ ఉన్నదని సమర్థించారు.

అమెరికా, నెదర్లాండ్స్ ప్రతినిధుల ధోరణి భారత ప్రతినిధి వర్గానికి నిరుత్సాహం కలిగించింది.బయటలోజం క్రితం పత్రికా ప్రత

# రైల్వేసర్వీస్ కమిషన్, మద్రాసు

## ఎంప్లాయిమెంటు నోటీసు No 12/65/12/6

ఈ క్రింద తెలుపబడిన కేటగిరీలలోని ఉద్యోగముల ఖాళీలకు నిర్ణీత ఫారములలో దరఖాస్తులు తేది 6—12—65 సాయంత్రము 5—30 గంటలవరకు (అండమాన్ మరియు నికోబార్ దీవులందు నివసించువారి నుండి 21—12—65 తేదీ వరకు) కోరబడుచున్నవి.

### గ్రూప్ — "ఎ"

### దక్షిణ రైల్వే

కేటగిరి I—శానిటరీ ఇన్‌స్పెక్టరు— స్కేలు. రు. 130—212. ఖాళీలు—3. వయస్సు: 18 మరియు 25 యేండ్ల మధ్య (అనగా అభ్యర్థులు 2—12—1940తేదికిముందుగాను, 1—12—1947 తేదికి దరిమిలాను జన్మించి యుండరాదు) అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసై వుండవలెను. మరియు గుర్తింపబడిన సంస్థనుండి జారీచేయబడిన శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ సర్టిఫికేటు/డిప్లమా పొందియుండవలెను. మునిసిపాలిటీలు, లోకల్ బోర్డులు లేక ఆర్మీయందు పనిచేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

కేటగిరి II—సబ్—ఇన్‌స్పెక్టర్ (గ్రేడ్ II (కేడెట్). స్కేలు: రు. 130—212. స్టయిఫెండ్: శిక్షణకాలము 12 నెలలో నెలకు రు. 130/—). ఖాళీలు—9. (షెడ్యూల్డు కులములకు 1 ఖాళీ) వయస్సు: 19 మరియు 24 యేండ్ల మధ్య (అనగా అభ్యర్థులు 2—12—1941 తేదికి ముందుగాను 1—12—1946 తేదికి దరిమిలాను జన్మించి యుండరాదు) 5 వ పార్గ్రాఫులోని (బి) (సి) (ఇ) అయిటమ్‌ల క్రింద వయో పరిమితి పొడిగింపులు పొందదగిన అభ్యర్థులకు, తేది 1—12—1965 నాటికి 30 యేండ్ల వరకు మాత్రమే, పొందుటకు అర్హత గలదు. అర్హతలు: ఇంటర్మీడియట్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణత. (i) ఎస్. సి. సి. లేక దానికి సంబంధించిన శిక్షణ (ii) ఆటలు, పోటీలు వ్యాయామమునందు ప్రావీణ్యము పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. కనీసపు శరీర పరిమాణములు: ఎత్తు 5'—6" ఛాతీ కొలత విస్తరించినపుడు 32". శిక్షణ: ఎన్నుకొనబడిన అభ్యర్థులు పశ్చిమ రైల్వేమీది బుల్సారునందు 9 నెలలు శిక్షణ పొందవలెను. ఆటుపైన దక్షిణ రైల్వేలో ఎచ్చటనైననూ 3 నెలలు ప్రాక్టికల్ శిక్షణ పొందవలెను. ఈవిధముగా శిక్షణ విజయవంతమైన తర్వాత పీరు రు. 130—212 స్కేలులో ((గ్రేడ్ II) సబ్—ఇన్‌స్పెక్టరులుగా నియమింపబడుదురు.

### ఇంటెగ్రల్ కోచ్ ఫాక్టరీ

కేటగిరి నెం. III—డిజైన్ అసిస్టెంట్ (పెయింటింగ్): స్కేలు: రూ. 205—380. (2 యేండ్ల శిక్షణ కాలములో రూ. 150—5—155 స్కేలులో నెల ఒకటికి రూ. 150/— వంతున స్టయిఫెండు యివ్వబడును.) ఖాళీలు—2. (షెడ్యూల్డు కులములకు ఒక ఖాళీ కేటాయింపబడినది.) వయస్సు: 18 మరియు 28 యేండ్ల మధ్య (అనగా అభ్యర్థులు 2—12—1937 తేదికి ముందుగాను, 1—12—1947 తేదికి దరిమిలాను జన్మించి యుండరాదు. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణత మరియు మెకానికల్ లేక ఎలక్ట్రికల్ లేక ఆటో మొబైల్ ఇంజనీరింగునందు డిప్లమా. డిజైన్ పనులందు అనుభవమున్న అభ్యర్థులకు ప్రత్యేకత చూపబడును. శిక్షణ విజయవంతముగా పూర్తి అయిన తరువాత ఖాళీలు ఉన్నంతవరకు అభ్యర్థులను డిజైను అసిస్టెంట్లుగా రు. 205—380 స్కేలులో నియమించెదరు.

### గ్రూప్ — "బి"

### దక్షిణ రైల్వే

| కేటగిరి మరియు జీతము స్కేలు | ఖాళీల మొత్తము | | విభాగములు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | మూరు | బందరు | జీడిపుడి | మద్రాసు | తిరువణ్ణామలై | పుదుక్కోట్ | పలకాట్ | శిక్షణ కాలం నెలలు |
| [illegible] రు. 130—125 | 45 | షె.కు. | — | — | 3 | 2 | 2 | 2 | — | 3 |
| | | షె.తె. | — | — | 1 | 1 | 1 | 1 | — | |
| | | ఇ.కు. | — | — | 11 | 7 | 7 | 7 | — | |
| [illegible] | 5 | షె.కు. | 2 | — | — | — | — | — | — | 3 |
| | | ఇ.కు. | 3 | — | — | — | — | — | — | |
| | | ఇ.కు. | — | — | — | — | — | — | — | |
| [illegible] టిక్కెట్ కలెక్టరు రు. 110—180 | 38 | షె.కు. | 2 | — | — | — | — | 3 | — | 3 |
| | | షె.తె. | 2 | — | — | — | — | — | — | |
| | | ఇ.కు. | 11 | 5 | — | — | — | 15 | — | |
| [illegible] | | షె.కు. | — | — | — | 1 | — | — | 3 | 4 |
| [illegible] క్లర్కు రు. 110—200 | 20 | షె.తె. | — | — | — | 1 | — | — | 1 | |
| | | ఇ.కు. | — | — | — | 2 | — | — | 12 | |

గమనిక: షె.కు. — షెడ్యూల్డు కులములు, షె. తె. — షెడ్యూల్డు తెగలు, ఇ. కు. — ఇతర కులములవారు.

స్టయిఫెండు: శిక్షణకాలములో iv వ కేటిగరికి నెలకు రూ. 130/—లున్నూ, v నుండి ii కేటిగరీలవరకు నెలకు రూ. 110/ లున్నూ ఇవ్వబడును. అర్హతలు: ఈ గ్రూపుకు చెందిన కేటిగరీలన్నింటికి అనగా iv నుండి vii వరకు) మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఇంగ్లీషు ఒక సబ్జక్టుగ చదివి ఉత్తీర్ణులై యుండవలెను. వయస్సు: i) కేటిగరి iv: 18 మరియు 25 యేండ్ల మధ్య (అనగా 2—12—40 తేదీకిముందు కాదు, 1—12—47 తేదికి దరిమిలాను జన్మించి యుండరాదు.) (బి) కేటిగరి v. vi మరియు vii లకు: 18 మరియు 21 యేండ్ల మధ్య (అనగా అభ్యర్థులు 2—12—44 తేదికి ముందుగాను 1—12—47 తేదికి దరిమిలాను జన్మించి యుండరాదు) ఇతర వివరములు: iv మరియు v కేటిగరీలకు చెందిన అభ్యర్థులు మిక్కిలి చురుకుదనము విచక్షణాశక్తి, జ్ఞాపకశక్తి, నేర్పు, ఆకర్షణ, నిజాయితీతనము కలిగియుండవలెను. ఆటలు, పోటీలు మరియు వ్యాయామమునందు ప్రావీణ్యము కూడా గుర్తింపబడును. vii వ కేటిగరి అభ్యర్థులు చక్కనిదమ్మార్తీ కలిగియుండవలెను. మరియు శ్రీ vii వ కేటిగరీ ఎన్నుకొనబడిన అభ్యర్థులు రూ. 300/— రొక్కము సెక్యూరిటీ డిపాజిటుగా కట్టవలెను. iv వ కేటిగరి అభ్యర్థులు కంటి అద్దములు లేకుండా సాధారణ చూపు కలిగియుండవలెను.

### గ్రూప్ — "సి"

### దక్షిణ రైల్వే

కేటిగరి viii: టైపిస్టు సిస్టులర్స్: స్కేలు: రూ. 110—200. (శిక్షణ కాలము 9 నెలలో నెలకు రూ. 110/— వంతున స్టయిఫెండు) ఖాళీలు: 23. మద్రాసు—5, గుంతకల్—4, పెరంబూరు—2, మధురై—4, తిరుచిరాపల్లి—6. (షెడ్యూల్డు కులములకు ఒకటి). ఒలవకోట్—2 (షెడ్యూల్డు తెగలకు ఒకటి.) వయస్సు: 18 మరియు 25 యేండ్ల మధ్య (అనగా అభ్యర్థులు 2—12—40 తేదికి ముందుగాను, 1—12—47 తేదికి దరిమిలాను జన్మించి యుండరాదు.) అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణత మరియు అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఇంగ్లీషులో కనీసము 40% మార్కులు పొందియుండవలెను. పి.యు.సి. మరియు ఇట్టి హెచ్చువిద్యార్హతలు కలిగియున్న అభ్యర్థులకున్నూ మరియు ఎస్.సి. / ఎస్. టి. వర్గములకు చెందిన అభ్యర్థులకున్నూ పై నిబంధన వర్తించదు. ఎస్. సి./ఎస్. టి. అభ్యర్థులు ఇంగ్లీషు ఒక సబ్జెక్టుగా చదివి మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులైన చాలును. ఇతర నిబంధనలు: ప్రభుత్వముచే ఆమోదింపబడిన సంస్థలనుండి టైపు నేర్చుటకు, అందుకొనుటకు శిక్షణ పొందిన సర్టిఫికేట్లు పొందియున్న అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. ఉద్యోగములో చేరిన తరువాత ఒక యేడాది గడచిన తరువాతను మరియు 2 యేండ్ల సర్వీసు పూర్తియగులోపునాను హిందీమోర్స్‌నందు శిక్షణ పొందవలెను. పై నియమమునకు అభ్యర్థులకు హిందీయందు ప్రాథమిక ప్రవేశము ఉండవలెను. హిందీ [illegible] తంతముగా శిక్షణ పొందినమీదనే వారికి ఉద్యోగమునందు భాగము చేయుటకు వగైరాలు ఆధారపడియున్నవి.

[illegible] కాబడిన అభ్యర్థులు ఆమలులోవున్న నిబంధనల ప్రకారము అలవెన్సులు [illegible]

[illegible] ఖాళీల సంఖ్య తాత్కాలికము అవసరమునుబట్టి యిటి మారు [illegible]

[illegible] టర్యూలకు పిలువబడిన ఎస్.సి./ఎస్.టి. అభ్యర్థులకు ఉచిత రైల్వే [illegible] మరియు 1964 జనవరి 1వ తేదీన, ఆటుపైన తూర్పు పాకిస్తాన్ [illegible] వచ్చిన నిపత్తైన నిరుద్యోగులకు క్రింది తెలిసిన 5 వ పేరా [illegible] రైల్వే పాసులు యివ్వబడును.

[illegible] పరిమితి సడలింపులు: (ఎ) 5 యేండ్ల వరకు (i) షెడ్యూల్డు [illegible] అభ్యర్థులకున్ను మరియు (ii) భారతదేశములోని మాజీ ఫ్రెంచి [illegible] అనగా లోగడ (ఫ్రెంచి స్థావరమైన చంద్రనాగూరు మినహా [illegible] పాండిచేరీ, కారైకాల్, యానాము మరియు పుదుచ్చేరి) ఫ్రెంచిభాషలో విద్య [illegible] సభ్యసిస్తున్న వారికున్ను, మరియు ఫ్రెంచి స్థావరములలో వుంటూ, చిన్నప్పుడు ఫ్రెంచిభాషలో చదువు సాగించి, ఆయిన్నూ యితర పరీక్షలు ఫ్రెంచి భాషలోగాక, యితర భాషల్లో పరీక్ష అయిన (అ ఫ్రాంచు నివాసులైన) వారికున్ను, (బి) రిజర్వ్‌డులకు 40 సం. వరకున్ను, (సి) వార్‌సర్వీస్ అభ్యర్థులకు వారి యుద్ధకాలపు సర్వీసు మరియు ఆ తర్వాత చేసిన మిలిటరీ, సర్వీసు కాలము వీరికు గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజిస్ట్రేట్లనుండి సర్టిఫికేటు తెచ్చిన వీడల సడలింపబడును. (డి) 3 ఏండ్ల వరకు (i) భారత పౌరులుగా వుంటూ, సిలోన్ నుండి తరలి వచ్చిన వారికి, సిలోన్‌నందలి ఇండియా హైకమిషన్ ఆఫీసునుండి సర్టిఫికేటు దాఖలు పరచిన పొడిగింపబడును. (ii) ఇండియాలో హాజీ పోర్టుగను స్థావరములైన గోవా, దామన్, దయ్యూ నివాసులకును, (iii) భారత పౌరులుగావుంటూ, తూర్పు ఆఫ్రికాకుచెందిన కెన్యా టాంగనికా, ఉగాండ మరియు జాంజిబార్ దేశములనుండి, ఆయా దేశములలోని రాజ్యాంగ మార్పులు మూలంగా, ఇండియాకు వచ్చినవారికి (ఆ దేశములలో 12వ్వ మెంటు సర్వీసులలో నుండినవారితోసహా) ప్రస్తుతము తాము నివసించు ప్రాంతమునకు చెందిన డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ వద్దనుండి సర్టిఫికేటు దాఖలు చేసిన యెడల పొడిగింపబడును. (ఇ) తూర్పు పాకిస్తానునుండి 1 జనవరి 1964 తరువాత భారతదేశమునకు కాందిశీకులుగ వచ్చినవారికి 45 సం.ల వరకున్ను, మరియు అటువంటి కాందిశీకులలో షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగల వారికి ఆ విషయముగా దండకారణ్య ప్రాజెక్టు ట్రాన్సిస్ సెంటర్లు లేక వివిధ జిల్లాల రిలీఫ్ కాంపులయొక్క కాంప్ కమాండెంట్లనుండి గాని లేక ప్రస్తుతము అభ్యర్థులు నివసించుచున్న ప్రాంతపు జిల్లా మేజిస్ట్రేట్ల వద్దనుండి సర్టిఫికేటు దాఖలు చేసిన యెడల 50 యేండ్లవరకు (ఎఫ్) ప్రస్తుతము ఉత్తర్పుల (ప్రకారము రైల్వే ఉద్యోగములోనున్న వారికిన్ని (అనగా కాజువల్ లేబరర్స్ సర్వీసు మినహా) వయోపరిమితులు పొడిగింపబడును. పై విధముగాను లేక మరేవిధముగానైన సడలింపులకు అర్హులైనవారు, ఆ విషయమును తమ దరఖాస్తు ఫారంలోని మొదటి పుటలో పుట్టిన తేదీకి యెదురుగా తప్పక తెలుపవలెను.

6. (i) నిర్ణీత దరఖాస్తు ఫారములు (ఏ రైల్వే సర్వీసు కమిషను ఛైర్మనూ) ముఖ్యమైన రైల్వే స్టేషనులనుండి స్వయముగా 2 రూపాయలు (ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులు మరియు తూర్పు పాకిస్తాన్‌నుండి 1—1—64, ఆటుతరువాత కాందిశీకులుగా వచ్చినవారు యూబైపైసలు) చెల్లించి పొందవలెను. అభ్యర్థులందరు దరఖాస్తు ఫారములపై గల ధరలు ((ప్రస్తుతపు స్టాంపుమీద గల రు. 1— లేక రు. 0—25 పైసలు) సక్రమముగా అవి జారీచేయబడు స్టేషనులందు రు. 2/— లేక 50 పైసలుగ నవరింపబడి, పంతకము చేయబడి, స్టాంపు వేయబడేట్లు చూడవలెను. రు. 1/— విలువగల ఫారములపై దరఖాస్తు చేయు అభ్యర్థులు గము దరఖాస్తుతో తప్పక కొత్త/పాత ధరతో లేదా (అనగా, రు. 1—టిన)శ్రకటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసువారిపేర (క్రాస్డ్ ఇండియన్ పోస్టలు ఆర్డరు తీసి పంపవలెను. ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులు మరియు తూర్పు పాకిస్తాన్ నుండి ఇండియాకు 1—1—64 న లేక ఆటుతరువాత తరలి వచ్చిన కాందిశీకులు 0—25 పైసలకు కొన్న ఫారములపై దరఖాస్తు చేయుచున్న యెడల, వారి దరఖాస్తులు వెంట 0—25 పైసల విలువగల పోస్టలు స్టాంపులు పంపవలెను. అండమాన్, నికోబార్, ద్వీపములందలివారు, విదేశాలలో శిక్షణ పొందుతున్నవారు, సాదా కాగితముపై తమ దరఖాస్తు పంపుమా, శ్రకటరీకి దరఖాస్తు ఫారం విలువను పంపవలెను.

ఈ కమిషన్‌నుండి రిజిస్టర్డు పోస్టుద్వారా కూడా దరఖాస్తు ఫారములు పొందవచ్చును. రు. 2/—ల ఫారము ఒకటికి మనియార్డరు రు.2.90 వంతునగా రు. 0.50 ఫారమునకు రు. 1—40 వంతున మనియార్డరు ద్వారా మూడు మే పంపవలెను. ఈ మనియార్డరును శ్రకటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసు—6 వారికి పంపవలెను. మనియార్డరు కూపనులో పంపువారిపేరు, అడ్రసు, కావలసిన ఫారము, వివరములు, దాని ఖరీదు, స్పష్టమైన పెద్ద అక్షరములతో వ్రాయవలెను. లేకున్న మనియార్డరు అంగీకరింపబడదు. దరఖాస్తు ఫారములు చేరుటలో గల ఆలస్యములకు కమిషన్ వారికి యిట్టి బాధ్యతపుండదు.

(ii) కేటిగరీలు, డివిజన్లు ఎన్నిక: (గ్రూపు'బి'కి చెందిన యేకేటిగరీకిగాని లేక అన్ని కేటిగరీలకుగాని (అనగ iv నుండి vii కేటిగరీలవరకు) తన అర్హతననుసరించి తన ఎన్నిక వరుసక్రమముగా తెలుపుచూ అభ్యర్థులు దరఖాస్తు చేయవచ్చును. ఇదేవిధముగా (గ్రూపు 'సి'కి చెందిన viii వ కేటిగరీకికూడా దరఖాస్తు చేయవచ్చును. (గ్రూపు 'బి' చెందిన ప్రతి కేటిగరీకి ఎదురుగాను లేక (గ్రూపు 'సి' కి చెందిన viii వ కేటిగరీకి ఎదురుగాను అభ్యర్థి రెండు డివిజన్లు కంటె మించకుండా వానిలో తన ప్రాధాన్యత ననుసరించి గుర్తింపవలెను. అనగా అతడు ఉద్యోగమునకు ఎన్నుకొన్న రెండు డివిజన్లలో తప్ప ఇతర డివిజన్ల యందు పరీక్ష/ఇంటర్‌వ్యూ ద్వారా అర్హత కలిగియుంటూ ఉద్యోగము పొందుటకు వీలుపడదు. అయినప్పటికిన్ని పై విధముగా ఎన్నుకొనబడిన అభ్యర్థులు ఉద్యోగావసరమురీతిబట్టి, తాము ఎన్నుకొన్న తివిజన్లుగానీ ఇతర డివిజన్లయందుకాని ఉద్యోగమునకు పంపబడవచ్చును. దరఖాస్తు ఫారమునందలి మొదటిపేజీ పై భాగమున అభ్యర్థులు ఎన్నుకొనిన కేటిగరీలు, డివిజన్లు వాటి వరుసక్రమము ననుసరించి స్పష్టముగా గుర్తింపవలెను. ఇట్లు చేయుటకు దరఖాస్తు ఫారమునకు పై భాగమున తగినంత స్థలము లేకున్నచో ఈ వివరములన్నియు ఒక ప్రత్యేక కాగితముపై గుర్తించి, సంతకముచేసి, తేదీ వేసి ఫారముయొక్క పై భాగమున అంటించవలెను.

(a) 'ఎ' (గ్రూపునకు చెందిన ఒక్కొక్క కేటగరీకిన్ని (b) 'బి' (గ్రూపునకు చెందిన యే కేటిగరీకిగాని లేక అన్ని కేటిగరీలకుగాని మరియు (c) 'సి' (గ్రూపునకు చెందిన viii కేటిగరీకిగాని దరఖాస్తులు విడిచిడిగా పంపుకొనవలెను.

(iii) పోటోగ్రాఫ్స్: 'బి' మరియు 'సి' గ్రూపులకు చెందిన కేటిగరీలకు దరఖాస్తు చేయు అభ్యర్థులు తాము యిటీవల తీసికొన్న రెండు అన్‌టచ్‌డ్ పాస్‌పోర్టుసైజు ఫోటోకాపీలపై సంతకంచేసి దరఖాస్తు ఫారంలో చివరేజీలో తమసంతకమునకు పదలియున్నస్థలమునకు ఎడమచేతివైపునను, మరియొక ఫోటోను దరఖాస్తు ఫారంలో iii వ అనెక్చరులో పదలిన స్థలము నందు అమక అతికించవలెను. ఫారంలో ఎట్టి అనెక్చరు లేకున్నయెడల ఈ ఫోటోగ్రాఫును ఒక కాగితముయొక్క కుడిచేతివైపు అతికించి, అభ్యర్థి పుట్టిన తేదీ తెలిపి, పూర్తి సంతకం చేసి సదరు కాగితమును దరఖాస్తుకు భద్రంగా జతపర్చవలెను.

'ఏ' గ్రూపునకు చెందిన కేటిగరీలకు దరఖాస్తుచేయు అభ్యర్థులు దరఖాస్తు ఫారమునందలి iii వ అనెక్చరులో వదలియున్న స్థలమునందు మాత్రము తమ పాస్‌పోర్టుసైజు అన్‌టచ్‌డ్ ఫోటోగ్రాఫు అతికించిన చాలును.

దరఖాస్తునందు సరియైన స్థలములో అభ్యర్థులు తప్పక సంతకము చేయవలెను.

(iv) సర్టిఫికెట్లు: దరఖాస్తు ఫారములో తెలుపబడినట్లు అవసరమైన సరిఫికేట్లన్నవీ, అవీ లన్నియు (ఎస్. ఎస్. ఎల్. సి./మెట్రిక్యులేషన్ మార్క్‌షీట్‌లోసహా) మరియు (ఎ) పుట్టిన తేది (బి) మెట్రిక్యులేటు అయినచో కాలేజి ప్రవేశమునకు అర్హత వగైరా సర్టిఫికేటులున్ను జత పరచవలెను. పై సర్టిఫికేటులన్నియు దరఖాస్తు ఫారమునందలి అటెస్టేషను ఫారములో "ఇతరం టిటి సర్టిఫికేటు"లో సంతకము చేయుటకు అధికారము గల అధికారులచే అటెస్టు చేయించవలెను.

(v) కవర్లు: తమ అభ్యర్థిత్వం యొక్క ఫలితమును తెలియపర్చుటకు అభ్యర్థులు 16 పైసల స్టాంపువేసిన స్వంత అడ్రసుగల కవర్లున్ను, అడ్మిషన్ సర్టిఫికేటు పంపుటకై స్వంత అడ్రసు వ్రాసి స్టాంపువేయని కవర్లున్నూ జతచేయవలెను.

(vi) పోటీ పరీక్ష మరియు ఆఖరి ఎన్నిక: గ్రూపు 'ఎ'కు చెందిన iii వ కేటిగరీకి మరియు గ్రూపు 'బి'కి 'సి' కి చెందిన iv నుండి viii కేటిగరీలకు నిర్ణయింపబడిన షరతులన్నింటిని సంతృప్తిపరచు అభ్యర్థులు మాత్రం ఆచిరకాలంలోనే ప్రత్యేక వ్రాతపరీక్షకు ప్రవేశమివ్వబడుదురు. ఈ పరీక్షలు అనుకూలమైన కేంద్రములలో ఒకే కాలములో జరుపబడును. గ్రూపు 'బి' మరియు గ్రూపు 'సి' లకు చెందిన పరీక్షా కాలము 2½ గంటలు. గ్రూపు 'ఏ'కుచెందిన viii వ కేటిగరీకి పరీక్షకాలము 2గంటలు. పరీక్షయందు మూడు సబ్జక్టులు అనగా ఇంగ్లీషు, సామాన్య పరిజ్ఞానము, లెక్కలు ఉండును. వీనిని ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

(vii) దరఖాస్తులమీద వ్రాయవలసిన వివరములు: దరఖాస్తువంపు కవరుమీద ఈ ఎంప్లాయిమెంటు నోటీసు నెంబరు మరియు దరఖాస్తు చేయు కేటిగరీ/కేటిగరీలవివరములు వ్రాసి సెక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, కెత్రడల్‌రోడ్డు, మద్రాసు—6 వారి అడ్రసుకు పంపవలెను.

7. ఇదివరకే ప్రభుత్వ ఉద్యోగంలో (రైల్వేతోసహా) శాశ్వతంగా లేక తాత్కాలికంగా సర్వీసులో నుండువారు తమ దరఖాస్తులను తమ అధికార్లద్వారా 6—12—1965 లేదీ నాటికి లేక అంతకుముందుగా కమిషన్ వారికి చేరునట్లు పంపవలెను. ఇలా పంపబడే దరఖాస్తులు కమిషన్ ఆఫీసునకు చేరుటకు ఆలస్యమగునని వారికి అనుమానమున్నయెడల వారు తమ దరఖాస్తులను నిర్ణీత ఫారములో అన్ని వివరములు పూర్తిచేసి కమిషన్‌కు అందు గడువు లేదీలోగా చేరునట్లు పంపుదు, ఈ విషయంను అవసరమయినంలో తమ అధికారులకు కూడా తెలుపవలెను. ఇట్టి దరఖాస్తులు గడువులోగా దాఖలైనచో తాత్కాలికముగా గుర్తింపబడును. రాని ఈ దరఖాస్తుదారులు తమ అధికారులనుండి "నిరాక్షేపణ సర్టిఫికేటు" దాఖలు పరచనిచో పరీక్షకు ఇంటర్వ్యూకు అనుమతింపబడరు.

8. ఎన్నుకోబడిన (షెడ్యూలీలు తమకు మించిన పరిస్థితులలోతప్ప సాధారణముగా శిక్షణనుండి విరమించుకొను అనుమతింపబడరు. మరియు ఎన్నుకోబడినవారు తాము విజయవంతముగా శిక్షణ పూర్తిచేసిన తరువాత రైల్వేవారు కోరే పక్షమునందు కనీసం 5 యేండ్లు కాలము రైల్వేలో పనిచేయవలెను. అట్లు చేయకున్నయెడల (షెడ్యూలీలు తమ శిక్షణకైన డబ్బు సంతయు లడ్మినిస్ట్రేషన్‌వారికి తిరిగి చెల్లించుకొనవలెను. శిక్షణ ప్రారంభించుటకుముందుగా ఒక ఇన్‌డెమ్నిటీ బాండున్నూ, ఒక సెక్యూరిటీయున్ను వ్రాసియివ్వవలెను.

9. దరఖాస్తు ఫారమును భర్తీచేయుటకు ముందు అభ్యర్థులు ఈ నోటీసు యందలి నలభైలను, దరఖాస్తు ఫారమునందలి సూచనలను జాగ్రత్తగా చదువుకొనవలెను.

(ఎ) అవసరమైన అటెస్టెడ్ సర్టిఫికేట్లు, ఫోటోగ్రాఫులులేకుండా పంపినచో (బి) సక్రమముగాసంతకముచేయకపంపినను (సి) దిడిజ్జలు, మార్పులు, కొట్టివేతలు వగైరాలు వున్నచో, (డి) వేరు వేరు సిరాలతో వ్రాసినచో (ఇ) నిబంధనలు సక్రమముగా, పాటించకపోయినను అట్టి దరఖాస్తులు నిరాకరింపబడును. చేరుగాగాని, డిపార్టుమెంటుద్వారాగాని, గడువు లేదీకి తర్వాత దాఖలైన దరఖాస్తులు కూడా నిరాకరింపబడును.

10. అటెస్టేషన్/దరఖాస్తు ఫారములలో అప్పు సహకారమును యిచ్చినను లేక నిజమైన సహకారమునైనను కనిపరచకపోయినను అనర్హతగా భావించి ప్రభుత్వఉద్యోగములకు అభ్యర్థులు అర్హులు కాకుండా చేయబడుదురు.

11. షెడ్యూల్ 6 (v) నందు వివరించినట్లు సొంత అడ్రసు వ్రాసి స్టాంపు వేసిన కవరు పంపిన అభ్యర్థులకు వీలున్నంత త్వరలో అభర్తి ఎన్నిక ఫలితములు తెలియజేయబడును.

12. అభ్యర్థులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏవిధమైన కాన్వాసింగు చేసిన అభ్యర్థులు తమ అర్హతలను పోగొట్టుకొందురు.

క్రీడారంగం:

# అథలెటిక్స్ పోటీలు: మొదటి వెస్టిండోరష్యాపై భారత్‌విజయం

మద్రాసు, నవంబర్ 5—నే డిక్కడ మొదలైన మొదటి అథలెటిక్స్ టెస్ట్ పోటీలో ఉజ్బెకిస్థాన్‌పై భారత్ 175—201 పాయింట్ల లోపుతో ఓటమిపాలయింది. ఈ పోటీలో నాలుగు కొత్త జాతీయ రికార్డులు స్థాపించబడినవి.

ఫలితాలు:

110 మీటర్లు హర్డిల్స్: గురుబచన్ సింగ్ (భారత్ 14.8) సత్యజీత్‌సింగ్ (భారత 15.5 సెకండ్లు) ఎ. చర్యాకోవ్ (ఉజ్బెక్ 15.7 సెకండ్లు) పోల్‌వాల్ట్: భగీర్ చుబిన్ (రష్యా—4.18 మీటర్లు) ఎత్చెర్‌సింగ్ (భారత్ 3.8 మీటర్లు) లాంగ్ జంప్ (భారత్—3.81 మీటర్లు)

హామర్: షపోష్నికోవ్ (రష్యా 59.23 మీటర్లు) జపిన్‌కునార్ (భారత 54.65 మీటర్లు) విక్టర్‌తో మాక్ (రష్యా, 53.56 మీటర్లు)

200 మీటర్లు: కె. ఎల్. పాటెల్ (భారత్ 21.5 సెకండ్లు) టాల్‌డి (భారత—22 సెకండ్లు) ఎవ్. తారాసిలాల్ (రష్యా 22.5 సెకండ్లు) లాంగ్‌జంప్: యురి పీటర్ (రష్యా 7.08 మీటర్లు) ఆర్. ఆర్. మీడు (భారత 703 మీటర్లు) జి. వెబ్‌లోడా (రష్యా 6.78 మీటర్లు) 800 మీటర్లు: బాలుచ్ (భారత,1 నిమిషం 51.6 సెకండ్లు) దయాల్ సింగ్ (భారత—1 నిమిషం 53.2 సెకండ్లు) వ్లాడిమీర్ ఖర్లోవ్ (రష్యా 1 నిమిషం 58 సెకండ్లు).

4x400 మీటర్లు: రిలే (భారత్ 13 నిమిషాల 21.6 సెకండ్లు) మద్రాసు (28.8 సెకండ్లు)

స్త్రీలు:

100 మీటర్లు: శ్రీమతి అర్జునదేవా (రష్యా 12.4 సెకండ్లు) రోజా బకిట్ (రష్యా 12.5 సెకండ్లు) పద్మేష్ సోధి (భారత్ 12.8 సెకండ్లు).

షాట్‌పుట్: నిర్జినదేవా (రష్యా 12.57 మీటర్లు) బుసెక్ చట్‌పాట్ (భారత్ 12.24 మీటర్లు) గజదాన్కాజు బాబర్ (రష్యా 11.35 మీటర్లు).

4x100 మీటర్లు రిలే: రష్యా(480 8 సెకండ్లు) సెంటాఫనిన్: మార్జీదేవా (రష్యా) జవోస్కా(రష్యా) సి. ఛారాడ్ (భారత్)

## ఆసియా బాడ్మింటన్‌లో భారత్‌కు మూడవస్థానం

అస్సో, నవంబర్ 5—ఆసియన్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలో మొదటి, నాలుగు స్థానాలను నిర్ణయించేందుకు సెమి ఫైనల్స్‌లో వోడిపోయిన జట్ల మధ్య జరిగిన పోటీలో భారత జట్టు జపాన్‌ను 3—0 స్కోరు లేదాతో వోడించి మూడవ స్థానం పొందినది.

## మహిళల హాకీ పోటీలు: సెమిఫైనల్స్‌లో మద్రాసుగెలుపు

పూనా, నవంబర్ 5—నే డిక్కడ జరిగిన మహిళల జాతీయపోటీలలో సెమిఫైనల్స్‌లో మద్రాసు జట్టు మహారాష్ట్రను 2—0 గోలుల లేదాతో వోడించింది.

—:o:—

## సర్వకారులకు బుంకాలు

### రాష్ట్రప్రభుత్వం చర్యలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 5: నిరుద్యోగులైన స్వర్ణకారులకు పునరావాసం కల్పించటంలో రాష్ట్రప్రభుత్వం బుంకాలు ఇవ్వబూనికి పారిశ్రామిక సహకార సంఘాలు మొదలయిన వాటికి సహాయం చేయటానికి వీలుగా కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి 50 లక్షలరూపాయలు ఈ ఏడు అప్పుగా ఇచ్చింది.

ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వం ఒక్కొక్క జిల్లాపరిషత్తుకు 2 లక్షల చొప్పున 20 జిల్లాపరిషత్తులకు ధనం కేటాయించింది. జంటనగరాలలో వినియోగార్థం వాణిజ్య పరిశ్రమల శాఖ ఆదనపు కార్యదర్శికి 2 లక్షల రూపాయలు కేటాయించింది.

జిల్లాలకు, జంటనగరాలకు కేటాయించిన ఈ మొత్తాలను ఈ క్రింది పద్ధతిలో వినియోగిస్తారు. కేటాయించిన 2 లక్షల రూపాయలలోపు మారుమూల గ్రామాలలో నివసిస్తున్న 45 వంపత్తరాల పైబడిన స్వర్ణకారులకు ఒక్కొక్కరికి వారి స్వంత పూంజీపై నెయ్యి రూపాయలు అప్పు ఇచ్చేందుకు 40 వేల రూపాయలు కేటాయించారు. ఈ బుణాలకై దరఖాస్తులు పెట్టుకొనేవారు తమ తమ వయస్సు నిర్ధారణ పత్రాన్ని సర్జన్ హోదాకు తగ్గని వైద్య అధికారి వద్దనుండి తీసుకురావాలి.

ప్రతి జిల్లాలోను మిగిలిన 1 లక్ష 60 వేల రూపాయలు తో సహకార సంస్థలలో సభ్యులయిన స్వర్ణకారులకు పథకం చేయటానికై వినియోగిస్తారు.

అనుపు కేటాయింపులకై వినియోగార్థం మరో 8 లక్షలు రూపాయలను విడిగా ప్రత్యేకించారు.

ఈ పథకం గురించి ప్రభుత్వం విరివిగా ప్రచారం చేసింది. తగిన సహకారం అందజేసింది. కనుక ఆసక్తి ఉన్న స్వర్ణకారులు 1965 అక్టోబరు 31వ తేదీ లోగా దరఖాస్తులు పంపుకొనాలని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది.

## ప్రకటన

ఇందువలన అందరికీ తెలియజేయునదేమనగా ఆంధ్రరత్నరోడ్, గాంధీనగరం, విజయవాడనందు నెం. 1653/1960 అన్ ఆంధ్రప్రదేశ్ నందు రిజిస్టరై వ్యాపారము జేయుచున్న "జూపిటర్ టిలోనే" అను ఫర్మ్ నుండి శ్రీమతి కదారు లాల్యాక్షి తమ వాటా నుండి విరమించుకొన్నారు. 15—8—65 నుండి చదరు వాటా రద్దు చేయబడి సదరు శ్రీమతి కదారు లాల్యాక్షి తన కంపెనీకి చెంది

విడుదలకు ఎదురు చూడండి!

**1966**

**పంచాయతీరాజ్ డైరీ**

పుటల సంఖ్య: 396 * ఒక పుటకు-రెండు రోజులు

విలువైన సమాచారములు కలిగి యున్నది. వెల: రూ 3/-

పంచాయతీ సమితుల ప్రెసిడెంట్లకు, సర్పంచులకు వి.పి.పి. ద్వారా రు 1-25 పై. లకే పంపబడును.

తదితరులు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి.

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయతీరాజ్**

**3-6-160, హైదర్‌గూడ, హైదరాబాద్-1.**




ప్రధాని శ్రీ శాస్త్రి ఈ నెల 2 వ తేదీ సాయంకాలం ప్రసిద్ధ నాయకులతో చర్చలు జరిపినప్పుడు, ఎల్లారి [illegible]


క్రొత్త నిబంధన అను గ్రంథము

లోకమందంతట ప్రజలు కోట్లకొలది ఎందుకు చదువుచున్నారు?

యేసుక్రీస్తు పరిశుద్ధ జీవిత చరిత్రలు [illegible] మరియు క్రొత్త నిబంధనలో వ్రాయబడినవి [illegible] ?

క్రొత్త నిబంధన అనగా NEW TESTAMENT అను గ్రంథము బహుమానముగా ఉచితార్థముగా పొందగోరువారు క్రింది విలాసములకు వ్రాయండి:

**జీవిత ప్రకాశ పుస్తకశాల**

రామాయపట్నము, నెల్లూరు జిల్లా.



**ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ**

**ప్రచురణలు**

—:o:—

| | | టా. పై. |
|---|---|---|
| 1. | తెలుగు పదమాలలు :— ప్రధాన సంపాదకులు : శ్రీ విశ్వనాథ సత్యనారాయణ | 10—00 |
| 2. | ప్రబంధ పారిజాతము — (1, 2 భాగములు) ప్రధాన సంపాదకులు: శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (ఒక్కొక్కటి) | 10—00 |
| 3. | మన్నలు పదప్రయోగకోశము— ప్రధాన సంపాదకులు : శ్రీ అబ్బూరి రామకృష్ణారావు | 40—00 |
| 4. | రవీంద్ర శతవార్షిక విశేష సంచిక— సంపాదకులు : శ్రీ అచంట జానకిరామ్ | 10—00 |
| 5. | పన్నాలోడ పదప్రయోగ సూచిక— ముఖ్య సంపాదకులు : శ్రీ దివాకర్ల వెంకటావధాని | 20—00 |
| 6. | మాండలిక వ్యవహారవృత్తి పదకోశం— ముఖ్య సంపాదకులు : శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తి | 25-00 |
| 7. | దక్షిణ భారత సాహిత్యములు | 3—00 |
| 8. | సాహిత్యోపన్యాసములు I, II&V సంపుటాలు (ఒక్కొక్కటి) | 1—50 |
| | —డిటో— III&IV సంపుటాలు (ఒక్కొక్కటి) | 1—25 |
| 9. | ఆంధ్ర క్రియా స్వరూప మణిదీపిక— ముఖ్య సంపాదకులు : శ్రీ విశ్వనాథ సత్యనారాయణ | 20—00 |
| 10. | ప్రాచీనాంధ్రవాఙ్మయ భూగోళము: శ్రీకుంచరి ఈశ్వరదత్తు | 10—00 |
| 11. | భక్తిమధాకరము-సంపాదకులు: శ్రీపెమ్మరాజు సత్యనారాయణరాజు | 20—00 |
| 12. | ఉర్దూ కథానికలు—అనువాదకులు: శ్రీ బెల్లంకొండ సంద్రమపురిశాస్త్రి | 5—00 |
| 13. | ఉర్దూ సాహిత్య చరిత్ర అనువాదకులు : శ్రీ యస్. పదాశివ | 6—00 |
| 14. | పి. పి. బ్రౌన్ : శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు | 5—00 |
| 16. | ఆంధ్ర శతకావళి—అనువాదకులు : శ్రీ తి. గు. వరదాచార్యులు | 1—50 |
| 15. | శ్రీ మహాభాగవతము—సంపాదకులు : శ్రీయుతులు రాయప్రోలు సుబ్బారావు, దివాకర్ల వెంకటావధాని, తాపీ ధర్మారావు, దీపాల పిచ్చయ్యశాస్త్రి, బి. రామరాజు. | 20—00 |
| 17. | నారదీయ పదాలు—అనువాదం : శ్రీ దుర్గానంద్ | 1—00 |
| 18. | రాఘవాభ్యుదయము—సంపాదకులు : డాక్టర్ బి. రామరాజు | 4—00 |
| 19. | రసగంగాధరం—అనువాదం : శ్రీ భరణికోట వెంకట సుబ్బయ్య | 6—00 |
| 20. | అమ్జద్ రుబాయీలు—అనువాదం : శ్రీ పదాశివ | 1—50 |
| 21. | సుమతివేమనశతకాలు—అనువాదం: శ్రీ యస్.టి. జి. వరదాచార్యులు | 1—00 |
| 22. | [illegible] భారత కవయిత్రులు— [illegible] | [illegible] |
| 24. | [illegible] భారతం—రచయిత్రి : తురగొండ వెంకమాంబ | [illegible] |
| 25. | ఉత్తర రామచరిత్ర—సంపాదకులు : శ్రీ వేటూరి రామధాన్యయ్యంగార్ | [illegible] |
| 26. | ఆంధ్రదేశ హాస్యకథలు—శ్రీ పన్నిధాపం సూర్యనారాయణశాస్త్రి | 0—75 |

**ప్రతులకు : కళాభవన్, హైదరాబాద్-4.**

(Kuchi)



**తంతి - తపాలా శాఖ, ఆంధ్రా సర్కిల్**

ఆంధ్రాసర్కిల్‌లో జంటనగరములైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో తప్ప మిగత ప్రాంతములలో పోలీసు ఆపరేటర్ల ఉద్యోగములకై దరఖాస్తులు కోర బడుచున్నవి. స్త్రీలు కూడ అర్హులు. ఉద్యోగములు తాత్కాలికము కాని నిరవధికముగా పొడగింప బడవచ్చును లేక శాశ్వతము చేయవచ్చును.

జీతము : రు 110—4—150—5—175—ఇబి—6—205—ఇబి—7—240 మరియు సాధారణ అలవెన్సులు.

విద్యార్హతలు : ఏ రాష్ట్రము నుండి గాని ఒక యూనివర్సిటి లేక బోర్డుచే నిర్వహించబడిన మెట్రిక్‌లేషన్ లేక సమాన పరీక్షలో ఇంగ్లీషు ఒక సబ్జక్టుగా చదివియుండి కాలేజీకోర్సులకు లేక రాష్ట్ర ప్రభుత్వ క్లెరికల్ పర్యాయములకు అర్హులై యుండవలెను. 6 వ ఫారము లేక హయ్యర్ సెకండరీ మల్టిపర్పస్ స్కూల్ యొక్క 11వతరగతిలో ఉత్తీర్ణులైనవారులంగీకరించబడరు. అదనంగాఅవసరమైన ముఖ్యఅర్హతలు: (ఎ) జలీసము ఎత్తు 4'—10" (బి) రంగుల విషయములో దృష్టి దోషములు లేకుండుట (సి) మంచి శరీరదారుఢ్యము (డి) మంచి వినికిడిశక్తి (ఇ) పుష్టమైన మంచి కంఠస్వరము. (ఎఫ్) ఆంగ్లములోను, ప్రాంతీయ భాషలోను విరామంకంగా హస్తాక్షరగల సామర్థ్యము.

వయస్సు : 1 జనవరి 1966 నాటికి 18 సం.లకు తక్కువ గాకుండ 23 సం. లకు మించక యుండవలెను. షెడ్యూలుకులములు లేక షెడ్యూల్ కులాల అభ్యర్థులకు 5 సంవత్సరముల వరకు గరిష్ట వయో పరిమితి సడలింపబడును. వృత్తి కోల్పోయిన స్వాతంత్ర్య సమరయోధులు, జవాన్ కాదగినకులం వంటి కొన్ని యితర కాటగిరీల వారికి కూడ (వివరములు దరఖాస్తు ఫారములో యివ్వబడు విజ్ఞాపనలలో అభించును) కొంత వయో పరిమితి సడలింపు గలదు.

దరఖాస్తు ఫారములు మరియు అభ్యర్థులను కూడగల గల ఫారములు జి. పి. ఒ, హైదరాబాదునుండి లేక ఆంధ్రప్రాంతములోని అన్ని హెడ్ పోస్టాఫీసులు, డివిజనల్ పోస్టు—పోస్టాఫీసులు, టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీల నుండి 6—12—1965 వరకు పొందవచ్చును. ఇతర రాష్ట్రములలో నివసించు అభ్యర్థులు పదరు ఫారములను పోస్టుద్వారా, పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రాసర్కిల్, హైదరాబాద్—1 వారి నుండి పొందవచ్చును.

అవసరమైన సర్టిఫికేట్లతో పాటు దరఖాస్తులను నేరుగా గాని లేక సమీప మండలి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీ ద్వారాగాని పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్ వారికి వారి కార్యాలయమునకు 8 డిశంబరు 1965 లోగా చేరునట్లు పంపవలయును. 8 డిశంబరు '65 తరువాత చేరునట్టి దరఖాస్తులు నిరాకరింపబడును.

యూనివర్సిటీ లేక బోర్డుచే నిర్వహించబడిన మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షలో పొందిన పరోక్ష మార్కులు మరియు హెచ్చు విద్యార్హతలు, ప్రదేశ వగైరాల కిస్తాయబోవు మార్కుల మదుపరించియు, మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులయిన వ్యక్తుల ఎన్నిక ఆధారపడి యుండును. ఎన్నికను గురించి అభ్యర్థులలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఎన్నిక కాబడిన అభ్యర్థులకు మాత్రమే ఫలితములు తెలియజేయబడును. ఎన్నిక కాబడు అభ్యర్థులు ఉద్యోగములో చేరుటకు ముందుగా సెక్యూరిటి బాండు పని యుండును.

ఖాళీల వివరములు

| డివిజన్ పేరు | ఆఫీసులో ఖాళీలు: కేటాయింపు జరిపి | సెమ్యూ-ఇబి | సెమ్యూ-ఇబి | మొత్తము |
|---|---|---|---|---|
| చెరగ్రావ్ ఇంజనీరింగ్ డివిజన్ | | | | |
| 1. గుంటూరు | 54 | 9 | 3 | 66 |
| 2. హైదరాబాద్ | 28 | 4 | 2 | 34 |
| 3. కర్నూలు | 9 | 1 | -- | 10 |
| 4. విజయవాడ | 13 | -- | 1 | 14 |
| 5. విశాఖపట్నం | 13 | 2 | -- | 15 |

DA-6(404)/65


# సహకార సద్యం

## వివిధ రాష్ట్రాల మంత్రుల సిఫార్సు

బొంబాయి, నవంబర్ 5 : సహకార సేద్యాన్ని అభివృద్ధి చేయడానికీ, సమాజంలో అర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేయడానికీ వీలుగా వ్యవసాయోత్పత్తి సాధనం బుణ సౌకర్యాలను అభివృద్ధి చేయడానికీ, వ్యవసాయ వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యాలను హెచ్చు చేయడానికి సహకార శాఖల మంత్రుల సమావేశం అనేక ప్రధానమైన సిఫార్సులుచేసింది.

ఈ సమావేశంలో సహకార సంఘాల రిజిస్ట్రార్లు కూడా పాల్గొన్నారు.

అధికోత్పత్తి ఉద్యమంలో భాగంగా సహకార పరపతి సౌకర్య కార్యక్రమాలను అమలు చేయాలని ఈ సమావేశం అభిప్రాయ పడింది. ప్రాథమిక పరపతి సంఘాలను తిరిగి భారీ ఎత్తున పటిష్టం చేయవలసిన అవసరాన్ని వీరు పేర్కొన్నారు.

1964—65లో దేశంలో రు 100 కోట్ల విలువ గల ఆహార ధాన్యాలను సహకార హామ్కెటింగ్ సంఘాలు నిర్వహించాయనీ, అంత క్రితం యీదాకా యీ సంఘాలు నిర్వహించిన ధాన్యాల విలువ రు 40 కోట్లు మాత్రమేనని ఈసమావేశంలో వెల్లడిఅయింది. వర్తమాన సంవత్సరంలో యీ సంఘాలు నిర్వహించే ధాన్యాల విలువ లక్ష్యాన్ని రూ. 200 కోట్లుగా నిశ్చయించారు. చతుర్థ ప్రణాళిక అఖరుకు యీ సంఖ్య రు 850 కోట్లు కాగలదని అంచనా.

# విశాఖలో మరొక భారీ కర్మాగారం

## చెక్ సహకారంతో ఏర్పడే అవకాశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 6:

గతవారం విశాఖపట్నం సందర్శించిన త్రిసభ్య చెకోస్లోవేకియా బృందం, తమ పరిశీలనతో సంతృప్తిపడినట్లయితే, త్వరలోనే విశాఖలో రసాయనిక పరిశ్రమలకు సంబంధించిన భారీ రేకులు, చక్రాలనిర్మాణ కర్మాగారం, చెక్ సహకారంతో నిర్మితం కావచ్చును.

భారత ప్రభుత్వం సూచించిన చెక్కు రేవు పట్టణాలలోను మొదటగా సందర్శించేందుకు విశాఖను చెక్ బృందం ఎన్నుకున్నది.

ఈ ప్రాజెక్టులకు అత్యవసరమైనవి ఉక్కు రేకులు, ఆక్సిజన్, కొలిమినూనెలని వాణిజ్య పరిశ్రమల శాఖ సంయుక్త డైరెక్టర్ శ్రీ కె. సి. రావు నిన్న పత్రికల వారితోచెప్పారు. ఈ ముడి పదార్థాల అభింపు దృష్ట్యా కర్మాగారం ఏర్పాటుకు విశాఖపట్నం తగిన స్థలమని ఆయన అన్నారు.

ఉక్కు రేకులను తయారు చేస్తున్న దుర్గాపూర్, విశాఖకు అతి సమీపంలో ఉన్నదనీ, విశాఖలోనే ఉన్న నూనె శుద్ధి కర్మాగారంనుంచి కొలిమి నూనె అవసరాలు తీరుతుందనీ, విశాఖలోనే ఆక్సిజన్ తయారు చేసే ప్రాజెక్టు ఉన్నదనీ, ఆయన వివరించారు.

ఈ సౌకర్యాలు చెకోస్లోవేకియా బృందాన్ని ఆకర్షించినట్లుకనిపిస్తున్నదని శ్రీరావులన్నారు

ఎరువుల కర్మాగారాలలోనూ, యంత్ర సామగ్రి కర్మాగారాలలోనూ ఉపయోగాల ఉత్పత్తి విభాగాలకు అవసరమైన పరికరాలను ఈ ప్రాజెక్టులో ఉత్పత్తి చేస్తారు.

సాలిన పదేళ్లు టన్నుల సరుకు ఉత్పత్తి ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఉండాలని మొదట్లో భావించారు. ఆ తర్వాత ఉత్పత్తి పరిమితి 20 నుంచి 25 వేల టన్నులు ఉండాలని నిర్ణయించారు. నిర్మాణానికి 13 నుంచి 14 కోట్లవరకు ఖర్చవుతుంది.

ఈ ప్రాజెక్టులో ఉత్పత్తి అయ్యే ప్రతి పరికరమూ వంద టన్నుల బరువైనదిగా ఉండటంవల్ల, రవాణా పెద్ద సమస్యకాగల దున్న దృష్ట్యా, ఈ ప్రాజెక్టును రేవు ప్రదేశం వద్ద నిర్మించటమే సంచితని నిపుణుల బృందం అభిప్రాయ పడింది. అందుచేతనే విశాఖ, మద్రాసు, గోవా, కొచ్చిన్‌లవంటి రేవు ప్రాంతాలను సందర్శించవలసిందిగా భారత ప్రభుత్వం బృందాన్ని కోరింది.

ఈ ప్రాజెక్టు విషయం కేవలం వారం రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసినప్పటికీ, నిర్మాణానికిగాను విశాఖపట్నం సమీపంలోని గాలివారలో 300 ఎకరాల స్థలం యివ్వటానికి, వాడ నిర్మాణానికి మరొక తగిన స్థలం యివ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ త్వరగా నిర్ణయాలు చేసింది.

ప్రాజెక్టు పని ప్రారంభించితే పదిహేడు నెలలకు లక్షలకు విలువైన విదేశ మారకపు పొదుపు అవుతుంది.

చెకోస్లవేకియా బృందంతో పాటు, శ్రీ రావు కూడా విశాఖ సందర్శించారు.

# గంగానగర్, బికనీర్ జిల్లాలలో పాకిస్తానీ మూకల తుడిచివేత

గంగానగర్, నవంబరు 6:

రాజస్థాన్‌లోని గంగానగర్, బికనీర్ జిల్లాలలోని భారత్-పాక్ సరిహద్దు ప్రాంతమంతటినుంచి పాకిస్తాన్ అతిక్రమణ దారులను మన రక్షణ బలాలు పూర్తిగా తరిమివేసినట్లు అధికార పూర్వకంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. ఈ రెండు జిల్లాలు 200 మైళ్ళ పొడవున పాకిస్తాన్‌తో సరిహద్దు కలిగి ఉన్నాయి

బికనీర్ జిల్లాలో భారత్ పాక్ సరిహద్దుపై ఉసిసాంచువా అనే శాఖ చాకీని పాకిస్తాన్ రేంజర్లు యుద్ధ విరమణ అనంతరం ఆక్రమించుకొన్నారు. భారీ మన ఫిరంగులను స్థైర్యం ఉపయోగించిన శత్రు బలాలలో 8 గంటల సేపు తీవ్రంగా పోరాడి భారత దళాలు సెప్టెంబర్ 30 న ఆ స్థావరాన్ని తిరిగి స్వాధీనపరుచుకొన్నాయి.

ఈ పోరాటంలో ఆరుగురు పాకిస్తానీ రేంజర్లు హతులైనారు. 18మంది గాయపడ్డారు. ఏడుగురు శత్రు సైనికులు ఖైదీలుగా పట్టబడినారు.

బాగా ఎత్తైయిన ఇసుక తిన్నెపై ఉన్న ఈ చౌకీ సుమారు 400 మంది పాక్ రేంజర్లు ఆక్రమించారు. అక్కడి గ్రామీణులను హింసించి పాకిస్తాన్ ప్రాంతంలోకి వారు తమ్మివుకు పోయారు. స్త్రీలను వారు అవమానించారు. గ్రామంలోని బావినుంచి నీళ్లు మోసుకు రానిందని పాక్ సైనికులు నిర్బంధించారు. గ్రామస్తులెవరినీ కదలనియ లేదు. ఆ గ్రామంలోనూ మొత్తం 90 మంది ముస్లింలు. పరిసర గ్రామానికి చెందిన వారొకరు ఈ విషయం గమనించి భారతి సైన్యానికి తెలియజేశారు.

భారత రక్షణ దళం ఆ చౌకీ పైకి దాడి వెళ్లింది. శత్రు బలాలు తెలుసుకొనేందుకు రాత్రి వేళలో ఒక గస్తీదళాన్ని పంపారు. ఆ చౌకీ వద్ద పలువురు పాక్ సైనికులుండటం మన గస్తీదళం గమనించింది. భారత సైనికుల వారిని ఎదుర్కొనగా కాల్పులు జరుపుతూనే యుద్ధ విరమణ ఉల్లంఘనకు పాల్పడిన భారత దళాన్నే కలదని పాకిస్తానీలు తేలికగా అన్నారు. అంతటితో పోరాటం ప్రారంభమై 8 గంటల సేపు సాగింది.

శత్రు సైనికుల సంఖ్య హెచ్చుగా ఉండటంలో మనవారు అదనపుబలాలను పంపించారు. తీవ్ర పోరాటానంతరం తమ ఆయుధాలను స్థైర్యం వదిలి పోతూ పాకిస్తానీలు తప్పించుకు పోయారు. వారు ఒక వైర్లెస్ సెట్టును కూడా వదిలి వేశారు.

శత్రు బలాలు భారీ మన ఫిరంగులను వినియోగించినప్పటికీ భారత సైనికులు ధృఢంగా పోరాడి, ఆ చౌకీ గ్రామాన్ని విముక్తి చేశారు.

# విదేశాలలో భారత్ ప్రచార వైఫల్యం

## రాజ్యసభలో నీతి విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 5 : మన విధానాలనురించి విదేశాలలో ప్రభుత్వం తగినంతగా ప్రచారం చేయటం లేదని, నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు.

విదేశాలలో మన ప్రచార విధానం విషయం పరిశీలించేందుకు ఒక పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని ప్రతిపాదించబడిన ఒక అనధికార తీర్మానంపై నేడు చర్చ జరిగింది.

పాకిస్తాన్ ఇటీవల జరిపిన దురాక్రమణ పై విదేశాలలో భారతదేశం తగినంత ప్రచారం చేయలేకపోయిందనీ, ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ పి. అబ్రహాం అన్నారు. విదేశాలలో మన ప్రచారం సవ్యంగా ఉండిఉంటే లాహోరులో మన సర్వసైన్యం ప్రవేశం అర్థం చేసుకుని అందరూ మనవే ముర్చిన్నేవారని ఆయన అన్నారు.

ఇట్టి సంఘాన్ని నియమించాలని పక్షాలన్నీ సభ్యులందరూ కోరారు. విదేశాలలో ప్రచార నిమిత్తం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలనికూడా సభ్యులు కోరారు.

కాశ్మీరులోయలో పాకిస్తాన్ అతిక్రమణదారులు ప్రవేశించినప్పటికీ అధికారులు ఆ సమాచారాన్ని ప్రజలకు తెలియజెయ్యకుండాలోక్కి పట్టారని ఆయన ప్రసంగంలో శ్రీ అబ్రహాం విమర్శించారు. పాక్ అతిక్రమణ దారులు నరికి అగ్నికు 11వ కొన్ని పత్రికలకు సమాచారాలు కార్యదర్శి తెలియజేయలేదు. అప్పుడయినా ఆయన ఉద్దేశ్యరీయా పద్ధతితో పాక్ పన్నాగానికి ప్రయత్నం చేస్తున్నదనీ, అభివర్ణించారు ఈ పాటలు భారతదేశానికి విదేశాలలో ఎంతో కీడు కలుగజేసింది.

మన విదేశ ప్రచార ఆత్మనిర్భరత దోసిలిపొలులో దుర్దినాన్ని, ఎలుగెత్తి నా లేదు. పార్లమెంటులో పాక్ దురాక్రమణ ఒప్పిస్తూనే ఆ విషయం మనం ప్రపంచానికి చాటి చెప్పలేదు.

# అధికోత్పత్తికి సర్వవిధాలా కృషి

## చేతిపనుల సప్తాహంలో గవర్నర్ విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6 : అన్ని రంగాలలోను అధికోత్పత్తి సాధించేందుకు ప్రజలు సేవాపరిధిలోను, త్యాగ దృష్టితోను సకల విధాలా కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టంథాణుపిళ్లై నేడు ఉద్బోధించారు.

నేటి ఉదయం భక్కడ ప్రభుత్వ చేతి పనులు, కుటీర పరిశ్రమల ఎంపోరియంలో 11వ అఖిలభారత చేతిపనుల సప్తాహానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ థాణుపిళ్లై, చేతిపనుల కళ అభివృద్ధిస్తూ, ఆ కళ వృద్ధిగా గవర్నరు దేశాభ్యుదయానికి ఇలోధికంగా తోడ్పడాలని ప్రబోధించారు. ప్రక్రియశాలలో ప్రదర్శింపబడిన చేతిపనుల కళా ఖండాలు భారతీయుల కళా నైపుణ్యాన్ని వెల్లడి చేస్తున్నవని, గవర్నరు చేతిపనుల కళాకారులను అభినందించారు. ఈ కళా ఖండాలు, భారతీయ సంస్కృతిలో ప్రముఖమైన అంశాలగాలని వారు కళానైపుణ్యాన్ని మెచ్చుకున్నారు.

కళాత్మకమైన ప్రాముఖ్యతయేకాక ఎక్కువగా ఈ చేతి తయారీ వస్తువులకు దైనందిన జీవితంతో ప్రయోజనాత్మకమైన పాత్ర కలదని, జీవనోపాధి కృషికి ఈ కళ ఎక్కువగా తోడ్పడగలదని శ్రీ థాణుపిళ్లై వివరించారు.

ప్రారంభంలో ద్వారం దగ్గర లాంఛనంగా ఒక జ్యోతి వెలిగించి విక్రయశాలకు గవర్నరు ప్రారంభోత్సవం జరిపారు. తరువాత విక్రయశాలను అంతా తిరిగి, కొన్ని కళాఖండాలను గవర్నరు కొనుక్కున్నారు.

ప్రారంభోత్సవానికి రాగానే హైదరాబాద్ మాజీ మేయరు శ్రీమతి కుముదినీ దేవి, గవర్నరుకు స్వాగతం పలికారు.

సాంప్రదాయికంగా వస్తూండే అనేక విధాలైన చేతి పనుల కళలతో ప్రజలకు ఆసక్తి కల్గించటానికి, దేశ, సాంఘిక ఆర్థిక జీవనంలో ఆ కళ ప్రాముఖ్యాన్ని విశద పరియటమే, ఈ చేతిపనుల సప్తాహం జరుపబడుతోంది. 8వ తేదీన, జంటనగరాలలో స్త్రీ కళాకారుల చేత తయారయిన కళా ప్రదర్శన జరుగుతుంది. స్త్రీ కళాకారులకు, చేతిపనుల కళలో పోటీకూడ ఆ రోజు ఏర్పాటవుతుంది.

—:o:—

# బ్రిటన్ సూచనలకు స్మిత్ తిరస్కృతి

## రొడీషియా స్వాతంత్ర్య సమస్య పరిష్కారానికి మరొక అడ్డంకి

సాల్‌స్బరీ, నవంబరు 6 : రొడీషియాలో క్లిష్ట పరిస్థితి పరిష్కారానికి రాయల్ కమీషన్ ఏర్పాటుచేయాలని బ్రిటన్ రాజాగా చేసిన సూచనలను త్రోసి వేయడంద్వారా, రొడీషియాలో అక్రమంగా స్వాతంత్ర్యం ప్రకటించడానికి ప్రధానమంత్రి అయాన్‌స్మిత్ మరొక అడుగు ముందు వేశారు.

ఈ సమస్య పరిష్కారాన్ని రాయల్ కమీషన్ నిర్ణయానికి వప్పగించడానికి బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ విల్సన్ చేసిన ప్రతిపాదనపై పలు షరతులు విధించబడిన పని శ్రీ స్మిత్, శ్రీ విల్సన్‌కు తెలియజేశారు. రాయల్ కమీషన్ ఏర్పాటు శీఘ్రతరమైనదిగా ఉద్దేశించబడినట్లు విశ్వసించడం కష్టమని శ్రీ స్మిత్ తెలియజేశారు.

అక్రమంగా స్వాతంత్ర్యం ప్రకటిస్తామని బెదరించడమే శ్రీ స్మిత్ నాయకత్వంగల అల్ప సంఖ్యాక శ్వేత ప్రభుత్వం ఇప్పుడు చేయగల పని అని పరిశీలకులు అన్నారు.

# భారత్ వైఖరిపట్ల విల్సన్ సద్భావం

## లండన్‌లో శ్రీ పాటిల్ ప్రకటన

లండన్, నవంబరు 6—పాకిస్తాన్‌తో పోరులో భారత్ వైఖరిని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ బాగా అర్థంచేసుకున్నారని భారత రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

ప్రధాని శాస్త్రి ప్రత్యేక దూతగా ప్రపంచ పర్యటన చేస్తున్న శ్రీ పాటిల్ నిన్న మధ్యాహ్నం అమెరికానుంచి ఇక్కడకువచ్చారు. ఇక్కడకు వచ్చిన వెంటనే ఆయన బ్రిటిష్ ప్రధానితో అరగంటకు పైగా సంభాషించారు.

భారత్ ప్రయోజనాలకు వ్యతిరేకమైన దేనీ బ్రిటిష్ ప్రభుత్వం చేయదని విల్సన్ హామీ యిచ్చారని శ్రీ పాటిల్ పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

# ఇండోనేషియాలో కమ్యూనిస్టులపై చర్య

## — సుకర్నో ప్రకటన

సింగపూరు, నవంబరు 6 : ఇండోనేషియాలో సెప్టెంబరు 30వ తేదీన జరిగిన విప్లవంలో కమ్యూనిస్టులు పాల్గొనటం పాత్ర మేరకు వారిని శిక్షించటం జరుగుతుందని అధ్యక్షుడు సుకర్నో ప్రకటించినట్లు జకార్తానుంచి వార్తలందాయి.

తమ బోగోర్ మకాం వద్ద జరిగిన అధ్యక్షుడు సుకర్నో మంత్రివర్గ సమావేశంలో ప్రసంగించారు. ఈ విప్లవానికి ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ అంటకాగినదని మేజర్ జనరల్ సుహర్తో ఆ పత్రికలో రాసిన వ్యాసాలు, ఆ పత్రికలో కొన్ని వార్తలు మాత్రమే విప్లవానికి గురయిన పార్టీ వారివి కనుక ప్రచురించబడినట్లు విశ్వసించడం కష్టమని శ్రీ స్మిత్ తెలియజేశారు.

అక్రమంగా స్వాతంత్ర్యం ప్రకటిస్తామని బెదరించడమే శ్రీ స్మిత్ నాయకత్వంగల అల్ప సంఖ్యాక శ్వేత ప్రభుత్వం ఇప్పుడు చేయగల పని అని పరిశీలకులు అన్నారు.

# హజ్ పిల్గ్రిమ్ ప్రాంతంవారికి టెలిఫోన్ సౌకర్యం

జమ్మూ, నవంబర్ 5 : ఇటీవల పాకిస్తాన్ సరిహద్దుల నుంచి విముక్తి పొందిన పూంఛ్ కమీషనరేట్ ప్రాంతం వాసులకు త్వరలోనే టెలిఫోన్ సౌకర్యం ఏర్పడుతోంది. ఇంతవరకు ఆ సౌకర్యం లేదు.

# ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబరు 6 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ విమానంలో ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రపతి కార్యక్రమం, ముఖ్యమంత్రుల సమావేశాల్లో పాల్గొని నవంబరు 9వ తేదీ ఉదయం 10.45 గంటలకు హైదరాబాద్ వస్తారు.


త్వరలో

ముకరమ్‌జాహి రోడ్

వరంగల్

నందు

Carona QUALITY SHOES

చిల్లర అమ్మకం షాపు

ప్రారంభింపబడును

కరోనా సాహూ కంపెనీ లి..

రిజిస్టర్ ఆఫీసు :

221, డాక్టర్ దాదాబాయ్ నారోజీ రోడ్.

బొంబాయి — 1.



ప్రశ్నలు అనేకం సమాధానం ఒక్కటే!




కిర్లోస్కర్ వేరుశనగ యంత్రములు

STUSA KT/1/1

పరకు తయారు త్వరితంగా సిద్ధమా? తక్కువ తక్కువలో జరుగుచున్నవా? అత్యధిక కాలంలో అత్యుత్తమగుచున్నదా? కిర్లోస్కర్ గ్రౌండ్‌నట్ దికార్టికేటర్లు మాత్రమే తప్పక అని 'అవును' అని సమాధానమీయ గలవు. కాబట్టి, అనేక సంవత్సరములనుండియు, పెనిసిన్ వ్యాపారులు, నూనె మిల్లులు, వారికి కావలసిన అగత్యతానుసారం వివిధపరిమాణ శక్తులుగల ఈ దికార్టికేటర్లనే వాడుచున్నారు.

*కాటన్ హెండ్ దికార్టికేటర్ *కల్యాణ్ పవర్ దికార్టికేటర్ *కల్యాణ్ హెండ్ అండ్ పవర్ దికార్టికేటర్

వివరములకు కోసం వ్రాయండి:

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడి, జి. సాంగ్లి.

బాల్యంనుండే సంగీతకళలో అభిరుచి.

# సోవియట్ మధ్య ఆసియా రిపబ్లిక్‌ల సహకారం

సోవియట్ మధ్య ఆసియాలో అనేక జాతులవారు నివసిస్తున్నారు. ఉజ్బెక్, తజిక్, తుర్కమెన్, కిర్గిజియా, కజక్, కారాకల్పక్ మొదలైన జాతులవారున్నారు. ప్రతిజాతికీ తన స్వంత భాష, సంస్కృతి, ప్రభుత్వ వ్యవస్థ అర్థికరంగం ఉన్నాయి.

కాని మొదటినుండీ పరిస్థితి యిలాలేదు. ఇప్పటివానికి పూర్వం నేటి మధ్య ఆసియా రిపబ్లిక్‌లన్నీ ఒక పలునా, తుర్కిస్తాన్‌గా వుండేవి. ఒక గవర్నర్ జనరల్ వాటిని పాలిస్తుండేవారు. స్థానిక ప్రజలు స్థానిక ఫ్యూడల్ ప్రభువులచేతా, జారిస్టు వలస పెత్తందార్లచేత గూడా పీడింపబడుతుండేవారు. జారిస్టు ప్రభుత్వాధికారులు తమ రాజకీయ ఆధిపత్యాన్ని బలపర్చుకోవడంకోసం వివిధ జాతులమధ్య వైషమ్యాలను పెట్టి, ఒక జాతినుండి మరొక జాతిని విడగొడుతుండేవారు. పరిశ్రమలనేవి అసలు ఉండేవేగావు. వ్యవసాయమైనా అదిమ ఏరీతో ఉండేది.

## పరిహార్దులు నిర్ణయం :

విప్లవం జారిస్టు పరిపాలనను కూలద్రోసి ప్రజలను యుగ యుగాలనాటి బానిసత్వంనుండి విముక్తి గావించాలు. కాని ఆ ప్రాంతాలు ఆర్థికంగా, సాంస్కృతికంగా చాలా వెనుకబడివుండడంవల్ల 1924 తుర్కిస్తాన్‌లో మొట్ట మొదటి యంత్రాగారాలు నిర్మింపబడిన తర్వాత మాత్రమే జాతుల సరిహద్దులు నిర్ణయింపబడ్డాయి. ఆ యా రిపబ్లిక్‌లు జాతీయార్థిక రంగాలను అభివృద్ధి సఫలంగా నిలుపుకొని పెంపొందేందుకు జాతీయ సాంకేతిక ప్రవీణులను ముందుగా శిక్షణ యివ్వబడింది.

జాతీయ సరిహద్దులను నిర్ణయించే సమయంలో నిర్ణయించేందుకు కృషి చేసిన సోవియట్ రష్యా ప్రభుత్వ, పార్టీ సంస్థలు కొన్ని నియమాలను సూచించాయి. "మధ్య ఆసియాను ఆర్థిక ప్రాంతాలుగా విభజించే సమయంలో రిపబ్లిక్‌ల సరిహద్దులను నిర్ణయిస్తున్నప్పుడు ఆ యా జాతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి. బలహీన జాతులు, వెనుకబడివున్న జాతులపట్ల సాధ్యమైనంత ఎక్కువ శ్రద్ధ చూపబడాలి. కొత్తగా ఏర్పాటు చేయబడిన రిపబ్లిక్‌లు, మండలాలు ఆర్థిక రంగానుమధ్య సంబంధాలను సాధించేటప్పుడు వివిధ పద్ధతులపట్ల సమాన్యాన్ని పాటించి, ఆ యా జాతుల ప్రజా జీవితం, ఆర్థికాభివృద్ధులలోని ప్రత్యేకతలను గమనికలోనికి తీసుకోవాలి.

ఈవిధంగా మధ్య ఆసియాలో ఉజ్బెక్, తుర్కమెన్, తజిక్, కిర్గిజియా, సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కులూ, కజక్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌లో కారాకల్పక్ స్వయం పరిపాలక ప్రాంతం నెలకొల్పబడ్డాయి. పూర్వపు

## ఐ. సి. లోప్

విభజింపబడి ఉంటూ వుండిన ప్రజలు సంఘటితమయ్యారు. తమ జాతీయ రిపబ్లిక్‌లలో స్వంత ఆర్థిక రంగాన్నీ, సంస్కృతినీ నెలకొల్పుకొనసాగారు. సాంఘిక, జాతీయ పీడనను తొలగించుకొన్న వివిధ జాతుల మధ్య సౌభ్రాతృత్వ సహకార పరిస్థితులలో నవీన సోషలిస్టు సూత్రాల ననుసరించి యిది సాధింపబడింది.

## సౌభ్రాతృత్వ సహకారం :

కొత్తగా ఏర్పాటు చేయబడిన రిపబ్లిక్‌లు ఒక దానితో మరొకటి ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను నెలకుపొంటూ వచ్చాయి. ఇప్పుడు గూడా నెలకుపొంటున్నాయి. 1920 లో తుర్కిస్తాన్ (ఇప్పటి మధ్య ఆసియా) ప్రభుత్వ విశ్వ విద్యాలయం తాష్కెంట్‌లో స్థాపింపబడింది. మొట్ట మొదటి మధ్య ఆసియా ఉన్నత విద్యా సంస్థకు ఒక ప్రత్యేక రైలుబండి ప్రాథమికోపాధ్యాయులను, పరిశోధకులను మాస్కోనుండీ తీసుకొనివచ్చింది. పట్టభద్రులైనవారు తమ తమ రిపబ్లిక్‌లకువెళ్లి తాము అభ్యసించిన విద్యను యితరులకు బోధించసాగారు. ఈ విధంగా ఉన్నత విద్య మధ్య ఆసియా అన్ని మూలలకు వ్యాపించింది.

నేడు మధ్య ఆసియా సోవియట్ రిపబ్లిక్ అన్నిటికీ స్వంత విశ్వ విద్యాలయాలు, విజ్ఞానశాస్త్ర పరిషత్తులు, వైజ్ఞానిక పరిశోధక సంస్థలు ఉన్నాయి. పూర్వం మధ్య ఆసియా ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులయినవారు వీటికి అధిపత్యం వహిస్తున్నారు. ఆ విశ్వ విద్యాలయం 16,000 మంది ప్రవీణులకు శిక్షణ నిచ్చింది.

సోవియట్ పరిపాలన మొదలైన నుండీ మధ్య ఆసియా రిపబ్లిక్‌లు శరవేగంతో అభివృద్ధి చెందసాగాయి. 1928 లో పరిశ్రమ పెట్టుబడులు 112 మిలియన్ రూబుళ్ళు ఉంటుండగా 1932 నాటికి 710 మిలియన్లకు పెరిగాయి. మొత్తం ఉత్పత్తి విలువ 255 మిలియన్ రూబుళ్లనుండి 750 మిలియన్ రూబుళ్లకు పెరిగింది. జాతీయ ఆదాయంలో పరిశ్రమలు భాగం 13 శాతమునుండి 21 శాతానికి పెంపొందింది. ఉజ్బెకిస్తాన్‌లో యంత్రాగారాలు నిర్మింపబడ్డాయి. ఈ పరిశ్రమల ఉత్పత్తి ఉజ్బెక్ జాతీయులకేగాక, అన్ని జాతులవారికీ ఉపయోగపడసాగింది. 'ఆష్ పెర్స్పటిల్‌మాష్' యంత్రాగారం అది తయారుచేసే ఉపకరణ యంత్రాలను దుషాంబే, అష్కాబాద్, ఫెర్గనా తదితర మధ్య ఆసియా నగరాలకు సరఫరా చేస్తున్నది. అక్కడ తయారయ్యే రసాయనిక యంత్రాలు మధ్య ఆసియా రిపబ్లిక్ అన్నింటికీ అందజేయబడుతున్నాయి. తజికిస్తాన్, తుర్క్‌మీనియా, కిర్గిజియా, అజర్‌బైజాన్, అర్మీనియా హైతాల్లో వాడబడుతున్న యంత్రాల్లో దాదాపు అన్ని ఉజ్బెక్ వ్యవసాయ యంత్రాగారాల్లో తయారు అయినవే.

## సమిష్టి కృషి :

సమిష్టి కృషి ద్వారా శక్తివంతమైన విద్యుత్ కేంద్రాలు వంట కాలువలు, బ్రహ్మాండమైన రిజర్వాయర్లు నిర్మింపబడ్డాయి. ఉజ్బెకిస్తాన్‌లోని ఫెర్గనాలోయకు, దానికి అంటిపెట్టుకొని కిర్గిజియాలోవున్న ప్రాంతాలకు, తజికిస్తాన్ ప్రాంతాలకు నీటి పారుదల సదుపాయాలు వుండేవికావు. వత్తి పాలకు కావలసిన నీటిని అందజేయగల 270 కిలో మీటర్ల పొడవున ఫెల్టనా కాలువను త్రవ్వడానికి ఉజ్బెక్ విజ్ఞాన శాస్త్రవేత్తలు పూనుకొన్నారు. ఉజ్బెకిస్తాన్, కిర్గిజియా, తజికిస్తాన్‌లకు చెంది 200,000 మంది సమిష్టి వ్యవసాయ క్షేత్రదారులు సమిష్టి కృషితో మనుపెన్నడూ కనీ వినీ యెరుగని వంతటి స్వల్పకాలంలో 45 రోజుల్లో, యీ కాలువను నిర్మించారు. సమిష్టి కృషి ద్వారా ఉజ్బెకిస్తాన్, కిర్గిజియాలు పూర్వపు బీడు భూములను పంట భూములుగా మరుస్తున్నాయి. స్టెప్పీలను పంట భూములుగా మర్చడంవల్ల యీ మూడు రిపబ్లిక్‌లకూ లక్షల హెక్టారుల సేద్యపు భూమి అదనంగా అభిస్తుంది. ఉజ్బెకిస్తాన్, తజికిస్తాన్, కిర్గిజియా, తుర్క్‌మీనియాల ప్రజల, బ్రహ్మాండమైన రిజర్వాయర్లనూ, మధ్య ఆసియాలో కెల్లా పెద్దవిగా ఉండబోయే, నూరెక్, లోక్తాగుల్ జల విద్యుత్ కేంద్రాలనూ నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులు మధ్య ఆసియాల రిపబ్లిక్‌లకు అనేకంగా 3.5 మిలియన్ హెక్టార్ల సారవంతమైన పంట భూమిని కల్పిస్తాయి.

## సరిహద్దుల మీదుగా స్నేహమార్గం :

సరిహద్దులు వివిధ ప్రజలమధ్య స్నేహానికీ, సహకారానికీ అడ్డంకులను కల్గించడంలేదు. భూగర్భ శాస్త్రజ్ఞులు బుఖారాలో బ్రహ్మాండమైన "గ్యాస్" నిధులను కనుగొన్నారు. ప్రమంచంలో కెల్లా పెద్దదయిన బుఖారా—ఉరల్ గ్యాస్ పైప్ లైన్ ఇక్కడినుండే ప్రారంభమయి వత్తిడిమీద ఉత్పత్తి అవుతూ సాగింది. 'ఆష్ పెర్స్పటిల్‌మాష్' యంత్రాగారం అది తయారుచేసే ఉపకరణ యంత్రాలను దుషాంబే, అష్కాబాద్, ఫెర్గనా తదితర మధ్య ఆసియా నగరాలకు సరఫరా చేస్తున్నది. అక్కడ తయారయ్యే రసాయనిక యంత్రాలు మధ్య ఆసియా రిపబ్లిక్ అన్నింటికీ అందజేయబడుతున్నాయి. తజికిస్తాన్, తుర్క్‌మీనియా, కిర్గిజియా, అజర్‌బైజాన్, అర్మీనియా హైతాల్లో వాడబడుతున్న యంత్రాల్లో దాదాపు అన్ని ఉజ్బెక్ వ్యవసాయ యంత్రాగారాల్లో తయారు అయినవే.



సాంకేతిక నిపుణులు అంతరిక్షనౌకకు బహిరావరణం అమరుస్తున్నారు. అంతరిక్షనౌక వాతావరణపు దట్టమైన పొరలగుండా వెళ్లుతున్నప్పుడు ఈ బహిరావరణ అత్యధికోష్ణోగ్రతనుంచి దానిని రక్షిస్తుంది. తర్వాత అది పడిపోతుంది.

# అక్టోబర్ విప్లవం: ఆసియాఫ్రికా దేశాలు

సామ్రాజ్య వాద దేశాలు ఆసియా—ఆఫ్రికా దేశాలను స్వాధీనం చేసుకొన్నవాడే వలస పెత్తందారీ వ్యతిరేక యుద్ధ చరిత్ర ప్రారంభమయింది. అయినా, అక్టోబరు సోషలిస్టు విప్లవం 1917 లో విజయం పొందినాకే వలస పెత్తందారీ వ్యవస్థకు వివక్షత ప్రారంభమయింది. ఆసియా, ఆఫ్రికా దేశాలలో జాతీయవిముక్తి ఉద్యమ విజయానికి నిజమయినవరిస్థితులు ఏర్పడ్డాయి. సామ్రాజ్యవాద శ్రేణిలో గండి కొట్టబడింది. దాని ఆర్థిక, రాజకీయ సైనికశక్తి సన్నగిల్లాయి. ప్రపంచపు మొట్టమొదటి సోషలిస్టు దేశం ప్రపంచ విప్లవానికి ఒక పెట్టని కోటగా, ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలను విప్లవాత్మకంగా తయారుచేసే మహత్తరశక్తిగా రూపొందింది.

సోవియట్ రాజ్యం ఆస్తిత్వంలోకి వచ్చిన వెంటనే సమస్త పీడిత ప్రజలకు స్వాతంత్ర్యంకోసం పిలుపు నిచ్చింది. లెనిన్ జారీ చేసిన శాంతి శాసనం, శ్రామిక ప్రజలు, పీడిత ప్రజల హక్కుల శాసనం, రష్యా ప్రజల హక్కుల శాసనం, "రష్యా, పాచ్య దేశాల సమస్త ముస్లిమ్ శ్రామిక ప్రజలకు" సోవియట్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి, సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాన్నీ, పీడిత ప్రజల విముక్తి పోరాటాన్ని బలపర్చే విధానాన్ని అనుసరిస్తున్న ఒక కొత్త రాజ్యం ఆస్తిత్వంలోకి వచ్చిందని ఆసియా, ఆఫ్రికా ప్రజలకు స్పష్టం చేశాయి.

ప్రజల విముక్తి గురించిన లెనిన్ భావాలు తరుణ సోవియట్ రాజ్యం తీసుకొన్న నిర్దిష్ట చర్యలలో క్రోడీకరింపబడ్డాయి. ఆ యా కాలాల్లో జారిస్టు ప్రభుత్వం చైనామీద రుద్దిన వివిధ ఒడంబడికలో నిర్దేశింపబడిన ప్రత్యేక హక్కులను, సౌకర్యాలను అది త్రోసిపుచ్చడం, ఇరాన్, టర్కీల తదితర దేశాలకూ జారిస్టు రష్యాకు వుండిన సమాన హోదాలు లేవి ఒడంబడికలను అది రద్దు చేయడం, ఆసియా ప్రజలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటాన్ని సులభసాధ్యం చేశాయి. వలస పెత్తందార్లకు వ్యతిరేకంగా అఫ్ఘనిస్తాన్ జరిపిన పోరాటానికి సోవియట్ సోషలిస్టు రాజ్యం చాలా సహాయం చేసింది. దాని స్వాతంత్ర్యాన్ని గుర్తించి, దానితో దౌత్య సంబంధాలను స్థాపించుకొన్న మొట్ట మొదటి దేశం సోవియట్ దేశమే. 1901 లో జరిగిన సోవియట్—అఫ్ఘనిస్తాన్ స్నేహ ఒడంబడిక అఫ్ఘనిస్తాన్ తన అంతర్జాతీయ స్థానాన్ని పటిష్టం చేసుకోడానికి చాలా తోడ్పడింది.

1930 లో సామ్రాజ్యవాదులు టర్కీని విభజించడానికి సన్నద్ధ మవుతున్నప్పుడు, కెమాల్ అటాతుర్క్ నాయకత్వంలోని దాని విప్లవాత్మక ప్రభుత్వాన్ని గుర్తించిన మొట్ట మొదటి దేశం కూడా సోవియట్ దేశమే. ఒక సంవత్సరం తర్వాత దానితో "స్నేహ, సౌభ్రాతృత్వ" ఒడంబడికను చేసుకొన్నది. తర్వాత సామ్రాజ్యవాదులు టర్కీకి ఆర్థిక దిగ్బంధనలు కలుగజేసినప్పుడు, సోవియట్‌దేశం తానే ఆర్థిక యిబ్బందుల్లోనున్నా, తరుణ టర్కీకి రిపబ్లిక్‌కు ఆర్థిక సహాయాన్ని (కోటి విదేశీమారకపు రూబుళ్లు సాంకేతిక సహాయాన్ని అందజేసింది. సోవియట్‌దేశపు ప్రముఖ సైనిక నాయకుడు ఎమ్. వి. ఫ్రున్జే టర్కీకి పంపింపబడ్డాడు. సామ్రాజ్యవాదులకు, దాసీదారులకు వ్యతిరేకంగా టర్కీ ప్రజలు జరిపిన పోరాటం విజయవంతం కావడానికి ఆయన తోడ్పడ్డారు.

## చారిత్రాత్మక ప్రాముఖ్యం

జాతీయ విముక్తి ఉద్యమాల భవిష్యత్తును అక్టోబరు విప్లవంయొక్క చారిత్రాత్మక ప్రాముఖ్యం గురించి ప్రపంచ జాతీయ విముక్తి ఉద్యమ నాయకులు అనేకులు గొప్పగా చెప్పారు. ప్రముఖ చైనీస్ విప్లవాత్మక ప్రజాస్వామ్యవాది సన్ యాట్—సెన్ దానిని "మానవ జాతి ఆశా జ్యోతి" అని పేర్కొన్నారు. స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ, ప్రపంచ చారిత్రక పరిణామాల్లో అక్టోబరు సోషలిస్టు మహా విప్లవంయొక్క మహత్తర పాత్రను గుర్తించి పేర్కొన్నారు.

"సోవియట్ విప్లవం మానవ సమాజాన్ని బ్రహ్మాండంగా ముందుకు తీసుకొని పోయిందనడంలో నా కల్లంటి సందేహంలేదు. అది వెలయడానికి సాధ్యపడిన జ్యోతిని అది వెలిగించింది. ప్రపంచం పురోగమించగల మార్గాన నాగరికతకు అది పునాది వేసింది." ఇండోనేషియా స్వాతంత్ర్య - సమర నాయకుల్లో ఒకడు, ప్రస్తుత అధ్యక్షుడు అయిన సుకార్నో 1917 నవ్య విప్లవం గురించి యీవిధంగా వ్రాశారు. "మహత్తర చారిత్రక సంఘటన జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాటం జరుపుతున్న ఆసియా ప్రజలను విస్మయపర్చింది. తాము కూడా, చివరకు, న్యాయంకోసం జరిగే పోరాటంలో విజయాన్ని సాధించి తీరుతామన్న విశ్వాసాన్ని వారిలో బలపర్చింది.

"సోవియట్‌దేశంతో స్నేహానికి మేము గొప్ప విలువ నిస్తున్నాము. అక్టోబరు విప్లవ ఫలితంగా దాని ప్రజలు, సామ్రాజ్యవాదపు గొలుసులోని బలహీనపు కొలికిని తెగగొట్టి, ఆసియా జారిస్టు సామ్రాజ్యాన్ని కూలద్రోసి, బానిసలు గావింపబడిన మానవాళికి స్వాతంత్ర్య మార్గాన్ని తెరిచింది" అని ఘనా అధ్యక్షుడు క్వామా అంక్రుమా ప్రకటించారు. "సామ్రాజ్యవాదం, వలస పెత్తందారీ విధానాలను కూల్చడానికి సోవియట్ ప్రజలు జరిపిన పోరాటం సోషలిస్టు రిపబ్లిక్‌ల మహత్తర సంఘటనను చేకూర్చడం, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికీ, భూమండలపు అన్ని ప్రాంతాల్లో వలస విముక్తికీ నిర్ణయాత్మకంగా దోహదం చేసింది." అక్టోబరు విప్లవం తర్వాత చరిత్ర, ఇంతకు ముందు యెన్నడూ కనీ వినీ ఎరుగనంతగా, అతివేగంగా పురోగమించిందని గూడా ఘనా అధ్యక్షుడు అన్నారు. తమ ఎలుకుబడిలోని ప్రాంతాల్లో భూమండలపు ఆరవభాగాన్ని [illegible] దానికి అతి పెద్ద సామ్రాజ్య [illegible] యేకమయినా, అక్కడ పీడిత ప్రజల స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించగల ఒక జ్యోతి వెలిగింది.

ఈ ప్రాంతం తూర్పు జ్యోతి ఆసియా, ఆఫ్రికా దేశాల్లో స్వాతంత్ర్య జ్యోతులను వెలిగించి జాతీయ విముక్తి ఉద్యమాలు అభివృద్ధి కావడానికి దోహదం చేసింది. చైనాలోని 1919 మే 4 వ తేదీ ఉద్యమం, 1919 లో కొరియాలోని ఒపాటు వ్యతిరేక తిరుగుబాటు, 1918—1900 కాలంలో భారతీయ దేశ భక్తుల సాయుధ చర్యలు, ఇరాన్‌లోని జెంగేలిజ గెరిల్లా ఉద్యమం, తిరుగుబాటు, విప్లవ సంఘాల యేర్పాటు (1918—1921), ఈజిప్టులో అనేక ప్రజా తిరుగుబాట్లు (1919—1921) రష్యా విప్లవం జరిగిన తర్వాత జరిగిన సంఘటనలు యిలాంటివి.

అక్టోబరు విప్లవానంతరం బాగా అభివృద్ధి పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాల్లో సాంఘిక శక్తులు—కార్మికవర్గం, జాతీయ బూర్జువా సామ్రాజ్యవాద వ్యతిరేకోద్యమంలో యేకమయ్యాయి. స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్యం అన్న నినాదాలతో జాతీయ సంస్థలు నెలకొల్పబడ్డాయి. ఉదాహరణకు, బ్రిటిష్ పరిపాలిత బూర్మా ఆఫ్రికాలో తూర్పు ఆఫ్రికా జాతీయ సంస్థ, కేంద్ర గినియా సంస్థలాంటి రాడికల్ సంస్థలు స్థాపింపబడ్డాయి. పశ్చిమాఫ్రికాలోని లాఫ్రికన్ జాతీయ కాంగ్రెస్‌లో, జాతీయ మేధావివర్గ ప్రతినిధులు, కొండ జాతుల నాయకులు స్థానిక రాడికల్ నాయకత్వానికి వచ్చారు. ప్రముఖ సైనిక సంస్థల ప్రభావం జాగా హెచ్చింది. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల్లో రాజ్యసంఘాలు కార్యకలాపాలు ప్రారంభించాయి. ఈ సంస్థలే ఆఫ్రికన్ రాడికల్ నాయకులకు శిక్షణా సంస్థలు అయ్యాయి.

## అభ్యుదయశక్తుల పతాక సోషలిజం

సోవియట్ రాజ్యం బలపడి, సోషలిస్టు నిర్మాణం ముమ్మరంగా కొనసాగడంతో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని పొసాగిస్తున్న ప్రజలకు సోవియట్ సహాయం క్రమంగా హెచ్చుసాగింది. సోవియట్‌దేశపు విదువకుండా తమ అంతర్జాతీయ ధర్మాన్ని నెరవేర్చుతూ వచ్చింది. ఈ సహాయం ఇవ్వ సైనిక, రాజకీయ పద్ధతులతో పరిమితమై ఉండిపోలేదు. కాని పెట్టుబడిదారీ విధానం, దానివలన పెత్తందారీ వ్యవస్థకు సంభవించిన సంక్షోభం మొదటి దశలో సామ్రాజ్యవాద వ్యతిరేక ధ్యమం నిర్మయాత్మకమైన విజయాలను సాధించలేదు. తర్వాత ఒక కొత్త జాతీయ విముక్తి ఉద్యమం వెలువ ప్రారంభమయింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో సోవియట్ దేశం, సమస్త శాంతిప్రియ ప్రజలు విజయం పొందిన ఫలితంగా సోషలిజం ఒక ప్రపంచ వ్యవస్థగా రూపొందడంవల్ల, సామ్రాజ్యవాదానికి పెద్ద దెబ్బ తగిలింది. ఫాసిస్టు వ్యతిరేక విమోచన యుద్ధంలో వలస ప్రాంతాల్లో ప్రజాస్వామ్య పరిణామాలు విస్తృతమయి, బాగా వేళ్లు నాటుకొన్నాయి. జాతీయ విముక్తి ఉద్యమాలు కొట్టిన దెబ్బలకు సామ్రాజ్యవాదంయొక్క వలస పెత్తందారీ విధానం కూలిపోసాగింది. పూర్వపు వలసల్లో ఒకటి తర్వాత ఒకటిగా సర్వ సత్తాధికార రాజ్యాలు రాసాగాయి.

ఆసియా, ఆఫ్రికాల ప్రజల సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నేటికి గూడా కొనసాగుతునే వున్నది. అభివృద్ధి చెందుతున్న దేశాలకూ, సామ్రాజ్యవాద రాజ్యాలకు మధ్యవున్న రాజకీయ, అర్థిక సంబంధాలలో కూడా యీ పోరాటం కొనసాగుతున్నది. నిజమైన జాతీయ స్వాతంత్ర్యంకోసం జరిగే పోరాటంలో ఆసియా, ఆఫ్రికా, ప్రజలు సహాయంకోసం సోవియట్‌దేశం, ఇతర సోషలిస్టు దేశాలవైపు చూస్తున్నారు. ఆసియా, ఆఫ్రికాలలో తిరిగి వలస పెత్తందారీ వ్యవస్థను స్థాపించాలని ప్రయత్నిస్తున్న సామ్రాజ్యవాదులకు ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ పెద్ద అవరోధంగా ఉంటున్నది. అక్టోబర్ విప్లవ ఫలితమే యిది.

కొన్ని దేశాలు పెట్టుబడిదారీతరహాలోనూ నడిచిన ఆసియా, ఆఫ్రికాలో శాస్త్రీయ సోషలిజం భావాలు అంతకంతకూ ఎక్కువవుతున్న విషయంలో కూడా దీని ప్రభావం వ్యక్తమవుతున్నది. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల్లో సోషలిజం నవ సమాజ నిర్మాణ కార్యక్రమం రూపొందింది. జాతీయ ఆర్థిక రంగ నిర్మాణంలో, సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో ఘన విజయాలు సాధిస్తున్న అక్వ అరబ్బు రిపబ్లిక్, బర్మా, ఘనా, గినియా, మాలీల విషయంలో యిదే వ్యక్తమవుతున్నది. ఈ దేశాల్లో అసలు పరిష్కరింపబడుతున్న నిర్దిష్ట సాంఘిక, ఆర్థిక మార్పులు విప్లవాన్ని బలపర్చి, సోషలిస్టు ప్రపంచాన్ని సుసంఘటితం చేస్తున్నాయి.

1917 లో ప్రప్రథమంగా విజయం పొందిన సోషలిజం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సమస్త అభ్యుదయ శక్తులకూ పతాకగా ఉంటున్నది.

సోవియట్ కర్మాగారం. వీరు అంతర్జాతీయ కూర్పు పనివారి మేలిమిట్టు

ఫోటో : వి. షుస్తోవ్, నొవోస్తి ప్రెస్ ఏజన్సీ.

# వై. ఇటింగర్

# సోవియట్ పరిపాలన

(2 వ పేజీ తరువాయి)

రష్యాలోకంటే ఐదు రెట్లు ఎక్కువ.

ఉన్నత, ప్రత్యేక సెకెండరీవిద్యాసంస్థల సంఖ్య ముఖ్యంగా బాగా ఎక్కువవుతున్నది. 1914—1915 విద్యా సంవత్సరంలో 181,000 మంది విద్యార్థులు చదువుకొంటుండగా 1964—1965 విద్యా సంవత్సరంలో 7 మిలియన్లమంది విద్యార్థులు చదువుకొంటూ ఉండినారు. సోవియట్ దేశంలో విద్యాబోధన ఉచితం. విద్యార్థులకు ప్రభుత్వ ఉపకారవేతనాలు కూడా యివ్వబడుతాయి.

సోవియట్ దేశంలో వైద్య సంస్థల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. విప్లవానికి పూర్వపు రోజులో పోల్చి చూచినట్లయితే వీటి సంఖ్య అనేక రెట్లు పెరిగింది. 1913 తో పోల్చినట్లయితే డాక్టర్లసంఖ్య 208,000 నుండి 523,000 కీ, ఆస్పత్రి మంచాల సంఖ్య 208,000 నుండి 2,133,000 కీ పెరిగాయి.

సోవియట్‌దేశంలో అనేక అంటువ్యాధులు పూర్తిగా నిర్మూలింపబడ్డాయి. ప్రజలకు వ్యాధులు సోకడం తగ్గిపోతున్నది. శిశు మరణాల సంఖ్య బాగా తగ్గిపోయింది. సోవియట్ మామవుని జీవితప్రమాణం 70 ఏళ్లకుపెరిగింది విప్లవానికిపూర్వం ఇది 32 సంవత్సరాలే!

వసతిగృహాల నిర్మాణం బాగా ఎక్కువవడంతో జీవన పరిస్థితులు మెరుగవుతున్నాయి. 1965 ప్రథమార్ధ భాగంలోనే సోవియట్ ప్రజలకు 21 మిలియన్ చదరపు మీటర్ల 500,000 కొత్తవాటా యిళ్లు లభించాయి. 1913 లో రష్యన్ నగరాల్లోని మొత్తం నివాసగృహాల విస్తీర్ణం 180 మిలియన్ చదరపు మీటర్లు మాత్రమే.

సోవియట్ ప్రజలజీవితంలో ఈనాడు మచ్చుకైనా కనబడని కొన్ని విషయాలు ఉన్నాయి. వాటిని సంఖ్యల్లో చెప్పటం అసాధ్యం.

సోవియట్‌దేశం దోపిడీ వర్గాలు పూర్తిగా అంతమొందింపబడ్డాయి. పీడింపేవారు దోపిడీయులుగానీ, విదేశీయులుగానీ—నేడు లేరు.

నిరుద్యోగం 35 సంవత్సరాలక్రితమే శాశ్వతంగా అంత మొందింపబడింది. సోవియట్ దేశంలో నేడుపరిపాలనచేసే జాతులుగానీ, పీడించే జాతులుగానీ లేవు.

సోవియట్ దేశపు 15 రిపబ్లిక్‌లలోని ప్రజలందరూ ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో సమాన హక్కులను అనుభవిస్తున్నారు.

## మానవుని ప్రపంచపు సంతా సౌఖ్యం కోసమే

(2 వ పేజీ తరువాయి)

కార్యాన్ని అవలంభిస్తున్నది. ఈ మాటలను నిజాల్లో రుజువుగామా, పశ్చిమ జర్మనీలోమా స్పష్టంగా విన్నాను. ఆ దేశాలలోని ప్రముఖులే కొంద రా మాటలు అంటున్నారు. వారి వాదం ఇది. సోవియట్ ప్రజలు మానవోచిత ఉత్తమజీవితాన్ని గడుపుతున్నారు గదు! వారికి సోషలిస్టు సోవియట్ యూనియన్‌నీ, పెట్టుబడిదారీ రాజ్యాలనూ పోల్చడం అర్థంలేదా అంతరించిపోతుంది. ఎందుచేతనగా సంపదలంటే పెట్టుబడిదారీవిధానమనేఅర్థం.

ఇది నిస్సందేహంగా కావాలని కల్పించిన అబద్ధం. అసంగతమైన విషయంకూడా. పెట్టుబడిదారీ విధానంలో సామాన్యప్రజలు ధనవంతులుకారు. వేలాది ప్రజలను దోచుకుంటూ కొద్దిమంది వ్యక్తులు మాత్రమే ధనవంతులవుతారు. సోషలిజం అంటే అందరికీ దారిద్ర్యమేనని పెట్టుబడిదారులంటారు. కాని అంతకంటె అశ్లీలంకలిగించే విషయం ఏమిటంటే అలాంటి ఆ[illegible] మాటలు ఒక పెట్టుబడిదారుని [illegible] త్రమే వినబడటంలేదు. [illegible]"మని, "విప్లవ సిద్ధాంతకర్తల"మని [illegible]నేవారు కూడా కొంతమంది, ఉత్తమజీవితాన్ని గడపడమన్నా, సౌఖ్యవంతమైన జీవితాన్ని గడపడమన్నా విప్లవవాదికి అవమానకరమని వాదిస్తున్నారు. వారి అభిప్రాయంలో విప్లవవాది, సోషలిస్టు అయినవాడు పేదవాడై ఉండాలి. కడుపునిండా తిండి తినకూడదు. మంచి బట్టలు కట్టుకోకూడదు. అతడు ఉత్తమజీవితాన్ని ప్రారంభించగానే పెట్టుబడిదారుడై పోతాడు.

అది ఎన్నటికీకాదు. సామాన్య ప్రజలకు అక్కలాది శ్రామిక ప్రజలకు ఉత్తమమైన, ఎక్కువ భద్రమైన, ఆనందదాయకమైన జీవితాన్ని నిర్మించడంకోసమే విప్లవాలు వస్తాయి. సోషలిజం, యాంత్రికమైది ప్రజలకూ ఉన్నతజీవన సౌకర్యాలను నెలకొల్పుతుంది. ప్రజలకు గృహాలను, వస్త్రాలను ఆహారాన్ని, విద్యను ఇస్తుంది. విజ్ఞానశాస్త్రాన్ని కళలను అభివృద్ధిచేస్తుంది. ఆధునిక సంస్కృతిని సాధించిన విజయాల నన్నిటినీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తుంది.

ప్రతి కార్మికుడూ కలలుగనే సౌఖ్యవంతమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది. గనుకనే అది వారిని ఆకర్షిస్తోంది. తానూ తన పిల్లలూ, మనుమలూ సుఖంగా ఉండాలని ప్రతి శ్రమజీవీ కోరుకుంటాడు. అది సోషలిస్టు వ్యవస్థలోనే సాధింపబడుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలోనే సాధ్యపడదు.

# అక్టోబర్ మహావిప్లవం-

(2 వ పేజీ తరువాయి

దేశంలో తన సాంఘికరాజకీయ భావాలు యీవిధంగా తెలియజేయగలిగారు: "ప్రపంచ సమస్యలను, భారతదేశ సమస్యలూ పరిష్కరించడానికి సోషలిజం ఒక్కటేమార్గం. ఎందువల్లనంటే, సోషలిజం ద్వారా తప్ప దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని, భారతప్రజల పరాధీనతనుతొలగించడానికి వేరుమార్గంలేదు.

ఉదాహరణగా, రష్యాలోని సోషలిస్టు విప్లవం భారత మహాప్రజలు, జాతీయ, సాంఘిక సమస్యల్ని పరిష్కరించడానికి గొప్ప ప్రభావాన్ని కలుగజేసి, వారి పరిస్థితిని కొత్తస్థాయికి తీసుకొని పోవడానికి తోడ్పడింది. అంతేగాక సోవియట్ దేశంయొక్క లక్ష్యత్వం, అది సాధించిన విజయాలు సామ్రాజ్యవాద సామ్రాజ్య వ్యవస్థలున్న భారతదేశం, ఇతర దేశాలనుండి విప్లవంతో ప్రముఖపాత్రను వహించాయి. ఈనాడు, అక్టోబరు మహా విప్లవంతో ప్రారంభమయిన ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ అభివృద్ధి యీ దేశాల జాతీయోద్యమాల్లోనమహత్తర శక్తిగా ఉంటున్నది.

# యువజన సమాఖ్య: దాని కార్యకలాపాలు

సోవియట్ యువక కమ్యూనిస్టు సంఘం, విద్యార్థి సంఘం, యువక ట్రేడ్‌యూనియన్ సంఘం, యువ నటకు

## సంగీతవాద్య నిర్మాణ రంగం

(1 వ పేజీ తరువాయి)

జరుపుతున్నాము....." అని ఆయన చెప్పగా "వయొలిన్ వాయించడం కూడా గదా! దానితో మీ సంబంధం ఎంతుంది?' అన్నాను.

"నిలచే. అది విదేశీయులకు. కాని, మన శతాబ్దిపైగా గానంలో సంగీత పద్ధతులు అనుసరించుకుంటూంది. మన గాత్ర సంగీతానికి ఉపయోగంగా అమరిన చక్కని వాద్యం వయొలిన్. ఉత్తరాదులోనే సారంగి వెంట లయినవాటిని వాయించుకుంటారు. దక్షిణాదిలో పూర్వం "కొంచిరా" అనే పద్ధతి ప్రధాన వాద్యానికి చాల వ్యాప్తిలో వుండేది. నేటికీ అక్కడక్కడ వుంది. కొంచిరా అంటే, తాళాలు జతపరచి వాటికి కరు పోటితో సుందరంగా ధ్వనులు కలిగిస్తూ వాద్యంగా వినియోగించడం. వయొలిన్ మన దేశానికి వచ్చిన తర్వాత దానిని చక్కని వాద్యంగా వినియోగించుకొన్నారు మన విద్వాంసులు. దానిని మన సంప్రదాయానికి అనుగుణంగా సాధన చేసుకున్నాము. కనుక దానిలో పరిశోధన కూడా అవసరం" అంటూ ఆయన పరిశోధన వివరాలు తెలిపారు.

వయొలిన్‌ను తెల్లవారు జాతి కళ తోను, సైన్ ఆఫ్ జాతి కళతోను తయారు చేస్తారు. వాతావరణంలోని మార్పుల వల్ల ఈ కర్ర టీటలువారి విడిపోతుంది. అలాటిది జరుగకుండా ధ్వని పేటికలోపల ఈ కొనమంచి ఆ కొనకు ఒక కర్ర అమర్చారు. దానివల్ల ధ్వనిపేటిక వ్యవస్థకు ధ్వనాత్మకగుణంకూడ ఎక్కువయింది.

వయొలిన్ కమానును స్పేక్‌వుడ్ (పామ్ చారలున్న ఒకరకం కర్ర)తో తయారుచేసి పరి [illegible] తయారు చేస్తారు. వాతావరణంలోని మార్పులు ఈ కర్ర టీటలువారి విడిపోతుంది. అలాటిది జరుగకుండా ధ్వని పేటికలోపల ఈ కొనమంచి ఆ కొనకు ఒక కర్ర అమర్చారు. దానివల్ల ధ్వనిపేటిక వ్యవస్థకు ధ్వనాత్మకగుణంకూడ ఎక్కువయింది.

[illegible] ఈ వాద్యంలోని ప్రత్యేకత: అన్ని రకాల [illegible] వాద్యాలు తయారు చేస్తున్నది అయినా, సితార్, వీణ, తంబుర, ఫ్లూట్, క్లారినెట్ మొదలగునవి మారలేదు. వాస్తవానికి తయారు చేయడం లేదు. శ్రీ మిశ్రా ఈ వాద్యాలన్నిటికీ డైరెక్టర్ పదవి స్వీకరించిన తర్వాత [illegible] వాద్యాల నైపుణ్యం, నాణ్యం [illegible] ప్రత్యేకంగా ఆంధ్ర వహిస్తున్నారు. [illegible] తంబురా, మంచితనం తయారుచేశారు.

శ్రీ మిశ్రా పేరుకు తగినట్టు, మనకు [illegible] సౌజన్య సౌకర్యాలు మిశ్రమం [illegible] శ్రద్ధతో ప్రతిదీ వివరించడం [illegible] నేని, ఎన్నో అపూర్వ విషయాలు గ్రహించి [illegible] తీసుకుని వస్తున్నప్పుడు, ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాద్‌లోనూ ఇటువంటి కేంద్రం వుంటే ఎంతో బాగుండునని అనిపించింది.

హైదరాబాద్ నైసర్గికంగా భారత మధ్య భాగంలోనుంది; ఉత్తరాది దక్షిణాది సంస్కృతుల సంగమస్థలి. అక్కడ సాత్త్విక సంగీతంతోపాటు పాత్రతా సంగీతాని ప్రదేశం ఎక్కువగావుంది. అలాటిచోట ఇటువంటి సంగీత వాద్యాల అభివృద్ధి కేంద్రం నెలకొల్పితే, ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఈ వాద్యాల నిర్మాణానికి అవసరమైన సాధన సామగ్రికి, కళాకారులకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతలేదు. "అలాటికేంద్రం హైదరాబాద్‌లో నెలకొల్పితే, నేను, మరి [illegible] నుంచి కావలసిన సహకారం చేస్తాము" అని మీనా ఇస్తారు శ్రీ మిశ్రా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు, అఖిలభారత [illegible]

# గ్రంథసమీక్ష

## సమగ్ర ఆంధ్ర సాహిత్యం

(ప్రచురణ సంపుటం. మహి రాయలయుగం టులు: 280. వెల రూ: శ్రీ ఆరు. ది నెలు: 5 00. ప్రాప్తిస్థానం: ఎం.శేషాచలం అండ్ కంపెనీ, మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాద్.)

ప్రబంధంటంలో పొందుపరచిన మహాకవుల యుగం క్రీస్తు శకం 1500 నుండి సుమారుగా 70 సంవత్సరాలు. సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీ కృష్ణదేవరాయలు ఉదయించిన కాలం. ఈ 70 సంవత్సరాల ఆంధ్ర సాహిత్యంలో స్వర్ణ యుగంగా పరిగణింపబడ్డాయి.

శ్రీ ఆరుద్ర ఈ యుగం ప్రధాన రాజకీయ సాంఘిక పరిస్థితిని, సాహిత్యంపై తత్ఫలితాన్ని మొదటి 16 పుటలలో వర్ణించారు. పెదన, నందిపేన ద్వ్యర్థిలింగకావ్యం రచించిన తొలి గోనరాజు, మైరావణ చరిత్ర వ్రాసిన మాదయ్యకవి, అయలక్షణ విలాసమనే అపూర్వ గ్రంథం వ్రాసిన సుమంచిభట్టు, [illegible] కల్పితమైన కథతో రాజశేఖర చరిత్ర వ్రాసిన మాదయగారి మల్లన, కృష్ణరాయలు, నంది తిమ్మన, కృష్ణార్జున యుద్ధగాథ వర్ణించిన అల్లసాని పెద్దన, చిత్ర భారతం రచించిన చరిత్ర [illegible] గౌండ [illegible], గదాయుద్ధం, ద్విపద, సంస్కృత ప్రబంధ చంద్రోదయం నాటకానికి చంద్రికా వ్యాఖ్య రచించిన నాచెళ్ళ గోన బుద్ధారెడ్డి, శ్రీ కాళహస్తీశ్వర శతకం, శ్రీ కాళహస్తీశ్వర మహాత్మ్యం వ్రాసిన ధూర్జటి, కవికర్ణ రసాయనం రచించిన నంది సింగన సరవయ్య, రాధా మాధవుల అశ్లీల శృంగారాన్ని తొలగించి ఆంధ్ర కావ్యం వ్రాసిన ప్రవహింపజేసి, రాధా మాధవ కావ్యం వ్రాసిన రాధా మాధవ కవి అని బిరుదుపొందిన చింతలపూడి ఎల్లన్న, పిడపర్తి నిమ్మయ్య, గురిజేపల్లి వ్రాసిన పిడపర్తి సోమనకవి, పాల్కురికి సోమనాథుని ద్విపద బసవ పురాణాన్ని పద్యకావ్యంగాను ప్రభులింగ లీలలు, ద్విపదంగాను వ్రాసిన పిడపర్తి సోమనాథుడు, ప్రభులింగలీలలు ఆధ్య కావ్యంగా చెప్పిన పిడపర్తి రెండవ సోమనన్న, తెలుగు సాహిత్యాన్ని తమ ద్విపదలతో, పదాలతో, చార్మికంలో, గద్యాలతో, వివిధ సాహిత్య ప్రక్రియలలో శ్రీమంతం చేసిన తాళ్ళపాక పెద తిరుమలయ్య, పెద అయ్యలనాథుడు, చిన తిరుమలనాథుడు, పోనేటి తిరువేంగళనాథుడు, తిరువేంగళనాథుడు సోదరులునువారు వివులంగా వివరించబడినారు.

ఇతర కవులు అవ్వ శీర్షికలో చంద్రహాస చరిత్ర రచించిన యాదవ మాత్యుడు, నవ చోళ చరిత్ర, మాల్యవ చరిత్ర, శంకర దాసమయ్యచరిత్ర, వీర సంగయ్యదేవ చరిత్ర, శివ్యవతీ భాగం—అనే బిరుదు ద్విపద కావ్యాలు వ్రాసిన పాపెట్టి లింగన్న, వరాహ పురాణం పూర్వభాగాన్ని బిదాశ్వాసాల ప్రబంధంగాను, భాగవతం షష్ఠ, ఏకాదశ, ద్వాదశ స్కంధాలను, నారసింహపురాణం ఉత్తర భాగాన్ని, సంస్కృత భాషలో రతిరహస్యంను రచించిన పూరిభట్టు, రుక్మాంగద చరిత్ర రచించిన ప్రౌఢ కవి మల్లన నిష్కల పురాణం ఆంధ్రీకరించిన ప్రౌఢ కవి మల్లన, పెదపాటి సోమన, పంచతంత్రం తెనిగించిన భాస్కరకవి, పాట గణితం తెనిగించి, తొమ్మిదాట కాళయ్యకు అంకితమిచ్చిన కోడూరి వల్లభాచార్యులు, మధ్వనచరిత్ర వ్రాసిన ఎఱ్ఱపాటి ఎర్రన, కృష్ణరాయల సకలకథాసారాన్ని అనువదించిన పుట్టేటి రామభద్రుడు, కవి సన్నగారుడు, ప్రయోగసారం అనే లక్షణ గ్రంథాలు వ్రాసిన మాచిరాజు బసవన్న, సకల ధర్మ సారం వ్రాసిన త్రిలోకశిఖరి, కనిచింతామణి, చంద్రదర్పణం వ్రాసిన లాక్షణికుడు వెలంకి లాతంభట్టు ఉన్నారు.

ఈ సంపుటిలో దాదాపు 40 మంది కవులు రచయిత శ్రవణానందంగా పేర్కొన్నారు.

—టి ఆర్.

## ఉత్తర భారత సాహిత్యములు

(ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ. మూల్యం: 4—50.)

ఒక ప్రాంతపు సాహిత్యం మరొక ప్రాంతపు వారు తెలుసుకొనడం, చదివి ఆనందించకల్గడం జాతీయ సమైక్యత కెంతైనా ముఖ్యం. ఒకటి వంటి కృషికి ప్రభుత్వ సాహితీ సాహిత్య చరిత్రము. ఈ గ్రంథంలో వంగ, ఆంధ్ర, పంజాబీ, కాశ్మీరి సాహిత్య ధోరణులను అందరికీ అందుబాటులో ఉండే సర్వరుని అందించారు అయితే రచయితలు.

వంగ వాఙ్మయ రీతులను వివరించిన ప్రతిభావంతుడు అచ్చటస్వామి నూటఆడ్వురుగా మారిన వంగ రచనల దగ్గిర నుంచి అత్యాధునిక సాహిత్యం పాఠకుల దాకా చక్కగా తెలియచేస్తారు. కవిత్వం, కథల రచనలలో ఆంగ్లానుకరణాన్ని తొలగించి ఆంధ్ర కావ్యం వ్రాసిన ప్రవహింపజేసి, రాధా మాధవ కావ్యం వ్రాసిన రాధా మాధవ కవి అని బిరుదుపొందిన చింతలపూడి ఎల్లన్న, పిడపర్తి నిమ్మయ్య, గురిజేపల్లి వ్రాసిన పిడపర్తి సోమనకవి, పాల్కురికి సోమనాథుని ద్విపద బసవ పురాణాన్ని పద్యకావ్యంగాను ప్రభులింగ లీలలు, ద్విపదంగాను వ్రాసిన పిడపర్తి సోమనాథుడు, ప్రభులింగలీలలు ఆద

# హరివంశము

రచన: శ్రీ పి. గణపతిశాస్త్రి

## ఉత్తరభాగము

గత ఆదివారం తరవాయి

## దశమ ఖండము

ఆ కారుణీయ పురాతన పుణ్యకథావేత్త తిరిగి శౌనకాది మునీంద్రు కీవిధంగా వ్యాఖ్యానించాడు. ఆ ప్రకారంగా సనాతనోపవేదగా చరిత్రం వివరించినదిమ్మట వైశంపాయనముని తిరిగి జనమేజయునకు కీ తీరులో వామనావతార చరిత్రం వివరించాడు.

### వామనావతార చరిత్ర

తపోధనులారా! మ రిబిసిమ్ము వామనమూర్తి ప్రాదుర్భావం సమగ్రంగా వివరించగలను. సావధాన మనస్కులై ఆలకించవలసినది. బ్రహ్మనూనపుత్రుడయిన మరీచి తనూజుడు, నిరంతర తపస్వీరి కశ్యపుడు. ఆ పుణ్యమూర్తికి దితి, అదితి అని ఇద్దరు సత్పుత్రులు. వారిలో దితికి హిరణ్యాక్ష హిరణ్యకశిపు లుదయించారు. అదితికి ధాత, అర్యముడు, విధాత, మిత్రుడు, వరుణుడు, అంశుడు, భగుడు, ఇంద్రుడు, వివస్వంతుడు, పూషుడు, పర్జన్యుడు, త్వష్ట అన్న నామధేయాలతో ఆదిత్యులు పన్నెండుగు రుద్భవించారు.

హిరణ్యకశిపుని అనంతరం ప్రహ్లాదుడు రాజయినా అసురుల నోడించగల శక్తి సామర్థ్యాలు లేక స్వర్లోకవిజయంలో కేవలం తటస్థనై ఖరి అవలంబించాడు. అటని తనుజుడు విరోచనుడయినా అట్టివాడే అయినాడు. అయితే అతని కుమారుడు బలి తండ్రి కన్న మిక్కిలి అత్యధికుడై తపస్సులో, దానంలో, సత్యంలో మరి ఇంతటివాడు లేడన్న మహా ఘనత ఘటించుకొన్నాడు. శాస్త్రవిజ్ఞానంలో, వినయంలో, కారుణికత్వంలో పితామహుడాదిగాగల వేలుపుపెద్దలచేనే శౌనాసనిపించుకొన్నాడు. దనుజులందరు బలి, ప్రపితామహుడు హిరణ్యకశిపునివంటి మహా బలశాలి అని నిశ్చయించి దైత్యసామ్రాజ్యాని కధీశ్వరత్వం పదవిలో అభిషేకించదలచి దనుజవృద్ధుల అనుమతి స్వీకరించి గంగా యమునానదీమతల్లుల పవిత్రజలాలతో యథావిధిగా అభిషేకం నిర్వర్తించారు. సువర్ణ సింహాసనంపై కూర్చుండదేసి శుభశీర్వచనాలతోబాటు వేదమంత్రపూరములయిన అక్షత లభివర్షించారు. 'మీ పెదతాతవలె అపూర్వ ప్రతాపలక్ష్మితో జాజ్వల్యమానుడవై దైత్యవంశ కీర్తి నినుమడింపజేయవలసినది' అని దీవించారు.

ఆటుపిమ్మట దైత్యప్రముఖు లందరు యథాశాస్త్రంగా పట్టాభిషిక్తుడయిన బలి చక్రవర్తి కత్యంత వినయంతో దోసిళులొగ్గి విన్నవించారు.

బలిసార్వభౌమా! భవదీయ ప్రపితామహుడు హిరణ్యకశిపుడు కేవలం స్వకీయ భుజబలశక్తితోనే భువనాల నన్నింటిని స్వాధీనం చేసుకొని, సర్వైశ్వర్యశాలి అయి విలసిల్లినతీరు నీ వింతకుమునుపే ఆకర్షించినావుగదా! అయితే మాయావు లా అసురులు కపట నృసింహునినే అతనిని వధింపజేయించి శచీపతికి తిరిగి స్వర్గరాజ్యపదవి నసుగ్రహించి మదోన్మత్తులై విర్రవీగుతున్నారు. లోకాలన్ని తిరిగి యుదేచ్ఛగా పరిపాలిస్తున్నారు! ఈ పరాభవం యావత్తు కర్ణాల తింకించినా, మహాపరాక్రమవంతులయినా ఇద్దాన్ధకుండి మేమందరము వట్టి దిక్కు మొక్కు లేనివారివలె పడఉన్నాము. ఇప్పుడు నీవంటి మహాపరాక్రమశాలి అధిపతిగా లభించినన్న మహోత్సాహంతో నింగినరకు ఉప్పొంగి, భుజాల తీట పూర్తిగా తొలగిపోవునట్లు పోరాడవలెనని ఉవ్విళ్లూరుతున్నాము. నీ ప్రాపింపల సామ్రాజ్య వైభవం సర్వము తిరిగి నీ విప్పుడు సంపూర్ణంగా స్వాధీనం చేసుకోవలెను. అది సర్వదా సముచితమయిన పద్ధతి. మమ్ముల నందరిని వెంటబెట్టుకొని మహోపాదయాలతో సంగర ప్రస్థానం ప్రారంభించవలసినది. ఇందువల్ల సకలభువన సామ్రాజ్యలక్ష్మి స్వయంగా నిన్ను వరించగలదు. బలపరాక్రమాలతో, బుద్ధిచాతుర్యంతో ఈ లోకంలో నీతో తుల తూగగలవా దెవ్వరున్నారు? ఇట్టివాడవు నీ వాహవభూమిలో విలివిలనయెడల అనుచరులు లోక క్షణకాలమయినా నమక్షంలో నిలిచి పోరాడగలరా? కనుక నా విజ్ఞప్తి కంగీకరించి సార్వభౌమ ధర్మం స్వీకరించి జైత్రయాత్ర ప్రారంభించవలసినది. ఈ తరుణంలో విజయ ప్రస్థానం ప్రారంభించినయెడల నీ వవశ్యం జయించగలవు.

బలిచక్రవర్తి ఆ ప్రాణాహవదనా లాలకించి మహోదధివలె ఉప్పొంగి సర్వసేనానాయకులు వాహినీసహితులై స్వర్లోకంపై ప్రచండ దండయాత్ర ప్రారంభించవలెనని ఆజ్ఞాపించి విజయప్రస్థానభేరి నిర్విరామంగా మ్రోగింపజేయించాడు. వేలకొలది చతురంగ సైన్యాలతో దైత్యాధినాయకు లనేక లంతట నాకపతిపై జైత్రయాత్ర ప్రారంభించారు.

ఆ మహోదాయయాత్రా సమయంలో వేయి పన్నిని గుర్రాలు పూన్చిన అమూల్య కనకస్యందనంపై అధిరోహించి వివిధ భీకరశస్త్రాస్త్రాలతో సన్నద్ధుడై బలి కుమారుడు బాణాసురుడు శచీపతి నుపహసిస్తున్నవానివలె ఆహవభూమికి ప్రయాణమయినాడు. ఆ ప్రస్థాన సమయంలో అతని కిరువైపుల వేలకొలది రథాలు పరివేష్టించి ముమ్మందు కురికినవి. మరిన్ని అతని కన్నిపైపుల సుబాహుడు, మేఘనాథుడు, గగనమూర్తుడు, వేగవంతుడు, కేతుమంతుడు అన్న అత్యంతాప్తులయిన రథికు లయిదుగురు సన్నిహితులై పరివేష్టించి చెలరేగుతున్న మహోత్సాహాలతో ముమ్మందుకు లంఘించారు. వారి కనతి దూరంలో వేయి ఎలుగుబంట్లు పూన్చిన ఇనుపరథంపై అధిరోహించిన బలుడు అనేక స్యందనా లనుసరించి రాగా పెనుదీకటి ప్రావులె మహోత్సాహంతో, తీవ్రవేగంతో పురోగమించాడు.

### హయగ్రీవ ప్రముఖుల యుద్ధప్రస్థానము

అదేవిధంగా అరువదివేల లేరు లనుసరించి రాగా సర్వకేతనంతో అసంఖ్యాకులయిన ఒంటెలతో ఆయత్తం చేసిన స్యందనంపై అధిరోహించి కేవలం యుగాంతకాల ధూమకేతువువలె, పురోముడు, అడుగడుగునా విజృంభిస్తున్న సంగరోత్సాహంతో పురోగమించాడు. శ్వేతవస్త్రాభరణాలతో తెల్లని పెద్ద కొండవలె విలసిలుతున్న హయగ్రీవుడు వేలకొలది ధనశాస్త్రాలతో సంసిద్ధంచేసిన అరదంపై అధిరోహించి ముమ్మందుకు లంఘించి ప్రత్యర్థుల వీక్షణాలతో శరత్కాల పరిపూర్ణ శశాంకునివలె ప్రకాశించాడు. అమర భయంకరులయిన కోటిమంది కింకర రథికులు తన్ననుసరించిరాగా మాణిక్యరథంపై అధిష్ఠించిన ప్రహ్లాదుడు జాజ్వల్యమాన తాళధ్వజకేతనంతో శాత్రవసేనమీదికి లంఘించాడు.

వేయిపై ఇన్నూరుమూరల వైశాల్యంకలిగిన స్యందనంపై అధిరోహించిన అనుహ్లాదుడు కోటిమంది రథికులచే పరివేష్టితుడై ప్రత్యక్ష కాలాంతకునివలె ప్రగాఢ సంగరోత్సాహంతో ముమ్మందుకు లంఘించాడు. ఇక బంగారు సింగంటిక్కెంతో, ప్రకాశిస్తున్న వేయి గుర్రాలు పూన్చిన పెనురథంపై ప్రజ్వలిస్తున్న మాయాసురుడు ఆ సంగర ప్రస్థాన సమయంలో ఉదయాద్రిపై బాలదివాకరునివలె తేజరిల్లి ముమ్మరమయిన సమరోత్సాహంతో ముమ్మందుకు సాగిపోయినాడు. వేయి పెద్దపులులతో సమాయత్తంచేసిన అరదంతో శార్దూలాంకితమయిన కేతనంతో, నిర్భీకమయిన ముఖనైఖరితో పురోగమిస్తున్న నమురి తీరువరికించి దైత్యరిక అఖండవిజయం తప్పక తనుకే కరతలామలకం కాగలదని ఆనందించారు. అతనిని క్రోల్పులవంటి దానవు లనుసరించి రాగా తమ పెదబొబ్బలతో భూనభోంతరాళం భేదించారు. క్రౌంచకేతనంతో ఒప్పారుతున్న వేయి గుర్రాలు పూన్చిన అరదంపై అధివసించిన శంబరాసురుడు ప్రత్యక్ష మద్యందిన మార్తాండమూర్తివలె ప్రజ్వలిస్తూ అరిభీకరుడై ఆహవభూమికి ప్రయాణ మయినాడు.

ఇక బలిచక్రవర్తి జనకుడు విరోచనుడు సింహకేతనతో, వేయి ఉత్తమాశ్వాలతో ఆయత్తంచేసిన స్యందనంపై సమాసీనుడై అసంఖ్యాక వాహినితో పరివేష్టితుడై ప్రళయకాలాగ్ని జ్వాలవలె ప్రత్యర్థి పరాజయ కాంక్షతో [illegible] మూర్తి జంభాసురుడు ఎత్తయిన తాళవృక్షం ధ్వజంలో జాజ్వల్యమానమయిన [illegible] స్యందనంతో నిరంతర జయజయధ్వానఘోషలతో జేగీయమాన విజయశ్రీస్థిరం [illegible] గించాడు. అసిరోముడు కేవలం పాదచారి అయి, దుర్ముఖుడంటి వేలకొలది దైత్య భటులు తన్ననుసరించిరాగా, భూతలం గజగజ వణికేటట్లు అత్యంత ప్రతాపంతో నిర ఘాటంగా సాగిపోయినాడు. గజపతాకతో అలరారుతున్న నూరు సింగాల అరదంపై సమాసీనుడయిన వృత్రాసురుడు, రక్తకాంతి విరజిమ్ముతున్న నెత్రాలతో దుర్నిరీక్ష్యుడై మహ కొలది దానవులు అనుసరించిరాగా విపరీత విజయోన్మాదంతో దారుణ యుద్ధోన్ముఖుడై కదలిపోయినాడు.

అతని వెనుక ఏకచక్రుడన్న దైత్య డాహవమున్నుడెత్తుచున్న తూణాలతో, నుదేన్మాదంతో సంగరస్థానం కొనసాగించాడు. తెండే చక్రాలున్న అరదంపై అధివసించిన ఆ సూరాగ్రణిని వివిధాయుధాలు ధరించిన వీరు లనంఖ్యాకులు అనాశ సందారులై సన్నిహితుని కాలు మబ్బులవలె అనుసరించారు. ఇక వృత్రాసురుని సహోదరుడైన, వేగవంతుడు తాటిపిట్టంత పెను విల్లెక్కటి చేపట్టి దారుణ భయంకరాలతో దరిదిని అల్లాడిస్తూ వెళ్లి గంపులపై కురుకురుకుతున్న దెబ్బులివలె సుదోవేగంతో ముమ్మందుకు లంఘించాడు. అరుణారుణ గార్దభాలతో అయత్తమైచేసిన రత్నమయమయిన అరదంపై అధిరోహించిన అరిభీకరుడు మేనుంతుడా సంగరస్థానం సమీపంలో కేవలం సారుంచాల మాత్రమే మిగిలిపోయినవి! [illegible] మూర్తి జంభాసురుడు ఎత్తయిన తాళవృక్షం ధ్వజంలో జాజ్వల్యమానమయిన [illegible] స్యందనంతో నిరంతర జయజయధ్వానఘోషలతో జేగీయమాన విజయశ్రీస్థిరం [illegible] గించాడు. అసిరోముడు కేవలం పాదచారి అయి, దుర్ముఖుడంటి వేలకొలది దైత్య భటులు తన్ననుసరించిరాగా, భూతలం గజగజ వణికేటట్లు అత్యంత ప్రతాపంతో నిర ఘాటంగా సాగిపోయినాడు. గజపతాకతో అలరారుతున్న నూరు సింగాల అరదంపై సమాసీనుడయిన వృత్రాసురుడు, రక్తకాంతి విరజిమ్ముతున్న నెత్రాలతో దుర్నిరీక్ష్యుడై మహ కొలది దానవులు అనుసరించిరాగా విపరీత విజయోన్మాదంతో దారుణ యుద్ధోన్ముఖుడై కదలిపోయినాడు.

అతని వెనుక ఏకచక్రుడన్న దైత్య డాహవమున్నుడెత్తుచున్న తూణాలతో, నుదేన్మాదంతో సంగరస్థానం కొనసాగించాడు. తెండే చక్రాలున్న అరదంపై అధివసించిన ఆ సూరాగ్రణిని వివిధాయుధాలు ధరించిన వీరు లనంఖ్యాకులు అనాశ సందారులై సన్నిహితుని కాలు మబ్బులవలె అనుసరించారు. ఇక వృత్రాసురుని సహోదరుడైన, వేగవంతుడు తాటిపిట్టంత పెను విల్లెక్కటి చేపట్టి దారుణ భయంకరాలతో దరిదిని అల్లాడిస్తూ వెళ్లి గంపులపై కురుకురుకుతున్న దెబ్బులివలె సుదోవేగంతో ముమ్మందుకు లంఘించాడు. అరుణారుణ గార్దభాలతో అయత్తమైచేసిన రత్నమయమయిన అరదంపై అధిరోహించిన అరిభీకరుడు మేనుంతుడా సంగరస్థానం సమీపంలో కేవలం సారుంచాల మాత్రమే మిగిలిపోయినవి! [illegible] ఉద్యోగవృత్తుల్లో శ్రద్ధ తగ్గుతుంది. వ్యాపార వృత్తుల్లో తీవ్ర పోటీ ఎదుర్కొనవలసి వస్తుంది. కూటవట్టింపులు ఎక్కువగా ఉంటవి. స్వేచ్ఛలేనట్లే కొంత అసంతృప్తి అసహ్యమైన ద్రవ్యం వస్తుంది. విద్యార్థులు చదువులలో శ్రద్ధ చూపుతారు. 9 పాదం (తమ వరకూ 12, 13 తేదీ చేయు ప్రయత్నాలు అనుకూలం అవుతవి. 10, 11 తేదీ పొరపాట్లు, నష్టం.

**కర్కాటకం** (పున 4 పా పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో కుజుడు మాత్రం అనుకూలుడు. ప్రతి ప్రయత్నంలోనూ ఆలోచనలకు దిగేకొలది సందేహాలు ఎక్కువ అవుతూ ఉంటవి. సాంఘిక వ్యవహార రంగంలో జాగ్రత్త అవసరం. కుటుంబ, ఆర్థిక విషయాలలో కూడా వాగ్వాదాలకు వీలుంటుంది. వ్యాపార స్థితి అయోమయంగా ఉంటుంది. దేనికీ తొందరపడు సమయంకాదు. వ్యవహారిక, ఉద్యోగ పరిస్థితులు ప్రోత్సాహకరంగానే ఉంటవి. రాబడికి ఎట్టి లోపమూ కలుగదు. 12, 13 తేదీలలో అన్ని ప్రయత్నాలలోనూ అత్యంత జాగ్రత్త చూపవలసి ఉంటుంది.

**సింహం** (మఘ, పుబ్బ, ఉత్తర, 1పాదం

ఈ వారంలో రవి, బుధ, గురు, శుక్రులు అనుకూలురు. అన్నివిధాలా శుభయోగకాలం. పురోవృద్ధికి తోడుపడగల ప్రయత్నాలు జరుపుతారు. ఉద్యోగ వృత్తులు కూడా ప్రోత్సాహకరంగా ఉంటవి. సన్నిహితులతో మనచలనం వల్ల మధ్య ఆటంకాలు కలుగకపోవు. ఆరోగ్యభంగం, అభిప్రాయభేదాలూ, కార్యకలాపాలతో పొరబాట్లు కలుగుచూనే ఉంటవి. వ్యాపార స్థితి లాభదాయకంగానే ఉంటుంది. విద్యార్థులు చదువులో శ్రద్ధ చూపుతారు. వారాంతంలో పరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటవి.

**కన్య** (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త, చిత్త, 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్ర, శనులు అనుకూలురు. ప్రశాంతంగా ఉండటానికి వీలుపడదు. కుటుంబ ఆర్థిక లొండరలకు తోడు వ్యావహారిక తొందరలు కూడా ఎక్కువగానే ఉంటవి. అయ్యే ఖర్చులు లెక్కకు రావు. అవసరానికి తగిన అప్పో, ఆదాయమో రావడం వల్ల సర్దుబాట్లు జరుగుతవి. ఉద్యోగ ప్రయత్నానికి అనుకూల సమయం. 12, 13 శుభవార్త. మిత్రులతో విరోధం. చిత్రదర్శనం.

**తుల** (చిత్త, 3, 4 పాదాలు, స్వాతి విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కుజ, గురు, శుక్రులు అనుకూలురు. శుభాధిక్యతతో గూడిన నిశ్చయఫలితం యీ వారంలో జరుగుతుంది. వ్యక్తిపై ఆధారపడేవారు గాబట్టి సంఘంలో ఉద్యోగ వృత్తుల్లో కలిగిన పొరబాట్లు సర్దుకో గలుగుతారు. లాభాయం పెరుగుతుంది. కాని, అవసరాలకు తోటుండదు. వ్యవహారాలు అనుకూలంగా ఉంటవి. వైద్యానిరాశక్తుడికి చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటవి. 9 సాయంత్రం వరకు చేసే ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

**వృశ్చికం** (విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. ఉద్యోగ వృత్తుల్లో, ఒకదాని కొకదానికి పొందిక కుదురుతుంది. పరిస్థితులు రుజువు వైపులా లాగేవిగా ఉంటవి. ఎటుపోనూ తోచదు. ఆరోగ్యం కూడా బాగా ఉండదు. ప్రయాణాలలో, పెట్టుబడులలో జాగ్రత్త అవసరం. వృత్తితో లగ్గనా కారణాలు కుదిరే [illegible] సంఘంలోని గౌరవ స్థానాన్ని పరోక్షంగా నిందించేవారు కూడా ఉంటారు. అందువల్ల ఏ లోపం కలుగదు. వారాంతంలో ఆరోగ్యాన్ని సరిచూచుకోవలసి ఉంటుంది.

**ధనుస్సు** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో రవి, గురు, శుక్ర, శనులు అనుకూలురు. ఏరాశి గ్రహస్థితి కూడా అనుకూలంగా ఉన్నందువల్ల బుద్ధిబలమూ, సామర్థ్యము ఉపయోగించి ముందు జీవితానికి ఉపయోగించగల కార్యక్రమాలలో ప్రవేశించగలరు. ప్రతి ప్రయత్నములోనూ గౌరవమూ, లాభమూ, కీర్తి లభిస్తుంది. ఓడ్డల శుభకార్యాలకై విరివిగా ఖర్చులు చేస్తారు. ఈ రాశివారికులంకూ, సైన్యములో యున్నవారికీ అదృష్టకాలం. 9 నుండి వారాంతం వరకు చేయు ప్రయత్నాలు అనుకూలం అవుతవి.

**మకరం** (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం, ధనిష 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి, బుధ, శుక్రులు అనుకూలురు. సాధారణంగా మీ ఆలోచనలకూ, ప్రయత్నాలకూ ఆటంకాలేమీ ఉండవు. రాజకీయ, సాంఘిక కార్యకలాపాలతో, మిత్రులతో కాలం సాగిపోతుంది. పుత్రితో వరుసగా మానం కొద్దిగా తగ్గుతుంది. ఇతరుల బలవంతంవల్ల ఇష్టంలేని పనుల్లో ప్రవేశించవలసి ఉంటుంది. ఈరాశి వ్యాపారస్థులూ, విద్యార్థులూ మేలు పొందుతారు. వారాంతంలో ప్రయత్నాలు లాభకరంగా ఉంటవి.

**కుంభం** (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కుజ, బుధ, గురు శుక్రులు అనుకూలురు. ఈవారంలో అంతా మంచీ చెడ్డా కలిసివస్తుంది. జీవితానికి ఉపయోగించే వృత్తి ఉద్యోగాలలో శ్రద్ధ తగ్గుతుంది. నిదానంగా ముందు వెనుకలు ఆలోచించి చేయటం మంచిది. వ్యవహారాలు కలిసివస్తవి. స్పెక్యులేషన్ పెట్టుబడుల్లో లాభం ఉంటుంది. విద్యార్థులు శ్రద్ధ చూపుతారు. పై పదుచువారు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండడం మంచిది. 7 మధ్యాహ్నం నుండి 8 సాయంత్రం వరకు 12, 13 తేదీ చేయు ప్రయత్నాలు జయప్రదం అవుతవి.

**మీనం** (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి

ఈ వారంలో కుజుడు మాత్రం అనుకూలుడు. సామాన్య శుభఫలితం యీవారంలో జరుగుతుంది. ప్రయత్నాలలో చిరాకులు ఎక్కువగా ఉంటుంది. ప్రయాణాలు అనుకూలించవు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ప్రోత్సాహకరంగానే ఉన్నా తృప్తి కలుగదు. సత్కార్యాలకై ఖర్చు ఎక్కువగా ఉంటుంది. తరచుగా ఆరోగ్యం సరిగా ఉండదు. ఆస్తికి సంబంధించిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటవి. విద్యార్థుల చదువులకు ఆశాభంగం కలుగుతుంది. న్యాయవాదుల స్థితి కొంత మేలుగా ఉంటుంది. పెట్టుబడులు మానడం మంచిది.

### మూత్రపిండాలలో రాళ్లు

[I వ పేజీ తరువాయి]

యిలాయి. అందు ఎలాంటి ఆహారం తీసుకోవాలి. అనేది వైద్యులే నిర్ణయించగలరు.

మూత్రపిండాల వ్యాధి గట్టివారికి ఎక్కువ పిటమినులు అవసరం. వారి ఆహారంలో పండ్లు కూరగాయలు తగినంతగా ఉండాలి. అవి ఎక్కువగా ఉండే, కాలీఫ్, కేబేజి, బంగాళాదుంపలు, గుమ్మడికాయ మంచివి.

వైద్యశాస్త్రం ఎన్నో విజయాలను సాధించినప్పటికీ మూత్రపిండాల వ్యాధులకు చికిత్స చేయడం ఇంకా కష్టమైన సమస్యగానే ఉంది. అది చాలాకాలం తీసుకుంటోంది. అది రోగిపట్ల ఎక్కువ ఆధారపడి ఉంటుంది. సహనంతో వైద్యుని సలహాను పెట్టడం, అతడు చెప్పే సంయమనం సరిగా పాటించడం చాల

# వారఫలాలు

19గన నవంబరు 7 వ తేదీ
మొదలు 13 తేదీ వరకు

### గ్రహస్థితి

రవి (తుల), కుజ—శుక్రులు (ధనుస్సు), బుధుడు (వృశ్చికం), వక్ర గురువు (మీనం) శని (కుంభ), రాహువు వృషభం), చంద్రుడు (మీన, మేష, వృషభాలలో).

### గ్రహరాశ్యంతర యోగములు

9 పూర్ణిమ, 10 బుధ (సూర్య కేంద్రీయ వరమ దక్షిణ—శర), 12 గురు, చంద్ర, రవి —నిర్యాణ (యుతి).

### వ్యాపార భవిష్యం

ప్రతీ, నూలూ, వస్త్రాలూ

వాయిదా ప్రతిలో మంచి సూచనలు ఎక్కువ. వారప్రథమంలోనే సరుకు విడుదల లాభకరం. నూలు వస్త్రాలకు సంబంధించిన వాటాలు (షేర్స్టాక్స్) మందంలో ఉంటవి.

### పెండి-బంగారములు

పెండి నిలకడగా ఉంటుంది. బంగారం పెరుగుతుంది.

### ధాన్యములు - ఆహారవస్తువులు

అతివృష్టి, అనావృష్టులవల్ల పంటలు సంతృప్తికరంగా ఉండవు. బియ్యమునకు గిరాకీ పెరుగుతుంది. గోధుమలూ, పప్పులూ నిలకడగా ఉంటవి. కొన్ని ప్రదేశములలో నూనెలకు కరవవుతుంది.

### నైతులకు

7 అన్ని ప్రయత్నములకు అనుకూలం.

### సుముహూర్తములు

7 రాత్రి 9 గం. 45 ని. లకు అశ్విని యుక్త మిథున లగ్నమున—వివాహ గర్భాధానములకు (మూర్తాంధదోషం), 10 రాత్రి (11 ఉదయం) 3 గం. 25 ని. లకు రోహిణి యుక్త కన్యాలగ్నమున వివాహ గృహారంభాదులకు, 11 రాత్రి (12 ఉదయం) 3 గం. 20 ని. లకు మృగశీర్షయుక్త కన్యయందు వివాహ గృహారంభాదులకు శుభం.

### (సులగ్న రాశి ఫలం)

**మేషం** (అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం)

ఈ వారంలో బుధ, శుక్ర, శనులు అనుకూలురు. తొందరపాటువల్ల ఇబ్బందులుండవు. నిర్ధారిత చిక్కులు తొలగించుకొని సుఖంగా బయటపడ గలుగుతారు. నూతన యత్నాలకు కూడా అనుకూల సమయం. ప్రయాణ మూలకంగా కార్యసిద్ధి, ధన గౌరవ లాభములూ సమకూరుతవి. ఉద్యోగ వృత్తులను ఉత్సాహంతో జరుపుతారు. వ్యవస్థను పెరుగుతుంది. వారాంతంలో పరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహకరంగా ఉంటవి.

**వృషభం** (కృత్తిక 2, 3, 4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు

ఈ వారంలో రవి, గురు శుక్ర, శనులు అనుకూలురు, 7 మధ్యాహ్నం 4 గంటల నుండి 9 సాయంత్రం వరకు కొరగాని ఆలోచనలతో కాలయాపనం జరుగుతుంది. అందివచ్చిన అవకాశాలను వదులుతారు. 10, 14 తేదీలలో ప్రశాంతంగా ఉద్యోగ వృత్తులు జరుపుతారు. 12, 13 తేదీలలో తొందరపాటువల్ల కాగలవి కూడా నెరవేరక పోవచ్చు. శుభకార్య నిర్ణయాలు జరుగుతవి. స్థలం మార్పులు వంటివి మానడం మంచిది.

**మిథునం** (మృగశిర, 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధుడు మాత్రం అనుకూలుడు. [illegible]

**కర్కాటకం** (పున 4 పా పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో కుజుడు మాత్రం అనుకూలుడు. ప్రతి ప్రయత్నంలోనూ ఆలోచనలకు దిగేకొలది సందేహాలు ఎక్కువ అవుతూ ఉంటవి. సాంఘిక వ్యవహార రంగంలో జాగ్రత్త అవసరం. కుటుంబ, ఆర్థిక విషయాలలో కూడా వాగ్వాదాలకు వీలుంటుంది. వ్యాపార స్థితి అయోమయంగా ఉంటుంది. దేనికీ తొందరపడు సమయంకాదు. వ్యవహారిక, ఉద్యోగ పరిస్థితులు ప్రోత్సాహకరంగానే ఉంటవి. రాబడికి ఎట్టి లోపమూ కలుగదు. 12, 13 తేదీలలో అన్ని ప్రయత్నాలలోనూ అత్యంత జాగ్రత్త చూపవలసి ఉంటుంది.

**సింహం** (మఘ, పుబ్బ, ఉత్తర, 1పాదం

ఈ వారంలో రవి, బుధ, గురు, శుక్రులు అనుకూలురు. శుభాధిక్యతతో గూడిన నిశ్చయఫలితం యీ వారంలో జరుగుతుంది. వ్యక్తిపై ఆధారపడేవారు గాబట్టి సంఘంలో ఉద్యోగ వృత్తుల్లో కలిగిన పొరబాట్లు సర్దుకో గలుగుతారు. లాభాయం పెరుగుతుంది. కాని, అవసరాలకు తోటుండదు. వ్యవహారాలు అనుకూలంగా ఉంటవి. వైద్యానిరాశక్తుడికి చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటవి. 9 సాయంత్రం వరకు చేసే ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

**వృశ్చికం** (విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. ఉద్యోగ వృత్తుల్లో, ఒకదాని కొకదానికి పొందిక కుదురుతుంది. పరిస్థితులు రుజువు వైపులా లాగేవిగా ఉంటవి. ఎటుపోనూ తోచదు. ఆరోగ్యం కూడా బాగా ఉండదు. ప్రయాణాలలో, పెట్టుబడులలో జాగ్రత్త అవసరం. వృత్తితో లగ్గనా కారణాలు కుదిరే [illegible]


ఓం! తత్! సత్!

సుఖజీవిత సేవ

"సిద్ధవైద్య మహిమ"

సిద్ధం పొటిలేని కీర్తికి ఒక తార్కాణము.

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

మేల్ మాయిల్ మందు

(Regd.)

దిరకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్టు, గజ్జి (చర్మసంబంధము) పొడలగల చోట్లలో లియుర్లు, గూదిలో పాడిచిన్నప్పుడు నొప్పిలేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్వీరు సర్వఅవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి పుత్తు కలుగజేయుట, (సరముల సంబంధము) చేతివ్రేళ్ల ముడుచుకొనుట, బొబ్బల లేచుట, ముక్కు బంధనములు, పొదమునందు వల్లపు పుండ్లు ఏర్పడుట, కాలి చేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు పొట్ట పడుట, చూచుటకు వినుగుపుట్టించు రణములు (అస్సి సంబంధము) కీ చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 8-50
తపాల ఖర్చు రు. 2/-

స్నానమునకు ఉత్తమమైన 8 ఔన్సుల శ్రీ పరమాత్మతైలం రు. 3 50
తపాల ఖర్చు రు. 1-50.

సిద్ధ డాక్టర్

కే. టి. కృష్ణ మూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ P. O. (N. A. Dt.)



చర్మవ్యాధులను పోగొట్టి చర్మము ఆరోగ్యంగాను, శరీరము బ్రహ్మాండంగాను ఉండడానికి ఎల్లప్పుడు

చంద్రికా ఆయుర్వేదిక్ టాయిలెట్ సబ్బు

వాడండి. ఇది అసలైన ఆయుర్వేద మూలికలతోను, ఉత్తమ ఎసెన్షియల్ నూనెలతోను తయారుచేయబడింది. 'చంద్రికి' శరీరానికి సౌందర్యమును, ముఖ వికాసమును పెంపొందించును.

S. V. PRODUCTS,
IRINJALAKUDA (KERALA)





బెంగాల్ కెమికల్ వారి గోల్డన్ ఆమ్లా హేర్ ఆయిల్

మృదువైన, అందమైన కేశములకు విశిష్టమైన, సువాసనగల పాటలేని ఏకైక హేరాయిల్

బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు



నీవు సైనికుడవు కూడ

సవాలును ఎదుర్కొనుటకు నీవు ఏమి చేయుచున్నావు?

DA-65/F1



11 వ చేతిపరిశ్రమల వారం

నవంబర్ 6-13, 1965

10% తగ్గింపు ఈ వారములో కొన్ని వాటన్నిటికిని



DA 63/363

అఖిల భారత చేతి పరిశ్రమల బోర్డు

# చలన చిత్ర వార్తలు

## నెహ్రూజీకి కానుక 'ఎర్ర గులాబి'

రవీంద్రా ఫిల్మ్స్‌వారు పిల్లల చిత్రాన్ని హైదరాబాదు సదరన్ మూవీస్ వారు నిర్మిస్తున్నారు. నెహ్రూ జన్మదినం అయిన నవంబరు 14 న షూటింగు ప్రారంభిస్తారు. నెహ్రూ జన్మదినం బాలల దినంగా రోజున పరిగణింపబడుతోంది. ఆ రోజు షూటింగు ప్రారంభిస్తారు. నెహ్రూకు యిష్టమైనది 'ఎర్రగులాబి' పుష్పం కనుక రవీంద్రా ఫిల్మ్స్‌వారి ప్రతిపాదనకు పుష్పం కూడా 'ఎర్రగులాబి' అని నామకరణం చేశారు. ఈ చిత్రం నెహ్రూజీకి అంకితం చేయబడుతుంది.

ఈ చిత్రానికి రవీంద్రా గొల్లపూడి సంగీతం రావు, సంగీతం: టి. వి. రాజు, దర్శకుడు: అమరజీవి, నిర్మాత: జి. ఎల్. నారాయణ, దర్శకుడు: అమరజీవి తిరుగిరిరావు.

ఈ చిత్రం [illegible] ఎస్. ఎ. రంగారావు, గుమ్మడి, నాగభూషణం, మంజుశ్రీ, కనకశ్రీ, జోగారావు, బేబీవిజయ మొదలగువారు నటిస్తారు.

## డి.వి.యస్. ప్రొడక్షన్సు నెం. 2

డి. వి. యస్. ప్రొడక్షన్సువారు తమ రెండవ చిత్రాన్ని ఇటీవలే నిర్మిస్తున్నారు. కథ: జానపదం. ముద్రణ, గీతాలు: సి. నారాయణరెడ్డి, సంగీతం: టి. వి. రాజు నిర్వహిస్తారు. నిర్మాత: డి. వి. యస్. రాజు.

ఈ చిత్రంలో కథానాయకుడు ఎన్. టి. రామారావు. సంగీత సన్నివేశాలు, పాంకేతిక వర్గం ఎన్నిక జరుగుతుంది.

## లక్ష్మీరమణ ఫిల్మ్స్

లక్ష్మీరమణ ఫిల్మ్స్‌వారు హైదరాబాదు సినిమా స్టూడియోలో సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కథ పాటలు: వాళ్ళ చిరంజీవి మనుమరాలు వ్రాస్తారు. సంగీతం: సెన్సేషనల్ నాగేశ్వరరావు, కళ: సూరన్న, నిర్మాతలు: డి. లక్ష్మీకాంతారావు అండ్ ఎస్. సుధాకర్‌రావు.

ఈ చిత్రంలో కథానాయకుడుగా జగ్గయ్య నటిస్తారు.

'ప్రేమించి పెళ్లిచేసుకో'లో దేవిక.

## శ్రీ సింహాచలక్షేత్ర మహిమ' విడుదల

శ్రీ సరస్వతీ మూవీస్ అండ్ శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్‌వారు 'శ్రీ సింహాచల క్షేత్ర మహిమ' అను పౌరాణిక చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం పంచవర్ణ ప్రణాళికలో నిర్మించబడింది. చిత్రం పూర్తి చేసి నాలుగు మాసాల క్రితమే గిడ్డంగిలో ఎదురుచూశారు. ఆ చిత్రానికి తరిగొండ వెంకటప్పగారు సమర్పణ కలుగజేయుచున్నారు. ఈ నెలలో విడుదల చేయబడ్డుతున్నారు.

ఈ చిత్రంలో కాంతారావు, రేలంగి, చలం, రాజనాల, రాజబాబు, సర్వలింగమూర్తి, పద్మశ్రీ నాగయ్య, కృష్ణకుమారి, గిరిజ, ఇ. వి. సరోజ మొదలగువారు నటించారు.

కథ: రాజశ్రీ, సంగీతం: టి. వి. రాజు, దర్శకుడు: బి. వి. ప్రసాద్.

## మోడరన్ థియేటర్సు 102 వ చిత్రం:

మోడరన్ థియేటర్సువారు ప్రొడక్షన్ నెం. 102 ను తెలుగులో అనురాధ పరిశోధన చిత్రంగా నిర్మిస్తున్నారు. అరబ్బంలో హైప్రొడక్షన్‌వారిచే నిర్మించిన 'పళ్ళివనక్కు పళ్ళవన్' చిత్రం తెలుగు చిత్రానికి మూలం.

ఈ చిత్రంలో యస్. వి. రంగారావు, చలం, హరనాథ్, బాలయ్య, ప్రభాకరరెడ్డి, రావికొండలరావు, కృష్ణకుమారి, రత్న మొదలగువారు నటిస్తున్నారు. శ్రీమతి సావిత్రి (గెస్టు)గా నటిస్తుంది. ఈ చిత్రానికి కథ: సినిసెట్టి, గీతాలు: సి. నారాయణరెడ్డి, కొసరాజు, దర్శకుడు: యస్. డి. లాల్, నిర్మాత: ఆర్. సుందరం.

## రంగుల రాట్నం

హిందీ పత్రికా రంగంలో 'రంగుల రాట్నం' అను సాంఘిక చిత్రం నిర్మాణం జరుగుతుంది. శ్రీ బి. ఎన్. రెడ్డి దర్శకత్వం వహించే యీ చిత్రానికి సంగీతం పద్మరాజు కథ, సంభాషణలు వ్రాస్తున్నారు. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు.

శ్రీమతి అంజలీదేవి యీ చిత్రంలో ముఖ్య పాత్ర ధరిస్తుంది. రామమోహన్, మురళి, [illegible] (మాలిని పటి)లను ముఖ్యపాత్రలకు ఎన్నికచేశారు. మరి కొందరు నూతన నటీనటులను ఎన్నికచేసి నారితో యీ సారి హిందీ సినిమా చిత్రం తీయడం అత్యావశ్యకం కలిగించినా అదు చేయ తగిన విషయం.

## కాంభోజరాజు కథ

[illegible] ఉల్లి విడుస్తున్నారు 'కాంభోజరాజు కథ'ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, సంభాషణలు: సదాశివబ్రహ్మం సమకూరుస్తున్నారు. సంగీతం: టి. వి. రాజు, పాటలు: సినారాజ, సి. నారాయణరెడ్డి వ్రాస్తారు. దర్శకులు: కె. బి. ప్రసాద్ అండ్ డి. భాస్కరరావు. కళ: రాజేంద్రకుమార్ నిర్వహిస్తారు.

శోభన్‌బాబు, అంజలి, గుమ్మడి ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు. కలర్ సన్నివేశాలు పద్మశ్రీ, సాంకేతికవర్గ ఎన్నిక జరుగుతుంది.

## రిపబ్లిక్ ప్రొడక్షన్సు

రిపబ్లిక్ ప్రొడక్షన్సు లిమిటెడ్ శ్రీ సి. సీతారాం సాంఘిక చిత్ర నిర్మాణం సాగిస్తున్నారు. ఈ చిత్రంలో సర్వశ్రీ పాత నటీనటులు మేలికలయికతో నిర్మాణం చేస్తారని తెలుస్తుంది. ఈ చిత్రానికి దర్శకుడు, నిర్మాత సి. సీతారాం.

## 'పొట్టి ఫ్లీడరు' 3 పాటలు రికార్డింగ్

రేఖా అండ్ మురళీ ఆర్ట్సువారు నిర్మిస్తున్న రెండవ చిత్రం 'పొట్టి ఫ్లీడరు' అక్టోబరు 31 న విజయా గార్డెన్స్‌లో కొబ్బరి, అప్పలాచారి, పీటూరి వ్రాసిన మూడు పాటలను రికార్డు చేశారు. ఆ పాటలను ఘంటసాల, ఎల్. ఆర్. ఈశ్వరి, జయదేవ్, సుమిత్ర గారలు గొంతు సరుపుయిచ్చారు. ఆ పాటలను పద్మనాభం, వాణిశ్రీ, శోభన్‌బాబు, గీతాంజలిలో చిత్రీకరిస్తారు.

ఈ చిత్రంలో కథానాయకుడు శోభన్‌బాబు. నాయకి గీతాంజలి. వీరుగాక యింకా రేలంగి, రమణారెడ్డి కూడా నటిస్తున్నారు. రమారావు, సావిత్రి, ముక్కామల (గెస్టులు)గా ఉంటారు.

ఈ చిత్రానికి కథ, సంభాషణలు: భమిడిపాటి రాధాకృష్ణ, పాటలు యింతవరకు కొసరాజు, అప్పలాచారి, పీటూరి వ్రాశారు. సంగీతం: కె. దండపాణి, దర్శకుడు: కె. వి. మాదిరి ధరరావు, నిర్మాత: జె. పురుషోత్తం. ఈ చిత్రాన్ని కూడా పద్మనాభం సమర్పిస్తున్నారు.

## హిందీలో మూగమనసులు :

ప్రసిద్ధ స్టూడియోలో తోలిసారి నిర్మించబడ్డ హిందీచిత్రం 'కిఫ్లీ'లో మిలిందీనికి మూలం తెలుగులో బాక్సాఫీసు హిట్ అయిన బాబూమూవీస్‌వారి 'మూగమనసులు' హిందీలో సునీల్‌దత్, నూతన్, సుమన, ప్రాణ్, సురేంద్ర, దేవన్‌వర్మ, ముక్రి మొదలగువారు నటిస్తారు.

ఈ చిత్రానికి సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్, దర్శకులు: లబర్టీ, నిర్మాత: ఎల్. వి. ప్రసాద్.

## మహాలక్ష్మీ మూవీస్ :

మహాలక్ష్మీ మూవీస్ అను సంస్థ [illegible] 'ఇద్దరూ అనేలు ఉన్నారు' అను పౌరాణిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

శ్రీమంతుడుగా [illegible] రాజగోపాల్, ఆ శ్రీమంతుడుగా కామెడీ పాత్రధారి పాత్రలో నిరుగాక యింకా పలువురు, నిర్మాతలు [illegible] నాగభూషణం, కృష్ణకుమారి, [illegible] ఏర్పాటు చేస్తారు.

తెలుగు [illegible] పాటలు వ్రాయగా సంగీతం: టి. [illegible] రావు, దర్శకులు: యస్. డి. లాల్, నిర్మాత: పోవేపూడి కృష్ణమూర్తి.

* * *

మదరాసు సుప్రీంకోర్టు శ్రీ భక్తవత్సలం 69 వ, జన్మదిన సందర్భం సందర్భమున సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆధ్వర్యంలో స్టూడియో సమావేశం జరిపారు. శ్రీ బాగల్కోట్ సుప్రీంకోర్టు పూలమాల వేస్తూ 69 ఒక రూపాయి నోట్లను లక్ష్మణపిఠిగాను 12,500 రూపాయల చెక్కునిచ్చి కూడా అందజేశారు.

'వీరమార్తాండ'లో పద్మిని.

"పాడుకాపట్నా బిడ్డకం"లో వాణిశ్రీ.

# హిందీ చిత్రాలు

## బాలం : 'మహారాణా ప్రతాప్'

అబ్బాయిలకు నచ్చు 'మహారాణా ప్రతాప్' అను చిత్రాన్ని శ్రీ [illegible] నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి పాటలు: [illegible], సంగీతం: లక్ష్మీకాంత్—ప్యారేలాల్, నిర్మాత, దర్శకులు: [illegible].

సర్దార్ మహిమతో [illegible] మరొక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆ చిత్రంపేరు 'బాలి'. సంగీతం: లక్ష్మీకాంత్—ప్యారేలాల్, దర్శకులు: [illegible].

## 'కీలు సర్దార్'

[illegible] ప్రొడక్షన్స్ [illegible] సంస్థ [illegible] 'కీలు సర్దార్' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం [illegible] తీయబడుతుంది. ఈ చిత్రంలో [illegible], [illegible] పాటలు, [illegible] నటిస్తారు. సంగీతం: [illegible] బాలీ, దర్శకులు: రాధాకాంత్.

## ఫిల్మ్ హాస్యనటులు జవ స్లకు వినోద ప్రదర్శన:

పరిటంలో గాయకులు నైపుణ్యం ప్రదర్శించుకొనుటకు హిందీ సినిమాలలో [illegible] ఒక [illegible] ఏర్పాటు చేశారు. నైపుణ్య పోటీలలో నైపుణ్యులు పాల్గొంటారు. ఇలా [illegible] ఆక్కడ హాస్య ప్రదర్శనలు యిచ్చి క్షణకాలాత్రులైన జవ్వాళ్లకు వినోదం గలిగిస్తారని తెలుస్తుంది.

## ఎన్ టి.ఆర్. బృందం ఆంధ్రదేశ పర్యటన

శ్రీ ఎన్. టి. రామారావు సహకారంతో అంధ్రదేశ నిధి సేకరణకు నవంబరు 18 వ తేదీ బయలుదేరి వెళ్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ముఖ్యపట్టణాలలో నిధి సేకరణ చేయడం, సాయంత్రం పట్టణం కళ్యాణం చేరి కార్యక్రమంలో పాల్గొనడం ఇది పూర్తి అయిపోయాక మరుసటిరోజు రోజు వూరులు ప్రయాణం యీవిధంగా ఒక కార్యక్రమం నిర్వహించబడుతున్నట్టు తెలుస్తుంది. 20 వ తేదీన హైదరాబాద్‌లో మన రాష్ట్ర ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీ కార్యక్రమానికి పరిచయం చేస్తారు.

హైదరాబాద్, కీలుపరిం, అచంటాపురం, పేరాడ, విశాఖపట్నం, రాజమండ్రి, తెనాలి, ఏలూరు, నందిగామ, విజయవాడలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. అనేకమంది కళాకారులు పాల్గొంటారు. నెల్లూరులో కూడా ఏర్పాటుచేయడానికి కార్యక్రమం కమిటీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

ఈ కార్యక్రమాలు నవంబరు 18 వ తేదీ నుండి డిసెంబరు 8 వ తేదీ వరకు 21 రోజులలో పైన చెప్పిన కార్యక్రమాన్ని పూర్తిచేస్తారు. ఈ పర్యటనలో సుమారు 40 మంది కళాకారులు, 50 మంది కార్యకర్తలు పాల్గొంటారు.

ఒక ప్రధాన నాటకం, మరో రెండు నాటికలు, ఒక సంగీతకచేరీ, ఒక నృత్యప్రదర్శనలూ ఉన్నవని తెలుస్తున్నది.

## సూరజ్

ఎస్. ఎస్. వాసు వారు 'సూరజ్' అనే చిత్రాన్ని మద్రాసులోనే నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో హైదరాబాదు రాజేంద్రకుమార్, అజిత్ మురళి, అరోరా, జానీవాకర్ మొదలగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి సంగీతం: శంకర్ జైకిషన్, పాటలు: హస్రత్ జైపురి, షైలేంద్ర, నిర్మాత: వాసు. కృష్ణమూర్తి, దర్శకులు: తాతినేని ప్రకాశరావు. ఈ చిత్రం కలర్‌లో నిర్మాణం జరుగుతుంది.

రిజిస్టరు నం. 2174 - స్థాపితము 1936.
అసలు బంగారు రేకు కవరింగు చేయబడిన.
శ్రీ స్వదేశి ఆభరణములు
అందమునకు - గ్యారంటీకి, భద్రతకు.
కేటలాగు వంపు
శ్రీ స్వదేశి గోల్డు కవరింగు వర్క్సు
[illegible]




Distributors: NAVAYUGA FILMS, Gandhinagaram, Vijayawada 3 and GEMINI PICTURES CIRCUIT (P) Ltd., 4, Kingsway, Secunderabad. A. P.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, Gandhinagar, Vijayawada. Editor: S. Sambhu Prasad, Phone 2660 & 2667.